ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

శ్రీకాకుళం

fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

31-7-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 180 పేజీలు: 12 వెల: 6.50

పహల్గాం దాడిలో టిఆర్‌ఎఫ్‌దే కీలక పాత్ర
చీఫ్ జస్టిస్ ఆఫీసంటే పోస్టాఫీసు కాదు..
5లో



## కక్ష్యలోకి 'నిసార్'

### జిఎస్‌ఎల్‌వి-ఎఫ్16 ప్రయోగం సక్సెస్

### ఇస్రో చరిత్రలో మరో మైలురాయి

**ఈ ఉపగ్రహంతో ప్రకృతి వైపరీత్యాలపై అధ్యయనం**

**ఇస్రో శాస్త్రవేత్తల సంబరాలు**



ఇస్రో చైర్మన్ వి.నారాయణన్

**సూళ్లూరుపేట, జూలై 30 ప్రభాత వార్త:** భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం శ్రీహరికోట నుంచి బుధవారం ప్రయోగించిన జిఎస్‌ఎల్‌వి-ఎఫ్16 రాకెట్ ప్రయోగం సూపర్ సక్సెస్ అయింది. జిఎస్‌ఎల్‌వి-ఎఫ్16 రాకెట్ ద్వారా ఇస్రో, నాసా సంయుక్త ఆధ్వర్యంలో తయారు చేసిన నిసార్ ఉపగ్రహాన్ని నిర్ణీత కక్ష్యలోకి శాస్త్ర >>2


# పెట్టుబడులతో రండి

### సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థలను కోరిన సిఎం చంద్రబాబు

### ఎపిలోని ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలని ఆహ్వానం

### పలు సంస్థలు, బ్యాంకుల ప్రతినిధులతో సిఎం సమావేశం

### పెట్టుబడులకు ముందుకు వచ్చిన బర్కిలే, మరికొన్ని సంస్థలు



బుధవారం జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో సమావేశమైన సిఎం చంద్రబాబు

**విజయవాడ జూలై 30,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అపార వనరులున్నాయని.. వ్యాపార అభివృద్ధికి పెద్దఎత్తున అవకాశాలు ఉన్నాయని, పెట్టుబడులతో వచ్చి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని సిఎం చంద్రబాబు సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులను కోరారు. సింగపూర్ పర్యటన బుధవారం చివరిరోజున పలు కంపెనీలకు చెందిన ప్రముఖులతో సిఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దిశగా ప్రభుత్వం రూపొందించుకున్న ప్రణాళికలను ఆయా సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. వివిధ రంగాల్లో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టి.. కీలక కంపెనీలుగా ఉన్న కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టెమసెక్ హోల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో సిఎం చంద్రబాబు వేర్వేరుగా భేటీ అయ్యారు. రియలెస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రీయల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజటల్ టౌన్ షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరీశంకర్ నాగభూషణంలతో సిఎం చర్చించారు. అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ పార్కులు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అవకాశం ఉందని సిఎం చంద్రబాబు వారికి వివరించారు. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టుల ద్వారా అభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించుకున్నామనే అంశాన్ని సిఎం చర్చించారు. హైదరాబాద్-బెంగళూరు, అమరావతి-చెన్నైల మధ్య ఎయిర్ పోర్టు ఎకనమిక్ కారిడార్ గురించి సిఎం ఆ సంస్థ ప్రతినిధులకు చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఉన్న మొత్తం ఐటీ పార్కుల్లో 30-35 శాతం తాము పెట్టుబడులు పెట్టామని ఆ సంస్థ ప్రతినిధులు చంద్రబాబు దృష్టికితెచ్చారు. రియల్ ఎస్టేట్‌సహా పారి >>2



## భారత్‌పై 25% సుంకాలు

### ఆగస్టు 1 నుంచి అమలులోకి: ట్రంప్

**వాషింగ్టన్,జూలై 30:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ అన్నంతపనీ చేసారు. మిత్రదేశం అయినప్పటికీ భారత్, చైనాలు రష్యానుంచి చమురు దిగుమతిచేసుకుంటున్నాయని, అందుకే భారత్‌పై 25 సుంకాలు అదనంగా పెనాల్టీకూడా విధిస్తున్నామని తన ట్రూత్ సోషల్‌మీడియాలో ప్రకటించారు. పెంచిన సుంకాలు ఆగస్టు 1నుంచి అమలులోకి వస్తాయని ఆయన ప్రకటించారు. భారత్‌సహా పలు దేశాలపై ప్రతీకార సుంకాలుప్రకటించిన ట్రంప్ ఆగస్టు ఒకటోతేదీని డెడ్‌లైన్‌గా ప్రకటించారు. ఏప్రిల్‌లోనే ప్రకటించినా చర్చలకోసం వీటిఅమలుకు గడువు ఇచ్చారు. ఇక భారత్‌పై సుంకాల విషయంలో స్కాట్‌లాండ్ >>2

# ఆసియా మార్కెట్‌కు గమ్యస్థానం ఎపి

### మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ జోన్ ఏర్పాటు చేయండి

### ఐటి, ఎలక్ట్రానిక్స్, సెమి కండక్టర్స్ రంగాల్లో పెట్టుబడులు పెట్టండి

### పరిశ్రమలకు మరిన్ని వెసులుబాట్లు: సింగపూర్‌లో మంత్రి లోకేష్



బుధవారం మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ సందర్శించిన మంత్రి లోకేష్

**విజయవాడ, జూలై30, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిప్ డిజైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు.గత నాలుగు రోజులుగా ఏపీలో పెట్టుబడులే లక్ష్యంగా వివిధ సింగపూర్ సంస్థలతో చర్చలు,సంప్రదింపుల్లో మంత్రి నారా లోకేష్ విస్తృతంగా పాల్గొంటున్నారు. సిఎం చంద్రబాబు ఒక పక్క,పురపాలకశాఖ మంత్రి పి,నారాయణ మరో పక్క ఆయా సంస్థలతో చర్చలు జరిపి,మంచి ఫలితాలు సాధించారు.,ఈ క్రమంలో గూగుల్ క్లౌడ్ డైరెక్టర్ డ్రూ బ్రైన్స్‌తో మంత్రి లోకేష్ బుధవారం సింగపూర్‌లో భేటీ అయ్యారు.

ఈ సదర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడారు. విశాఖపట్నంలో డేటా సిటీని ఏర్పాటు చేసేందుకు గూగుల్ సంస్థ గత ఏడాది డిసెంబర్ 11వ తేదీన ఏపీ ప్రభుత్వంతో గూగుల్ ఎంఓయూ చేసుకుందని గుర్తుచేశారు. ఎపిలోని యువతను ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) వినియోగాన్ని ప్రోత్సహించడానికి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడానికి గూగుల్‌తో మరో ఎంఓయూ చేసుకుందని మంత్రి నారా లోకేష్.తెలిపారు.

గూగుల్ తన సర్వర్ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్నందున వైజాగ్‌లోని ప్రతిపాదిత డేటా సెంటర్ క్యాంపస్‌లో చిప్ డిజైనింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. బలమైన ఎయిర్ కనెక్టివిటీ, పోర్టు కనెక్టివిటీ ఉండటంతో సంబంధిత కార్యకలాపాలకు ఎపి అనుకూలంగా ఉంటుందని మంత్రి లోకేష్ వెల్లడించారు. ఈ విషయంపై గూగుల్ క్లైడ్ డైరెక్టర్ డ్రూ బ్రైన్స్ స్పందిస్తూ... ఇప్పటికే ఎంఓయూలు చేసుకున్న ప్రాజెక్టులతో పాటు ఏపీ ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి సాను >>2

## శ్రీసిటీ వద్ద రూ. 400 కోట్లతో లాజిస్టిక్ పార్కు

### క్యాపిటాలాండ్ సిఇఒతో మంత్రి లోకేష్ భేటీ

**సచివాలయం,జూలై 30,ప్రభాతవార్త :** క్యాపిటాల్యాండ్ ఇనె వ్స్టిమెంట్స్ (సిఎల్ఐ) సిఇఒ సంజీవ్ దాస్ గుప్తాతో రాష్ట్ర విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారాలోకేష్ భేటీ అయ్యారు.ఈ సంద ర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ సిఎల్ఐ స్థిరమైన పెట్టుబడులకు ప్రాధాన్యత నిస్తున్నందున విశాఖలోని డేటా సెంటర్‌లను వారి క్యాప్టివ్ పవర్ ప్లాంట్ల ద్వారా పునరుత్పాదక శక్తితో పూర్తిగా శక్తివంతం చేయవచ్చని చెప్పారు.సాంప్రదాయ సాఫ్ట్‌వేర్ కంపెనీలు వైజాగ్ వంటి టైర్ 2 నగరాలకు తరలివస్తున్న నేపథ్యంలో వైజాగ్, విజయ వాడలో ఐటి/సాఫ్ట్‌వేర్ పార్కులు,మిశ్రమ అభివృద్ధి నమూనాల ఏర్పాటును పరిశీలించాలని సూచిం చారు.

క్యాపిటాల్యాండ్ సిఇఒ సంజీవ్ దాస్ గుప్తా స్పందిస్తూ ధీషన్ గ్లోబల్ స్పేసెస్‌తో కలసి పనిచేస్తున్న క్యాపిటాలాండ్ శ్రీసిటిసమీపంలో రూ.400 కోట్ల పెట్టుబడితో ఇండస్ట్రీయల్ అండ్ లాజిస్టిక్స్ పార్క్‌ను స్థాపించాలని భావిస్తున్నట్లు చెప్పారు.దీని ద్వారా దాదాపు 5వేల మందికి ప్రత్యేక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని అన్నారు.



అమరావతిలో క్వాంటం వ్యాలీ సెంటర్ ప్రతిపాదిత ఆకృతి

## అమరావతిలో క్వాంటం వ్యాలీ సెంటర్ ఏర్పాటుకు శ్రీకారం

### టెండర్లు పిలిచిన ప్రభుత్వం

**రాజంపేట, జూలై 30, ప్రభాతవార్త:** సాంకేతిక రంగంలో ప్రపంచం రాష్ట్రంవైపు చూసేలా అమరావతిలో క్వాంటంవ్యాలీ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారంచుట్టింది. జనవరి 1న క్వాంటం వ్యాలీ సెంటర్‌ను ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంతర్జాతీయ వేదికగా ఇప్పటికే ప్రకటించిన విషయంతెలిసిందే. అందుకు అనుగుణంగా అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు సంబంధించి ఆసక్తి వ్యక్తీకరణ టెండర్లను బుధవారం ప్రభుత్వం జారీ చేసింది. అమరావతిలో ఫిజికల్ ఇన్‌స్టాలేషన్ సమగ్ర మౌలిక సదుపాయాలు కల్పించడం, పవర్ సప్లైకి సంబంధించిన వివరణలు క్వాంటం ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుచేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సి ఉంది. అందుకు ఎంత స్థలం అవసరమో ఆసక్తి వ్యక్తీకరణలో ప్రతిపాదనలు పంపాలని సూచించారు.

స్ట్రక్చరల్ లోడ్ కండీషన్, థర్మో డైనమిక్ మ్యాగ్నెటిక్ షీల్డ్ అవసరాలు, ఆర్గానిక్ సిస్టం తదితర ఎక్విప్‌మెంట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని టెండర్లలో పేర్కొన్నారు. దీనికి సంబంధించి భారత కరెన్సీలో ఎంత చెల్లించాలో రెంటల్ డేట్ చదరపు అడుగుకు నెలకు ఎంతో పేర్కొనాలని సూచించారు. బుధవారంనుంచి ప్రారంభం అయ్యే ఆసక్తి వ్యక్తీకరణ ప్రక్రియ ఆగస్టు 12 నాటికి ముగుస్తుందని ప్రభుత్వం పేర్కొంది.

## డయాఫ్రం వాల్ పనులు డిసెంబర్‌కు పూర్తి

### పోలవరం ఎడమ కాలువ పనుల పురోగతిపై మంత్రి నిమ్మల సమీక్ష



**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్ట్ డయాఫ్రమ్ వాల్ పనులు వచ్చే డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనుల పురోగతి పై మంత్రి నిమ్మల రామానాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ జి. సాయి ప్రసాద్, అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఇఎన్సీ నరసింహమూర్తి, ఆయా ప్రాజెక్టుల ఎస్ఇలు, ఇఇలు, ఏజెన్సీల ప్రతినిధులు మరియు ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులతో పాటు పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు వేగంగా జరుగుతున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. డయాఫ్రమ్ వాల్ 25,238 చదరపు మీటర్లు పూర్తి చేసి 40 శాతం పురోగతి సాధించిందన్నారు. డయాఫ్రమ్ వాల్ 373 ప్యానల్స్ గాను, ఇప్పటికే క్రిటికల్ గా ఉన్న 130 ప్యానల్స్ పూర్తి చేసామన్నారు. వరద కాలంలో కూడా డయాఫ్రమ్ వాల్ పనులు ఆగకుండా, డివాటరింగ్ చేసుకుంటూ 2025 డిసెంబర్‌కు పూర్తి చేస్తామన్నారు. గ్యాప్1 ఎర్త్ కమ్ రాక్ ఫీల్ >>2

## మిథున్‌రెడ్డి బెయిలుపై విచారణ రేపటికి వాయిదా

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:**మద్యం కుంభకోణం కేసులో వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి బెయిలు పిటీషన్‌పై విచారణ ఆగస్టు ఒకటో తేదీకి వాయిదా పడింది. మంగళవారం విజయవాడలోని ఎసిబి కోర్టులో ఈ పిటీషన్ విచారణకు వచ్చింది. సిట్ అధికారులు కౌంటర్ దాఖలు చేసేందుకు న్యాయాధికారి విచారణను వాయిదా వేశారు.రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో మిథున్‌రెడ్డికి కల్పించిన వసతులపై జైలు అధికారులు దాఖలు చేసిన రివ్యూ పిటీషన్ మంగళవారం ఏసిబీ కోర్టులో విచారణకు వచ్చింది.

న్యాయాధికారి గత విచారణలో నిందితుడి తరపు న్యాయవాదు లను అభ్యంతరాలు అడిగారు. దీనిపై తమకు సమయం కావాలని కోరడంతో తదుపరి విచారణను ఆగస్టు 1కి వాయిదా వేశారు ఇక ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీ,ఓఎస్డీ సత్యప్రసాద్‌లు దాఖలు చేసుకున్న ముందస్తు బెయిలు పిటీషన్లపై విజయవాడ ఎసిబి కోర్టు విచారణ జరిపింది. కౌంటర్ దాఖలు చేయాలని సిట్‌కి ఎసిబి ఆదేశించింది.

విచారణను ఈ నెల 31కి వాయివా వేసింది. నిందితులు బాలాజీకుమార్ యాదవ్, నవీన్‌కృష్ణ, ధనుంజయరెడ్డి,కృష్ణమోహనరెడ్డి,బాలాజీ గోవిందప్పల బెయిలు పిటీషన్‌లపై మంగళవారం విచారణకు వచ్చింది,ఈ కేసు వచ్చే నెల 1వ తేదీకి వాయిదా పడింది.స్విమ్స్‌లో చికిత్సకు అనుమతి నివ్వాలని మద్యం కేసులో నిందితుడు చెవిరెడ్డి భాస్కరరెడ్డి దాఖలు చేసిన పిటీషన్‌పై తదుపరి విచారణను న్యాయస్థానం ఆగస్టు ఒకటవ తేదీకి వాయిదా వేసింది.

# 12 బాక్సుల్లోని రూ. 11 కోట్లు సీజ్



బుధవారం శంషాబాద్‌లో అట్టపెట్టెల్లో దొరికిన రూ.11కోట్లు సీజ్ చేస్తున్న సిట్

## మద్యం కుంభకోణం కేసు

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న భారీ మద్యం కుంభకోణానికి సంబంధించి తెలంగాణ రాష్ట్రం శంషాబాద్‌లో మెరుపు దాడులు నిర్వహించిన ఎపి సిట్ అధికారులు పెద్ద మొత్తంలో నగదు పట్టుకుని సీజ్ చేశారు. కేసులో ఏ40 నిందితుడిగా ఉన్న వరుణ్ పురుషోత్తం ఇచ్చిన సమాచారం మేరకు 12 అట్ట బాక్సుల్లో నిల్వ ఉంచిన 11కోట్ల రూపాయలను సీజ్ చేశారు. రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మండలం, కాచారం గ్రామంలోని సులోచన ఫార్మ్స్ గెస్ట్ హౌస్‌లో ఈ సోదాలు జరిగాయి. వర్ధమాన్ కళాశాల ఎదురుగా ఉన్న కాచారం గ్రామంలోని ఈ గెస్ట్ హౌస్ తీగల బాలారెడ్డి పేరు మీద ఉంది. రాజ్‌కేసిరెడ్డి, చాణక్య ఆదేశాల మేరకు, జూన్ 2024లో వినయ్ అనే వ్యక్తి సహాయంతో వరుణ్ పురషోత్తం రూ.11 కోట్ల నగదు ఉన్న 12 పెట్టెలను ఆఫీస్ ఫైళ్ల పేరుతో ఇక్కడికి తెచ్చి ఉంచినట్లు సిట్ అధికారుల బృందం గుర్తించింది. పట్టుబడిన నగదుపై ఈడీ, ఐటీ దృష్టి సారించే అవకాశం ఉంది.

మద్యం కుంభకోణంలో దాదాపు రూ.3,500 కోట్లకు పైగా అక్రమాలు జరిగినట్టు సిట్ ప్రాథమికంగా గుర్తించింది. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ముఖ్య నేతల పాత్రపై కూడా సిట్‌కు కీలక సమాచారం లభ్యమైనట్టు తెలుస్తోంది. పూర్తి ఆధారాలతో త్వరలో కొందరు పెద్దతలకాయల పాత్ర కూడా బయటపడే అవకాశముందని సమాచారం. వైఎస్సార్సీపీ హయాంలో మద్యం మాటున పోగేసిన నోట్ల కట్టల డంప్‌లు వెలుగులోకి వస్తున్నాయి. ముడుపుల సొత్తును దాచేందుకే అప్పట్లో మద్యం సిండికేట్లు దాదాపు ఏడు డెన్‌లు సృష్టించుకున్నారు! అందులో హైదరాబాద్ కేంద్రంగానే ఎక్కువ డెన్‌లుఉన్నాయి. మద్యం డిస్టిలరీలు, సరఫరాదారుల నుంచి రాజ్‌కెసిరెడ్డి బృందం సేకరించిన నోట్ల కట్టలను అట్టపెట్టెల్లోపేర్చి వాటిని ఆయా డెన్‌లలో దాచేవారు. బంజారాహిల్స్‌లోని నిర్మితీస్ ల్యాండ్ మార్క్ అపార్ట్‌మెంట్, జూబ్లీహిల్స్‌లోని >>2

## కృష్ణమ్మ పరవళ్లు

### ప్రకాశం బ్యారేజ్ వద్ద పెరుగుతున్న వరద ప్రవాహం

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని ప్రకాశం బ్యారేజి వద్ద వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. పులిచింతల ప్రాజెక్టు నుంచి 65 వేల క్యూసెక్కులు విడుదల చేసినట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ బుధవారం తెలిపారు. రానున్న రెండు రోజుల్లో >>2



బుధవారం ప్రకాశం బ్యారేజ్ నుంచి వరదనీటిని విడుదల చేస్తున్న దృశ్యం

## ఆగస్టు 8కి హైకోర్టు, అసెంబ్లీ డిజైన్లు ఖరారు

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో శాశ్వత హైకోర్టు, అసెంబ్లీ కాన్సెప్ట్ డిజైన్లు, సచివాలయ టవర్ల నమూనాలు ఆగస్టు 8 నాటికి ఖరారు కానున్నాయి. కాంట్రాక్టర్లతో కలిసి ఫోస్టర్స్ సంస్థ వీటికి తుదిరూపు ఇచ్చేందుకు కసరత్తు చేస్తోంది. మూడేళ్లలో వీటిని పూర్తి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. 1,575 ఎకరాల్లో విస్తరించిన అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో శాసనసభ, సచివాలయం, హైకోర్టు, రాజ్‌భవన్, ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, న్యాయమూర్తులు. అఖిల భారత సర్వీసు అధికారులు, ప్రభుత్వ ఉద్యోగుల నివాస సముదాయాలు రానున్నాయి. ఎజిసి మధ్యలో ఉద్యానాలు, కాలువలతో సుందరంగా కనిపించేలా నమూనాలు సిద్ధమవుతున్నాయి. ఎజిసికి ఫోస్టర్స్ సంస్థ ప్రాథమికంగా నమూనా రూపొందించింది. కేవలం నీరు, పచ్చదనమే కనిపించేలా నీలి, హరిత కాన్సెప్ట్‌ను మరింత సూక్ష్మంగా రూపొందించేందుకు ల్యాండ్‌స్కేప్ ఆర్కిటెక్ట్ ఎంపిక కోసం సిఆర్‌డిఎ ఆర్‌ఎఫ్‌పీ పిలిచింది. ఆగస్టు 13న మధ్యాహ్నం 2 గంటల వరకు టెండర్ల దాఖలుకు అవకాశమిచ్చారు. అదే రోజు సాయంత్రం 4 గంటలకు సాంకేతిక బిడ్లు తెరవనున్నారు. దాదాపు 7 కిలోమీటర్ల పొడవు, కిలోమీటర్ వెడల్పుతో కృష్ణానది నుంచి శాఖమూరు రిజర్వాయర్ వరకు కాలువ తవ్వనున్నారు. ఇది ఎసిజి మధ్య నుంచి వెళ్తుంది. ఇందులో పడవలు కూడా వెళ్లేలా, కాలువ దాటేందుకు కాలిబాట వంతెనలతో డిజైన్ చేయనున్నారు. దీనికి రెండు వైపులా పార్కులు అభివృద్ధి చేయనున్నారు. పశ్చిమ వైపున్న మార్గానికి వెస్ట్ పార్క్ రోడ్డు, తూర్పున >>2

31-7pg2exHMNWJQE.qxd:31-7pg2exHMNWJQE.qxd 1/1/02 6:58 AM Page 1





బుధవారం సింగపూర్‌లో చంద్రబాబుకు వీడ్కోలు చెబుతున్న ప్రవాసాంధ్రులు

# సింగపూర్‌లో ముగిసిన సిఎం పర్యటన

## ఘనంగా వీడ్కోలు పలికిన ప్రవాసాంధ్రులు

**విజయవాడ, జూలై 30,ప్రభాతవార్తప్రతినిధి:** పెట్టుబడులను ఆకర్షించటం, ఎపి బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యంగా సిఎం చంద్రబాబు చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతంగా పూర్తయ్యింది. మంత్రులు నారా లోకేష్ , పి.నారాయణ, టిజి భరత్ సహా ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి సింగపూర్‌లో నాలుగు రోజుల పాటు అవిశ్రాంతంగా వివిధ సమావేశాలు, రౌండ్ టేబుల్ చర్చల్లో పాల్గొన్నారు. సింగపూర్‌లోని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను సందర్శించి వాటిని రాష్ట్రంలో అమలు చేసేందుకు వీలుగా అధ్యయనం చేశారు. పర్యటనలో మొత్తం 26 కార్యక్రమాలకు సిఎం చంద్రబాబు, మంత్రులు హాజరయ్యారు. పర్యటన మొదటి నుంచి చివరి రోజువరకూ క్షణం తీరిక లేకుండా ఆసాంతం రాష్ట్ర అభివృద్ధి కాంక్షతో నిరంతరం చర్చలు, సంప్రదింపులు జరిపారు. సింగపూర్ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, మాజీ ప్రధానమంత్రి, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్, అలాగే వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి టాన్ సీ లెంగ్, సెక్యూరిటీ, హోం వ్యవహారాల మంత్రి కె.షణ్ముగం తదితరులతో సీఎం సమావేశమయ్యారు. ఎపి-సింగపూర్ మధ్య సహకారాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలోనూ భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. గతపాలకుల చర్యల కారణంగా ఎపి-సింగపూర్ మధ్య దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరించటంలో ముఖ్యమంత్రి సఫలీకృతం అయ్యారు. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులు మళ్లీ ఆంధ్రప్రదేశ్ వైపు తిరిగి చూసేలా చేయగలిగారు. నవంబరు 14,15 తేదీల్లో విశాఖలో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు హాజరుకావాల్సిందిగా సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధుల్ని సిఎం ఆహ్వానించారు. సింగపూర్‌నుంచి ఎపికి తిరుగు ప్రయాణమైన సిఎం చంద్రబాబు అక్కడి తెలుగువారు ఘనంగా వీడ్కోలు పలికారు,ఆయనతో పిల్లలు,మహిళలు సెల్ఫీలు దిగారు.

**నిర్విరామంగా సమావేశాలుసందర్శనలు**

మరోవైపు సుర్బానా జురాంగ్, సెంబ్ కార్ప్, ఎస్ఐఎ ఇంజనీరింగ్, ఎఐ సింగపూర్, కెప్పెల్ కార్పోరేషన్, జిఐసి, ఎస్ఎంబిసి, కాపిటాల్యాండ్ ఇన్వెస్ట్మెంట్, ఎవర్సెండై ఇంజనీరింగ్, టామ్ సెక్, విల్మర్, టివిఎస్ మోటార్స్, మండై వైల్డ్ లైఫ్, అదానీ పోర్ట్స్ తదితర కంపెనీల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలోని అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, రాష్ట్రంలో అమలు చేస్తున్న పారిశ్రామిక అనుకూల పాలసీల గురించి సిఎం అవగాహన కల్పించారు. భారతదేశంలో పెట్టుబడులకు ఎపి గమ్యస్థానంగా చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలోకి వచ్చే కంపెనీలకు పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తున్నట్టు సీఎం చెప్పారు. పట్టణాభివృద్ధి, ఐటి, ఎఐ, ఫినటెక్, మారిటైమ్, పోర్ట్స్ మౌలిక సదుపాయాలపై నిర్వహించిన వేర్వేరు రౌండ్‌టేబుల్ సమావేశాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి ఇక్కడి వనరుల్ని వినియోగించుకుని పెట్టుబడులు పెట్టాలని సింగపూర్ పారిశ్రామిక వేత్తలను కోరారు. దీంతో పాటు సింగపూర్ లోని ప్రతిష్టాత్మక హౌసింగ్ ప్రాజెక్టు బిడదారి ఎస్టేట్, జురాంగ్ పెట్రో కెమికల్ ఐల్యాండ్, టువాస్ పోర్టు, సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ను సీఎం బృందం సందర్శించింది. ఆయా ప్రాజెక్టుల్లో అమలు చేస్తోన్న అత్యుత్తమ, ఆధునిక విధానాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించింది.

**ఆకట్టుకున్న తెలుగు డయాస్పోరా..**

మొత్తం పర్యటనలో సింగపూర్‌లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా ఫ్రమ్ సౌత్ ఈస్ట్ ఏషియా సమావేశం విశేషంగా నిలిచింది. పర్యటన ఆరంభంలో సింగపూర్‌తో పాటు సమీపంలోని ఐదు దేశాల నుంచి వచ్చిన తెలుగువారు ఆత్మీయ, అభిమానాలతో ముఖ్యమంత్రి బృందానికి ఘనస్వాగతం పలికారు. పర్యటన చివరి రోజైన బుధవారం కూడా సిఎం చంద్రబాబు, మంత్రులు వివిధ కార్యక్రమాల్లో పాల్గొని రాష్ట్రానికి తిరుగు ప్రయాణం అయ్యారు. పర్యటన ముగించుకుని స్వదేశానికి బయల్దేరిన సిఎం చంద్రబాబుకు సింగపూర్ లోని తెలుగు ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన బసచేసిన హోటల్‌కు తరలి వచ్చిన స్థానిక తెలుగు ప్రజలు.. వీడ్కోలు పలికే సమయంలో జై సిబిఎన్ అంటూ నినాదాలు చేశారు.

# ఆసియా మార్కెట్‌కు గమ్యస్థానం ఎపి

>> కూల నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

**మైక్రోసాఫ్ట్ ఎక్స్ పీరియన్స్ సెంటర్‌ను సందర్శించిన మంత్రి లోకేష్ బృందం**

మైక్రోసాఫ్ట్ ఎక్స్పీరియన్స్ సెంటర్‌ను సందర్శించిన మంత్రి లోకేష్ బృందంఎపిలో మైక్రోసాఫ్ట్ ఎక్స్ పీరియన్స్ జోన్ ఏర్పాటు చేయాలని లోకేష్ వినతి సింగపూర్: రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ బృందం సింగపూర్ సెసిల్ స్ట్రీట్‌లోని మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను సందర్శించారు. అక్కడ ఎఐ గోస్టోర్‌లోని వివిధ పరిశ్రమలు, ఆరోగ్య సంరక్షణ, ఎఫ్ఎస్ఐ, తయారీ, వినియోగదారు పరిశ్రమల్లో ఎఐ వినియోగ దృశ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు ఎక్స్ పీరియన్స్ సెంటర్ ప్రత్యేకతలను వివరిస్తూ... వ్యాపారులు, వినియోగదారులు, ప్రేక్షకుల కోసం సంయుక్తంగా రిటైల్, ఎడ్యుకేషన్ మద్దతును అందించేందుకు మైక్రోసాఫ్ట్ ఎక్స్ పీరియన్స్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎగ్జిక్యూటివ్ బ్రీఫింగ్‌లు, పరిశ్రమ పరిష్కారాలను ఊహించడం, ఆవిష్కరణల వర్క్‌షాప్‌లు, హ్యాండ్స్ ఆన్ ల్యాబ్‌లు, క్లయింట్ల డిజిటల్ పరివర్తన మార్గాలపై దృష్టి సారించడం వరకు ఇక్కడ తమసేవలు విస్తరించినట్లు చెప్పారు. అనంతరం ఎక్స్ పీరియన్స్ సెంటర్ చాంబర్‌లో మైక్రోసాఫ్ట్ గవర్నమెంట్ ఎఫైర్స్ హెడ్ మార్కస్ లోహ్, సెలా హెడ్ జాస్మిన్ బేగం, సిటిఓ మార్క్ సౌజాలతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు.

**ఆసియా మార్కెట్‌కు వ్యూహాత్మక గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్**

ఆసియా మార్కెట్‌కు ఆంధ్రప్రదేశ్ వ్యూహాత్మక గమ్యస్థానంగా ఉందని విద్య,ఐటీ,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. ఎపిలో ప్రధాన నగరాలు, అంతర్జాతీయ మార్కెట్లకు అద్భుతమైన కనెక్టివిటీ ఉందని వెల్లడించారు. 'ఏపీ ఒక దార్శనిక రాష్ట్రం,ఆర్థిక వృద్ధి,పౌర సేవలు మెరుగుపర్చడానికి సాంకేతిక శక్తిని ఉపయోగించుకోవడంలో మేం పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు వారిని పరిశ్రమలతో అనుసంధానిస్తున్నాం. ఎపి ఆర్థికాభివృద్ధిలో ఐటీ,ఎలక్ట్రానిక్స్,సెమీకండక్టర్స్,ఇన్నోవేషన్ ఎకో సిస్టమ్స్,ఎఐ,ఫిన్‌టెక్ రంగాలు కీలకంగా మారుతున్నాయి. ఈ రంగాల్లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ వ్యూహాత్మకమైన ప్రాంతం'అని వ్యాఖ్యానించారు.

ఛీఫ్ డిజైనింగ్ కేంద్రం ఏర్పాటుకు గూగుల్ తన సర్వర్ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్నందున విశాఖపట్నంలో ఆ సంస్థ ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్ క్యాంప్‌లో ఛీఫ్ డిజైనింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని కూడ పరిశీలించాలని మంత్రి లోకేష్ కోరారు. సింగపూర్‌లో గూగుల్ క్లౌడ్ డైరెక్టర్ డ్రూ బ్రైన్స్‌తో మంత్రి భేటీ అయ్యారు. 'విశాఖలో డేటా సిటీకి అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ పూర్తి చేశాం.సాధ్యమైనంత త్వరగా గూగుల్ డేటా కేంద్రం పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టండి.విశాఖలో ఛీఫ్ డిజైనింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించండి. ఇక్కడ నౌకాశ్రయం, విమానాశ్రయాల సదుపాయం ఉన్నందున సప్లై చైన్ విషయంలోనూ ఆంధ్రప్రదేశ్ అనుకూలంగా ఉంటుంది'అని సూచించారు. ఏపీ ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని డ్రై బ్రైన్స్ హామీనిచ్చారు.

**క్రియేటర్ అకాడమీ ఏర్పాటుకు ఒప్పందం**

రాష్ట్రంలో క్రియేటర్ అకాడమీ ఏర్పాటుకు రెండు ప్రధాన సంస్థలతో ప్రభుత్వం అవగాహనా ఒప్పందం కుదర్చుకుంది. డిజిటల్ కంటెంట్ పరిశ్రమలో విజయం సాధించేందుకు ఔత్సాహిక సృష్టికర్తలను సన్నద్ధం చేయడం,వారికి అవసరమైన నైపుణ్యాలు,విజ్ఞానం,వనరులు సమకూర్చడం ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం.సింగపూర్ షాంగ్రిలా హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో టెజారాక్ట్ యూఎస్ ఐఎన్‌సీ ప్రెసిడెంట్ తేజ ధర్మ,వైస్ ప్రెసిడెంట్ ఎపిఎసి గౌతమ్ ఆనంద్,ప్రభుత్వ ఐటీ కార్యదర్శి కాటంనేని భాస్కర్ ఒప్పందాలపై సంతకాలు చేశారు.

**క్యాపిటాల్యాండ్ సిఇఓ సంజీవ్ దాస్ గుప్తాతో మంత్రి లోకేష్ భేటీ**

క్యాపిటాల్యాండ్ ఇన్వెస్టిమెంట్స్ సిఇఓ సంజీవ్ దాస్ గుప్తాతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. సిఎల్ఐ స్థిరమైన పెట్టుబడులకు ప్రాధాన్యతనిస్తున్నందున విశాఖలోని డేటా సెంటర్‌లను వారి క్యాప్టివ్ పవర్ ప్లాంట్ల ద్వారా పునరుత్పాదక శక్తితో పూర్తిగా శక్తివంతం చేయవచ్చని చెప్పారు. రాష్ట్రంలోని కీలకమైన పారిశ్రామిక కారిడార్‌లలో పారిశ్రామిక గిడ్డంగులు / పారిశ్రామిక పార్కుల ఏర్పాటు చేయండి. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. దీనిపై సంజీవ్ దాస్ గుప్తా స్పందిస్తూ... ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ ఎగ్జిక్యూటివ్‌లతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

# కృష్ణమ్మ పరవళ్లు

>> దాదాపు 3 లక్షల క్యూసెక్కులు వరద వచ్చే అవకాశం ఉందన్నారు. మత్స్యకారులు, నదీ పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా కృష్ణకు ఉపనదులైన మున్నేరు, కీసర, వైరా, కట్టలేరు, ఎనుగు గడ్డవాగు, పాలేరు నుంచి భారీగా వరద నీరు వచ్చి కృష్ణా నదిలో కలుస్తుంది.మరో పక్క నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు బుధవారం కూడా వరద ప్రవాహం కొనసాగింది. దీంతో ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. భారీగా ఇన్ ఫ్లో వస్తుండటంతో 16 గేట్లు 5 అడుగులు, 10గేట్లు 10 అడుగుల మేర పైకి ఎత్తి రెండు లక్షల 69వేల 476 క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు.

# పెట్టుబడులతో రండి

>> శ్రామిక రంగాల్లో ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు కెపిటాల్యాండ్ ఇండియా ప్రతినిధులు ఆసక్తి కనబరిచారు.

**ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్‌లే సుముఖత**

తమ సంస్థ నుంచి పెట్టుబడులు పెట్టేందుకు ఎపిని ప్రాధాన్యత కలిగిన రాష్ట్రంగా పరిగణిస్తామని కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా)ప్రతినిథులు ముఖ్యమంత్రి చంద్రబాబు బృందానికి హామీనిచ్చారు. వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం,బయో డైవర్సిటీ కాంప్లెక్స్‌లు,వైల్డ్ లైఫ్ ఎక్స్‌పీరియన్స్ జోన్ల ఏర్పాటు వంటి అంశాలపై మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ ప్రతినిధి మైక్ బార్క్‌లేతో సిఎం మాట్లాడారు. రాష్ట్రంలో ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్‌లే సుముఖత వ్యక్తం చేశారు. పరిశ్రమలు,మౌలిక వసతులు,గ్రీన్ ఎనర్జీ,నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజేష్ కన్నన్‌తో ముఖ్యమంత్రి బృందం సమాలోచనలు జరిపింది. వివిధ ప్రాజెక్టుల్లో అవసరమైన ఆర్థిగ భాగస్వామ్యంతో చర్చించారు. ఫైనాన్స్,ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్,క్లీన్ ఎనర్జీ ఫైనాన్సింగ్ వంటి రంగాలపై తాము ఆసక్తితో ఉనానమని ఎస్ఎంబీసీ ప్రతినిథులు ప్రకటించారు.

**డాల్ఫిన్ సిటీ... బొటానికల్ గార్డెన్**

మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ సంస్థతో జరిగిన సమావేశంలో వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్సిటీ కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియెన్స్ జోన్ల ఏర్పాటు వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. వైజాగ్, తిరుపతి వంటి ప్రాంతాల్లో ఎకో టూరిజం రంగంలో భాగస్వామ్యంతో వెళ్తే మంచి చక్కటి అభివృద్ధి సాధించవచ్చని ఆ గ్రూప్ సిఇఒ మైక్ బార్క్‌లేకు సిఎం సూచించారు. సింగపూర్ గార్డెన్ సిటీ, జూ పార్క్ మోడళ్లను ఎపిలో అమలు చేసే అంశంపై సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. వైజాగ్‌లో డాల్ఫిన్ సిటీ, అమరావతిలో బొటానికల్ గార్డెన్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలతో వెళ్తున్నామని.. వాటిల్లో మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయాలని కోరారు. ఈ మేరకు ఆయా రంగాల్లో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్ లే సుముఖత వ్యక్తం చేశారు. ఇక పరిశ్రమలు, మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పోరేషన్ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో ముఖ్యమంత్రి సమాలోచనలు జరిపారు. లేపాక్షి, ఓర్వకల్లు ప్రాంతాల్లో ఏర్పాటు చేయబోతున్న డ్రోన్ సిటీ, డిఫెన్స్, సివిల్ ఎరో స్పేస్ కారిడార్ వంటి ప్రాజెక్టుల గురించి రాజీవ్ కన్నన్‌కు సిఎం వివరించారు. ఓర్వకల్లు, లేపాక్షిల్లోని ప్రాజెక్టులకు అవసరమైన మేరకు ఫైనాన్సింగ్ చేసే అంశంపై కన్నన్‌తో కీలక చర్చ జరిగింది. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, పారిశ్రామి కారిడార్ల ప్రణాళికలకూ సహకారం అందించాలని సిఎం కోరారు. ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలిస్తామని రాజీవ్ కన్నన్ చెప్పారు.

**ఎంఎస్ఎంఇలు ఎపిఐఐసి జాయింట్ వెంచర్లు**

జాయింట్ వెంచర్లుపెట్టుబడుల రంగంలో దిగ్గజ కంపెనీగా ఉన్న టెమాసెక్ హోల్డింగ్స్ సంస్థకు చెందిన పోర్ట్ ఫోలియో డెవలప్మెంట్, కార్పోరేట్ స్ట్రాటజీ విభాగం జాయింట్ హెడ్ దినేష్ ఖన్నాతో సిఎం చంద్రబాబు కీలక చర్చలు జరిపారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఇల అభివృద్ధికి ఆ సంస్థ నుంచి సహకారం కోరారు. ఎంఎస్ఎంఇ రంగంలో ఎపి ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు భాగస్వాములుగా ఉండేందుకు టెమాసెక్ హోల్డింగ్స్ ఆసక్తి కనబరిచింది. అలాగే ఎపిఐఐసితో కలిసి పనిచేస్తే అభివృద్ధికి మరింత ఉపయుక్తంగా ఉంటుందని సిఎం సూచించారు. దీంతోపాటు వివిధ రంగాల్లో జాయింట్ వెంచర్ ప్రాజెక్టులు చేపట్టే అంశంపైనా చంద్రబాబుదినేష్ ఖన్నా మధ్య జరిగిన చర్చల్లో ప్రస్తావనకు వచ్చింది. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, వైద్యారోగ్యం, టెక్నాలజీ, సుస్థిర మౌలిక వసతుల కల్పన వంటి రంగాల్లో ఏపీలో ఉన్న అవకాశాలను దినేష్ ఖన్నాకు సీఎం వివరించారు. ఈ మేరకు వివిధ రంగాల్లో ఎంఓయూలు కుదుర్చుకునే అంశాన్ని పరిశీలిస్తామని ఖన్నా చెప్పారు. ఈ వరుస సమావేశాల్లో మంత్రులు నారాయణ, టిజి భరత్, ఎపి ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హైకోర్టు, అసెంబ్లీ డిజైన్లు ఖరారు

>> ఉన్న రహదారికి ఈస్ట్ పార్క్ రోడ్డుగా పేర్లు నిర్ణయించారు. అమరావతిలో కీలకమైన శాశ్వత హైకోర్టు, అసెంబ్లీ, సచివాలయ టవర్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. వీటికి గత టిడిపి ప్రభుత్వ హయాంలో లండన్‌కు చెందిన ఫోస్టర్స్ సంస్థ డిజైన్లు రూపొందించింది. ప్రస్తుతం టెండర్లు ముగిసి, గుత్తేదారులు పనులు మొదలుపెట్టారు.

అంతర్గత నిర్మాణాలకు నమూనాలను ఖరారు చేసి ఇచ్చేందుకు ఫోస్టర్స్ సంస్థ ఇటీవల కాంట్రాక్టర్లు, కన్సల్టెంట్లతో వర్క్‌షాప్ నిర్వహించింది. ఇందులో అసెంబ్లీ, హైకోర్టుకు సంబంధించి కాన్సెప్ట్ డిజైన్లు కొలిక్కి వచ్చాయి. వచ్చే నెల 4న ఆ సంస్థకు చెందిన మరో ప్రతినిధి బృందం రానుంది. వీరు సచివాలయ టవర్ల నమూనాలను ఖరారు చేయనున్నారు. ఆగస్టు 8 నాటికి మూడు నిర్మాణాలకు సంబంధించి కాన్సెప్ట్ డిజైన్లు ఖరారు కానున్నాయి. మూడేళ్లలో వీటిని పూర్తి చేయాలనే లక్ష్యంతో అడుగులు వేయనున్నారు. ఇటీవలి వర్క్‌షాప్‌లో హైకోర్టు, అసెంబ్లీ భవనాలకు సవివర నమూనాల కోసం కసరత్తు జరిగింది. ఏడు అంతస్తులతో నిర్మించనున్న హైకోర్టులో కోర్టు హాళ్లు, న్యాయమూర్తుల ఛాంబర్లు తదితర నమూనాలపై హైకోర్టు రిజిస్ట్రార్‌తో సిఆర్‌డిఎ అధికారులు పలు దఫాలుగా సంప్రదింపులు జరిపారు. 103.76 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమవుతున్న అసెంబ్లీ భవనంలో స్పైక్ నమూనా, పార్కింగ్, గ్యాలరీలు, లిఫ్టుల నిర్మాణం ఎలా ఉండాలన్న దానిపై గుత్తేదారు సంస్థల స్ట్రక్చరల్ ఇంజినీర్లు, ఆర్కిటెక్టులతో ఫోస్టర్స్ సంస్థ చర్చించి, తుది రూపు ఇచ్చింది. అన్ని భవనాలకు సహజసిద్ధమైన వెలుతురు వచ్చేలా ఆకృతులు రూపొందిస్తున్నారు. భారత్‌లో సంస్థ భాగస్వాములైన జెనిసిస్, హాఫీజ్ కాంట్రాక్టర్‌లతో సుదీర్ఘంగా చర్చలు సాగాయి.

# ఆర్టీసీ బస్సులో భారీ మొత్తంలో డబ్బు తరలింపు

**గుంటూరు,జులై 30,ప్రభాతవార్త ప్రతినిధి :** విజయవాడ-నెల్లూరు ఆర్టీసీ బస్సులో తరలిస్తున్న భారీ మొత్తంలో డబ్బును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం ఉదయం ప్రకాశం జిల్లా టంగుటూరు టోల్ ప్లాజా వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఓబ్యాగును పరిశీలించగా.. అందులో రూ.49.45 లక్షల నగదును గుర్తించారు. నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు.. తాడేపల్లిగూడెనికి చెందిన మణికంఠను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

# 25% సుంకాలు

>> పర్యటన సందర్భంగా మాట్లాడిన ట్రంప్ ప్రపంచంలో ఎక్కడాలేనివిధంగా భారత్ సుంకాలు వేస్తోందని, వాణిజ్యపరంగా అక్కడ అడ్డంకులున్నాయని అందువల్లనే మిత్రదేశం అయినా భారత్‌తో పరిమిత వ్యాపారాలు మాత్రమే చేస్తున్నట్లు ప్రకటించారు. భారత్ రష్యామధ్య రక్షణ ఇంధనపరమైన ఒప్పందాలుకూడా ఉన్నందున సుంకాలు వేయకతప్పదన్నారు. రష్యానుంచి ఆయుధాలు భారీ దిగుమతిచేసుకుంటున్న దేశాల్లో చైనా,భారత్‌లదే అగ్రస్థానమని ఆయన అన్నారు.

# రిజిస్టర్ పోస్టు సేవలకు స్వస్తి

**గుంతకల్లు రైల్వే, జూలై 30,ప్రభాతవార్త:** దేశ ప్రజలకు సుదీర్ఘకాలంగా నమ్మకమైన, నాణ్యమైన సేవలందించిన తంతి తపాల శాఖ వారి రిజిస్టర్‌పోస్టు సేవలకు కేంద్ర ప్రభుత్వం స్వస్తి పలకనుంది. ఆంగ్లేయుల కాలంనుండి భారతదేశంలో తంతి తపాలా శాఖ పోస్టల్ విభాగం 'రిజిస్టర్ పోస్టు విత్ అక్నాలెడ్జెంట్ డ్యూ' సేవలను సమర్థవంతంగా అందిస్తోన్న విషయం తెలిసిందే. అయితే ఈ సేవలను రానున్న సెప్టెంబరు1నుంచి స్పీడ్ పోస్ట్ సేవలలో విలీనంచేస్తూ భారతపోస్టల్ విభాగం మెయిల్ నిర్వహణ విభాగం కార్యదర్శి/డైరెక్టర్ జనరల్ ఆమోద ముద్ర వేశారు.

## వారం - వర్జ్యం

31-07-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
సప్తమి తె.4.59
చిత్త రా.12.42
వర్జ్యం : ఉ.7.00-8.48
దు.ఉ.10.05-10.56, 2) మ.3.14-4.05
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** దీర్ఘకాలిక సమస్యల నుండి బయట పడతారు. మాటల నైపుణ్యంతో వారిని ఆకట్టుకుని ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృషభం:** దూరపు బంధువుల నుండి శుభ ఆహ్వానాలు అందుకొంటారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**మిథునం:**సోదరులను కలిసి కష్ట సుఖాలను పంచుకొంటారు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండండి.

**కర్కాటకం :** ఇతరుల విషయాలలో జోక్యం తగదు. ఆరోగ్యం, వాహనాల విషయాలలో మెలకువగా ఉండటం శ్రేయస్కరం.

**సింహం:**విందు, వినోదాలతో విలాసవంతంగా గడుపుతారు. తలచిన పనులు పూర్తవుతాయి.

**కన్య :** వృత్తి వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి సన్మానాలు, సత్కారాలు.

**తుల :** బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృశ్చికం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**ధనుస్సు:** మిత్రుల సాయంతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**మకరం:** సోదరుల నుండి ఆస్తి లాభం పొందుతారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**కుంభం:**విద్యార్థిని విద్యార్థులు సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**మీనం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



బుధవారం పశ్చిమబెంగాల్‌లోని కల్యాణి ఎఐఐఎంఎస్ స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# కక్ష్యలోకి 'నిసార్'

>> వేత్తలు ప్రవేశపెట్టారు. మంగళవారం మధ్యాహ్నం 2.15 గంటలకు ప్రారంభమైన కౌంట్‌డౌన్ సజావుగా కొనసాగడంతో బుధవారం సాయంత్రం 5గంటల 40 నిమిషాలకు శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి జిఎస్ఎల్‌వి-ఎఫ్16 రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగికి ఎగిసింది. ఈ రాకెట్ 18 నిమిషాల 40 సెకన్లు 747 కిలోమీటర్లు ప్రయాణం చేసి గమ్యానికి చేరుకుంది. 2,392 కేజీల నిసార్ ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. గత పిఎస్ఎల్‌వి-సి61 ప్రయోగం విఫలమైన తర్వాత ప్రయోగం కావడంతో ఈ ప్రయోగంపై అందరిలో ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో అందరి అనుమానాలు పటాపంచలు చేస్తూ ఈ రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. 11,200 కోట్లు వ్యయంతో అత్యంత ఖరీదైన నిసార్ ఉపగ్రహం ప్రకృతి వైపరిత్యాలపై ప్రత్యేక అధ్యయనం చేస్తుంది. నిర్దేశిత కక్ష్యలోకి 98.40 డిగ్రీల కోణంలో కక్ష్యలోకి ఈ ఉపగ్రహం చేరుకుంది. శ్రీహరికోట నుంచి ఇది 102వ ప్రయోగం. జిఎస్ఎల్‌వి వాహకనౌకకు సంబంధించి ఇది 18వ ప్రయోగం. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 12వ క్రయోజనిక్ స్టేజిని ఈ రాకెట్లో ఉపయోగించారు. ప్రకృతి వైపరిత్యాలపై తుపాను, సునామి, భూకంపాలు, మంచు పర్వతాల కదలికలపై సమగ్రమైన త్రీడీ చిత్రాలను స్పష్టమైన రిజల్యూషన్‌తో అందజేయడం ఈ ఉపగ్రహం ప్రత్యేకత. దీంతో పాటు వ్యవసాయ రంగానికి సంబంధించి కూడా ఉపగ్రహం సమాచారాన్ని అందిస్తుంది. పంటల పెరుగుదల, పంటల ఆరోగ్య స్థితిపై సమాచారం అందజేస్తుంది. ఈ ఉపగ్రహంలో నాసాకు సంబంధించి ఎల్ బ్యాండ్, ఇస్రోకి సంబంధించి ఎస్ బ్యాండ్‌ను అమర్చారు. ద్యూయల్ ఫ్రీక్వెన్సీ సింథటిక్ అపర్చర్ రాడార్‌తో భూమిని పరిశీలించే ప్రథమ ఉపగ్రహం నిసార్. దీని ద్వారా ప్రకృతి వైపరిత్యాల సమాచారాన్ని అందజేస్తుంది. 12 రోజుల వ్యవధిలోనే భూమిని చుట్టి వాతావరణానికి సంబంధించి సమాచారం చేరవేస్తుంది. నిసార్‌లోని రాడార్లు 80 టిబి డేటాను ఉత్పత్తి చేస్తాయి. సుమారు 150 నుంచి 512 జిబి హార్డ్‌డ్రైవ్‌లను నింపే డేటా ఈ ఉపగ్రహం అందజేస్తుంది. ఈ ఉపగ్రహం సుమారు 40 రోజుల్లో తన పనిని ప్రారంభించి సమగ్ర సమాచారాన్ని అందేవిధంగా శాస్త్రవేత్తలు రూపకల్పన చేశారు. ప్రప్రథమంగా నాసా, ఇస్రో సంయుక్తంగా రూపొందించిన ఈ రాకెట్ ప్రయోగం ఘన విజయం సాధించడంతో ఇస్రో శాస్త్రవేత్తల సంబరాలు అంబరాన్నంటాయి. ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్, విఎస్ఎస్‌సి డైరెక్టర్ ఉన్నికృష్ణన్, నాసా శాస్త్రవేత్తలతో పాటు షార్ డైరెక్టర్ రాజరాజన్, ఇతర ఇస్రో అధికారులు సంబరాల్లో మునిగి తేలారు.

## విజయవాడలో ఆగస్టు 2న కేంద్ర మంత్రి గడ్కరీ పర్యటన

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర రవాణా,జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ ఆగస్టు 2న విజయవాడకు రానున్నారు. సీఎం చంద్రబాబుతో సమావేశమై...వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. దీనికి సంబంధించి షెడ్యూల్ ఖరారు కావాల్సి ఉంది. మరోవైపు గడ్కరీ పర్యటనలో రూ.5వేల కోట్ల మేర జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సంబంధించి శంఖుస్థాపనలు,జాతికి అంకితం చేసే కార్యక్రమాల ఏర్పాట్లు ఎన్‌హెచ్ అధికారులు చేస్తున్నారు.56 కి.మీ.మేర రూ.1,852 కోట్లతో విస్తరించిన మదనపల్లె-పీలేరు హైవే,కర్నూలు-దోర్నాల హైవేలో కర్నూలు నుంచి మండ్లెం వరకు 31.కి.మీ.మేర రూ.827 కోట్లతో విస్తరించిన హైవేను జాతికి అంకితం చేయనున్నారు. చిలకలూరిపేట-నకిరేకల్లు హైవేలో రూ.787 కోట్లతో 38 కి.మీల మేర 4 వరుసలుగా విస్తరణ, రాజమహేంద్రవరం వద్ద రూ.265కోట్లతో అభివృద్ధిచేయనున్న లాలాచెరువు,ఐటీసీ,వేమగిరి కూడళ్ళు, రూ.247 కోట్లతో అభివృద్ధి చేసే గామన్ జంక్షన్ కూడలి తదితర నిర్మాణాలకు గడ్కరీ శంఖుస్థానలు చేయనున్నారు.

# డిసెంబర్‌కు పూర్తి

>> డ్యామ్ పనులు, 2026 మార్చి నాటికి పూర్తి చేసే లక్ష్యంగా జరుగుతున్నాయని తెలిపారు.గ్యాప్ 2 ఈసిఆర్‌ఎఫ్ డ్యామ్ డిజైన్స్ సిడబ్ల్యూసి మరియు పిపిఎ ఆమోదం పొందిన వెంటనే నవంబర్ కు పనులు మొదలు పెడతామన్నారు.పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తిచేసి 2025 కల్లా ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తీసుకు వెళ్లేలా చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా పనులు పూర్తి చేయాలని అధికారులకు మంత్రి రామానాయుడు ఆదేశాలు ఇచ్చారు. పోలవరం ఎడమ కాలువ పనుల పురోగతికి సంబంధించి నేషనల్ హైవే క్రాసింగ్ల దగ్గర బ్రిడ్జల పనులు ఆగస్టు లోగా పూర్తి చేయాలన్నారు. గత ఐదు సంవత్సరాల పాలనలో పోలవరం ఎడమ కాలువకు ఒక్క రూపాయి గాని, ఒక తట్ట మట్టి పనులు గానీ చేయలేదని మంత్రి రామానాయుడు అన్నారు.

## జైళ్లలో యోగా శిక్షణ : డిజిపి

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:**కారాగార శిక్ష తర్వాత సమాజంలో ఖైదీలు గౌరవంగా జీవించేందుకు కార్యాచరణ చేపట్టామని జైళ్లశాఖ డీజీ అంజనీకుమార్ తెలిపారు.ముందుగా ప్రతి కేంద్ర కారాగారంలో, తరువాత జిల్లా జైళ్లల్లో ఖైదీలకు యోగా శిక్షణ ఇస్తామన్నారు. ఈ శిక్షణ కాలంలో పొందిన సర్టిఫికెట్‌కు దేశవ్యాప్తంగా గౌరవం ఉంటుంది. వచ్చే 6 నెలల్లో ప్రతి కేంద్ర కారాగారంలో 10 నుంచి 15 మంది యోగా శిక్షకులను తయారుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఐజీ కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో అంజినీకుమార్ ఈ విసయం వెల్లడించారు. క్షణికావేశంలో చేసిన తప్పులకు జైలుశిక్ష అనుభవిస్తున్న ఖైదీల్లో పరివర్తన కోసం జైళ్లశాఖ ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తోంది. జీవితఖైదు అనుభవిస్తున్న ఖైదీలు శిక్ష పూర్తి చేసుకున్న అనంతరం సమాజంలో తలెత్తుకుని తిరిగే విధంగా సంస్కరణలకు శ్రీకారం చుట్టనుంది.

## ఆ 11 కోట్లతో సంబంధంలేదు: కెసి రెడ్డి

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** హైదరాబాద్ శంషాబాద్‌లోని కాచారంలో సిట్ జరిపిన తనిఖీల్లో పట్టుబడ్డ 11 కోట్ల వ్యవహారంలో ట్విస్ట్ చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎ1 రాజ్ కెసిరెడ్డి తనకు ఆ డబ్బుతో ఎలాంటి సంబంధం లేదని ఎసిబి కోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. సిట్ సీజ్ చేసిన 11 కోట్ల రూపాయల నగదుతో తనకు ఏ మాత్రం సంబంధం లేదని స్పష్టం చేశారు. ఆ నగదు తనదిగా చిత్రీకరించి, తనకు బెయిల్ రాకుండా చేయడం కోసం సిట్ ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. లిక్కర్ స్కాంలో విచారణ జరుగుతుండగా, సిట్ అనవసరంగా తనపై ఆరోపణలు చేస్తోందని పేర్కొన్నాడు. ఈ నేపథ్యంలో సిట్ వర్గాలు రాజ్ కెసిరెడ్డికి వ్యతిరేకంగా మరిన్ని ఆధారాలు సేకరిస్తుండగా, అతని బెయిల్ పిటిషన్‌పై కోర్టు త్వరలోనే విచారణ చేపట్టనుంది. ఎపి లిక్కర్ స్కాం కేసులో ఏ40గా ఉన్న వరుణ్ అరెస్ట్ అయ్యారు,ఆయన ఇచ్చిన సమాచారం మేరకు సిట్ అధికారులు హైదరాబాద్‌లో సోదాలు నిర్వహించారు. శంషాబాద్ మండలంలోని కాచారం గ్రామంలో ఎ1 కేసిరెడ్డి ఆదేశాల మేరకు వరుణ్, ఎ12 చాణక్య రూ. 11 కోట్లని 12 అట్టపెట్టల్లో దాచినట్లు అంగీకరించారు. 2024 జూన్‌లో కాచారం గ్రామంలోఉన్న సులోచన ఫార్మ్‌హౌస్‌లో 11 కోట్లను దాచినట్లు చెప్పడంతో సిట్‌అధికారులు తనిఖీలుచేసి అక్రమమద్యం డంప్ స్వాధీనం చేసుకున్నారు.

# 12 బాక్సుల్లోని రూ. 11 కోట్లు సీజ్

>> సాయిశ్రీనివాసం అపార్ట్‌మెంట్, ఉమాస్ హిల్ క్రెస్ట్ అపార్ట్‌మెంట్, హైదర్‌గూడలో పడాల్స్ హౌస్, నార్సింగిలోని విదిది అర్బన్ వన్ అపార్ట్‌మెంట్, నానక్‌రామ్‌గూడలో స్క్వేర్ అపార్ట్‌మెంట్‌లలో డెన్‌లు ఏర్పాటు చేసుకున్నట్లు సిట్ గతంలోనే గుర్తించింది. ఈ క్రమంలోనే కెసిరెడ్డి కలెక్షన్ గ్యాంగ్ సభ్యుడైన పురుషోత్తం ఇచ్చిన సమాచారంతో నేడు మరో డెన్ వెలుగులోకి వచ్చింది.

**ఫామ్‌హౌస్ యజమాని విజయేందర్‌రెడ్డి !!**

వర్ధమాన్ కళాశాల వద్ద ఉన్న సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్ యజమానిని విజయేందరరెడ్డిగా గుర్తించారు. ఆయన తల్లి సులోచన పేరుతో ఫామ్‌హౌస్ ఉంది. అక్కడే వర్ధమాన్ కళాశాల క్రీడా ప్రాంగణం,వసతిగదులు ఉన్నాయి. స్టోర్ రూంలో బియ్యం బస్తాల మధ్య అట్టపెట్టెల్లో నగదు దాచి ఉంచారు. పక్కా సమాచారంతో వెళ్లిన ఎపి సిట్ అధికారులు రూ.11 కోట్ల నగదు జప్తు చేశారు. పట్టుబడిన నగదుపై ఇడి,ఐటి దృష్టి సారించే అవకాశముంది. ఎపి సిట్ తొలి ఛార్జిషీట్‌లోనే యుపి డిస్టలరీ పేరు ప్రస్తావించింది. 16 డిస్టిలరీల ముడుపులే రూ.1,677.68 కోట్లుగా సిట్ గుర్తించింది. రాజ్ కెసిరెడ్డి బినామీ సంస్థనే యుపి డిస్టలరీస్. హైదరాబాద్‌లోని ఆరెట్ ఆస్పత్రి డైరెక్టర్లుగా తీగల ఉపేందరరెడ్డి,విజయేందరరెడ్డి ఉన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం గురించి విన్నాం. చత్తీస్‌గఢ్ మద్యం స్కాం గురించి చదివాం.రాష్ట్రంలో జగన్ జమానాలో మనం చూసిన మద్యం కుంభకోణం మాత్రం వాటన్నింటినీ తలదన్నే లాంటిది.దేశ చరిత్రలోనే అతి భారీది. అత్యధిక మద్యం సరఫరా ఆర్డర్లు దక్కించుకున్న కంపెనీలు, డిస్టలరీల నుంచి నాటి ప్రభుత్వ పెద్దలు రూ.3,500 కోట్ల ముడుపులు పొందారని సిట్ ప్రాథమికంగా తేల్చింది. ఈ కుంభకోణంలో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు రూ.18,860 కోట్ల మేర నష్టం వాటిల్లిందని కూటమి ప్రభుత్వం శ్వేతపత్రంలో ప్రకటించింది.



# శ్రీవాణి టికెట్ల జారీలో మార్పులు!

**తిరుమల,జూలై 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని మరింత దగ్గరగా (ఆలయంలోపల కులశేఖరపడి వద్ద నుండి) దర్శనం చేసుకునే అవకాశం ఉన్న శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్ల జారీ, దర్శనం వేళల్లో మార్పు చేస్తూ టిటిడి కీలక నిర్ణయం తీసుకుంది. ఆగస్ట్ 1వతేదీ నుండి 15వతేదీ వరకు ఏరోజుకారోజు శ్రీవాణి బ్రేక్ దర్శన టిక్కెట్లు జారీచేసే వారందరికీ సాయంత్రం 4.30గంటలకు దర్శనం కల్పించనుంది. ఈ ప్రయోగాత్మక మార్పు రేపటి నుండి(ఆగస్ట్ 1) అమలులోకి వస్తోంది. ఉదయం టిక్కెట్లు జారీని ప్రారంభించి అదేరోజు సాయంత్రం శ్రీవాణి బ్రేక్ దర్శనమ్ చేయించేలా నూతన విధానం ప్రయోగాత్మకంగా అమలుకానుంది. అయితే ఇప్పటికే అక్టోబర్ నెలవరకు ఆన్‌లైన్‌లో శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు పొందిన భక్తులకు మాత్రం యధావిధిగా ఉదయం 10గంటలకే దర్శనానికి అనుమతినిస్తారు. రానున్న నవంబర్‌నెల నుండి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ శ్రీవాణి భక్తులకు సాయంత్రం 4.30గంటలకు గోవిందుని దర్శనం కల్పిస్తారు. ఇప్పటికే ఈ దర్శనాలపై పలువురు భక్తుల నుండి అందిన అభిప్రాయాల మేరకు ఈ విధివిధానాలపై బుధవారం ఉదయం గోకులం విశ్రాంతి భవనంలో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఐటి జిఎం శేషారెడ్డి, విఎస్‌ఒలు ఎన్టీవిరామ్‌కుమార్, అల్లంసురేంద్ర,డిఎఫ్ఒ ఫణికుమార్‌నాయుడు, డిప్యూటీ ఇఒ వెంకటయ్య, ఐటి డిప్యూటీ జిఎం వెంకటేశ్వర్లునాయుడు, పిఆర్ఒ నీలిమతో కలసి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సమీక్షించారు. ఇప్పటికే ఆఫ్‌లైన్‌లో శ్రీవాణి బ్రేక్ దర్శన టిక్కెట్లు ఉదయం 8గంటల నుండే 900 తిరుమలలో, 100 టిక్కెట్లు రేణిగుంట విమానాశ్రయంలో జారీచేస్తున్నారు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులకు మరుసటిరోజు శ్రీవారి దర్శనంకు వదం జరుగుతోంది. సోమ వారం నుండి బుధవారం వరకు తిరిగి శని, ఆదివారాల్లో నూ ఉదయం 10. 15గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, గురు వారం ఉదయం 7. 15 గంటల నుండి 12 గంటల వరకు, శుక్ర వారం ఉదయం 8.15 గంటల నుండి 12గంటల వరకు దర్శనం చేసుకుంటున్నారు. భక్తుల నుండి డిమాండ్ ఉండటంతో ఆఫ్‌లైన్‌లో జారీఅవుతున్న వెయ్యిటిక్కెట్లను మరో 500వరకు పెంచే యోచనలో కూడా టిటిడి ఆలోచన చేస్తోంది. దీనివల్ల మరింతమంది భక్తులు సాపీగా స్వామివారిని అదేరోజు దర్శనం చేసుకోవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని డబ్బున్న ధనవంతులేగాక సామాన్యభక్తులు కూడా మరింత దగ్గరగా ,ప్రశాంతంగా దర్శనం చేసుకోవాలనే అభిప్రాయం వ్యక్తం చేస్తుంటారు.

**భక్తుల డిమాండ్ బట్టి టిక్కెట్లు పెంచే యోచన! ప్రయోగాత్మకంగా సాయంత్రం 4.30గంటలకు గోవిందుని దర్శనం**

ఇలాంటి భక్తుల కోసం 10,500 రూపాయలు చెల్లించి శ్రీవాణి బ్రేక్ దర్శనం టిక్కెట్ల విధానం అమలుచేస్తున్నారు. ఇందులో 10వేల రూపాయలు ట్రస్ట్‌కు,500 టిక్కెట్టుకు కేటాయిస్తారు. ఇప్పుడు అమలవుతున్న ఆఫ్‌లైన్ విధానం వల్ల కొండకు వచ్చిన భక్తులు మొదటిరోజు దర్శన టిక్కెట్లు లభించుకుంటే ఆ తరువాత రోజు క్యూలైన్లో నిలబడి టిక్కెట్లు అందుకుంటుండటం వల్ల కొందరు భక్తులు మూడురోజులు తిరుమలలో నిరీక్షించాల్సిన సమయం వస్తోంది. అంతేగాక ఆఫ్‌లైన్‌లో జారీచేసే 900 టిక్కెట్లకోసం భక్తులు ముందుగానే బారులుతీరి నిలబడి చివరకు వెనుదిరిగే పరిస్థితి ఉంది. ఇటీవలే తిరుమలలో అన్నమయ్యభవనం సమీపంలో ఆధునాతనంగా శ్రీవాణి దర్శన టిక్కెట్ల జారీకౌంటర్లను అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో ఇప్పుడు ఏరోజుకారోజు దర్శన టిక్కెట్లు జారీచేస్తే భక్తులకు మరింత సులభంగా ఉంటుందని అదనపు ఇఒ వెంకయ్యచౌదరి భావించారు. ఈ విషయంపై టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు ఏకీభవించడంతో రేపటి నుండి శ్రీవాణి టిక్కెట్ల జారీ సమయం, దర్శన సమయంలో మార్పు చేశారు. తిరుమలలో ఉదయం 10గంటలకు శ్రీవాణి బ్రేక్ దర్శన టిక్కెట్లు -800 కౌంటర్లలో జారీచేయడం ప్రారంభిస్తారు. మొదటివచ్చిన భక్తులు మొదటిప్రాతిపదికన అందుకోవచ్చు. ఇక రేణిగుంట విమానాశ్రయంలో 200 టిక్కెట్లు జారీ జరుగుతుంది. భక్తులు ఇబ్బంది పడకుండా ముందుగానే కౌంటర్ల వద్దకు చేరుకుని ఇబ్బంది పడే పరిస్థితులు లేకుండా చూడనున్నారు. ఏరోజుకారోజు శ్రీవాణి టిక్కెట్లు జారీకానున్నాయి. అదేరోజు సాయంత్రం 4.30గంటలకు వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ వద్ద నుండి శ్రీవారి దర్శనానికి అనుమతినిస్తారు.

## రాష్ట్రాన్ని గంజాయి,డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దాలి :ప్రధాన కార్యదర్శి విజయానంద్

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర,రాష్ట్ర విభాగాల సమన్వయంతో రాష్ట్రాన్ని గంజాయి,డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సూచించారు. సచివాలయంలో మంగళవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి నార్కోటిక్స్ సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటికే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈగల్ విభాగం విజయవంతంగా పనిచేస్తోంది. ఉత్తరాంధ్ర లోని గిరిజన ప్రాంతాల్లో గంజాయి సాగును పూర్తిగా నియంత్రించేందుకు పెద్ద ఎత్తున సాంకేతికను వినియోగించుకుంటున్నారు.

# రోడ్డు ప్రమాద మృతుని కుటుంబానికి.. రూ.1.29 కోట్ల పరిహారం!

### - జిల్లా కోర్టులో 50 శాతం డిపాజిట్ చేసేందుకు ప్రభుత్వ మంజూరు

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రమాదంలో చనిపోయిన ఉపాధ్యాయుని కుటుంబానికి రూ.1.29 కోట్ల పరిహారం చెల్లింపులో భాగంగా 50 శాతాన్ని కోర్టులో డిపాజిట్ చేసేందుకు నిధులిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. నెల్లూరు జిల్లాలో 2016లో రాజుపాలెం-ఇసుకపల్లి రోడ్డు పనులను పైడాల తిరుపతిరెడ్డి అండ్ బ్రదర్స్ అనే గుత్తేదారు చేపట్టారు. దాసరి కామరాజ్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు (పీఈటీ) ఆ రోడ్డులో ప్రమాదానికి గురై మరణించారు. మృతుని భార్య పద్మజ,ఆమె పిల్లలు...నెల్లూరు మూడో అదనపు జిల్లా జడ్జి కోర్టులో కేసు వేశారు. రూ.81.25 లక్షల్ని పరిహారం కింద చెల్లించాలని, వడ్డీ సహా రూ.1.29 కోట్లు ఇవ్వాలని 2024 మార్చిలో కోర్టు తీర్పు చెప్పింది. దీనిపై ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించింది. ఈ ఏడాది జనవరి 29న హైకోర్టు ఇంటీరియం స్టే విధించింది. ప్రమాదానికి గుత్తేదారే బాధ్యుడని, పనులు అప్పగించాక... రహదారి నిర్మాణం పూర్తయ్యే వరకు ఏం జరిగినా ఆయనే భాధ్యత వహించాల్సి ఉంటుందని, కోర్టు ఆదేశించిన మొత్తాన్ని ఆయన నుంచే వసూలు చేయాలని ప్రభుత్వానికి ఇంజనీర్లు సూచించారు. దీనిపై గుత్తేదారు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల్ని అమలు చేయనందున. నెల్లూరు కలెక్టరేట్ లోని చరా స్థుల్ని జప్తు చేయాలంటూ.. ఆదేశాలు రావడంతో 50 శాతం మొత్తాన్ని డిపాజిట్ చేయాలని అధికారులు నిర్ణయించారు.

# నేరం చేసిన వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవు

## మాజీ సిఎం జగన్ బటన్ నొక్కి రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేశారు: మంత్రి పార్థసారథి

**కళ్యాణదుర్గం, జూలై 30 ప్రభాతవార్త :** నేరం చేసిన వారు ఎంత గొప్ప వారైనా సరే చట్టపరిధిలో చర్యలు తప్పవని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి సమాచార పౌర సంబంధ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. ప్రజా వేదికలో కార్యకర్తలు అధికారుల సమావేశంలో పాల్గొన్న అనంతరం విలేకరుల సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుతో కలిసి మాట్లాడుతూ. మద్యం కుంభకోణములో దోషులు ఎవరో , మద్యం అక్రమ నిధులు ఎవరెవరు ఖాతాలకు ఎలా బదిలీ అయ్యాయో అన్ని విషయాలు సిట్ విచారణలో తేలుతుందని, దోషులుగా తేలిన వారెవరైనా, ఎంత గొప్ప వారైనా వదిలేది లేదని, చట్టం తన పని తాను చేసుకు పోతుందని పేర్కొన్నారు. జగన్ జైలుకు వెళతాడా..? అన్న ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ కక్ష సాధింపు పాలన ఉండదని, రాజకీయంగా ఎవరిని వేదించమని, అయితే నేరం చేసిన వారు తప్పకుండా శిక్షార్హులు అవుతారని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాయలసీమకు చెందిన నాయకుడైనా, రాయలసీమ అభివృద్ధికి ఏమాత్రం కృషి చేయలేదని మండిపడ్డారు. నిరుద్యోగ యువ తకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే ఉక్కు కర్మాగారాన్ని ఐదేళ్లలో ప్రారంభించలేకపోయారన్నారు. గండికోట రిజర్వా యర్ పనులను కూడా పట్టించుకోలేదన్నారు. రాయలసీమలో సోలార్ ప్లాంట్లు, గాలిమరలు ఏర్పాటు చేసి అభివృద్ధికి బాటలు వేయలేక పోయారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలవరంపై ప్రత్యేక దృష్టి పెట్టి మిగులు జలాలను రాయలసీమ ప్రయోజనానికి ఉపయోగించుకునే రీతిలో కృషి చేస్తున్నారన్నారు. రాయలసీమపై ప్రత్యేక దృష్టి సారించి



ఇంటి పట్టాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

సాగునీరు పరిశ్రమలు ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. హంద్రీనీవాకు 3500 కోట్ల రూపాయలు కేటాయించి రాయలసీమ ప్రాంతం సస్యశ్యామలం కావడానికి కృషి చేస్తున్నారన్నారు. అంతేకాకుండా మరో 3800 కోట్లు వెచ్చించి కాలువ వెడల్పుతో పాటు, లైనింగ్ పనులు చేపట్టి కుప్పం ప్రాంతానికి కూడా సాగునీరు అందించేందుకు కృషి జరుగు తుందన్నారు.

అంతే కాకుండా 2018 లోనే జీడిపల్లి రిజర్వాయర్ నుండి కళ్యాణదుర్గంరాయదుర్గం ప్రాంతాలకు సాగునీరు తాగునీరు అందించే బిటిపి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా బీటీపీకి రెండు టీఎంసీలు, కళ్యాణదుర్గానికి 114 చెరువుల ద్వారా సాగునీరు అందించేందుకు ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆధ్వర్యంలో పనులు సాగుతున్నా యన్నారు.

# ఆదాయ పన్ను విభాగం చీఫ్ కమిషనర్‌గా అనిల్ కుమార్

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:**ఆదాయపన్ను విభాగం ఏపీ, తెలంగాణ రాష్ట్రాల పిన్సిపాల్ చీఫ్ కమీషనర్‌గా మోరంపూడి అనిల్‌కుమార్ మంగళవారం హైదరాబాద్‌లో భాధ్యతలు స్వీకరించారు. 1990 బ్యాచ్ ఐఆర్ఎస్ అధికారి అయిన అనిల్‌కుమార్ స్వస్థలం ఏలూరు సమీపం లోని లింగపాలెం. వ్యవసాయ కుటుం బానికి చెందిన సత్యనా న్రాయణ, కమల కుమారి దంపతులకు జన్మించిన ఆయన వివిధ హోదాల్లో విజయవాడ, గుంటూరు, హైదరాబాద్, బెంగుళూరు,ముంబయిలలో పనిచేశారు. ప్రస్తుతం కేరళ,లక్షద్వీప్‌ల ప్రిన్సిపల్ చీఫ్ కమీషనర్‌గా పనిచేస్తు న్నారు. 2016లో సురేష్‌బాబు తర్వాత ఏపీ,తెలంగాణ రీజియన్‌కు ఐటీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కమీషనర్‌గా పనిచేస్తు న్నారు. 2016లో సురేష్‌బాబు తర్వాత ఏపీ,తెలంగాణ రీజియన్‌కు ఐటీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కమీషనర్‌గా తెలుగు వ్యక్తి భాధ్యతలు చేపట్టారు.

'దేశంలో అధిక ఆదాయం వచ్చే వాటిలో ఒకటైన ఆంధ్ర, తెలంగాణ రీజియన్ ప్రిన్సిపల్ చీఫ్ కమీషనర్‌గా భాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందని వెల్లడించారు.

# తల్లినీ, చెల్లినీ కోర్టుకు లాగడం.. వారి ఆస్తులు కొట్టేయడం జగన్ విజయమా?:హోం మంత్రి అనిత

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** సరస్వతి పవర్ షేర్ల వివాదంలో వైకాపా అధ్యక్షుడు జగన్ వ్యవహరిస్తున్న తీరు ఆయన డబ్బుపిచ్చికి,దుర్బుద్ధికి,విపరీల మనస్తత్వానికి నిదర్శనమని హోంమంత్రి వంగలపూడి అనిత దుయ్యబట్టారు. 'ఎక్కడైనా తండ్రి చనిపోతే ...తల్లి,చెల్లి భాధ్యతల్ని కుమారుడు తీసుకొని వారి బాగోగులు చేస్తారు. అస్థిలో వాటా ఇవ్వకుండా తల్లిని,చెల్లిని జగన్ కోర్టుకు లాగారు. నైతిక విలువల్లేని ఆయన...ప్రజా జీవితంలో ఉండేందుకు ఏ విధంగా అర్హుడు?తండ్రి పంచిన ఆస్థిని చెల్లికి దక్కకుండా అడ్డుపడటం...తల్లి,చెల్లిపై ఎన్‌సీఎల్‌టీలో కేసు వేయడం.అక్కడేదో గొప్ప విజయం సాధించినట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు'అని అనిత మంగళవారం ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు.'రాజశేఖరరెడ్డి సిఎంగా ఉన్నప్పుడే సరస్వతి పవర్‌లో విజయమ్మ షేర్ హోల్డర్.అప్పట్లోనే పల్నాడు జిల్లాలో భూములు కేటాయించారు. జగన్ ప్రభుత్వం ఏర్పడ్డాక లీజు గడువు పొడిగించుకోవడంతో పాలు,కృష్ణా నుంచి నీటి సరఫరాకు ఉత్తర్వులిచ్చారు. 2019 ఎన్నికలకు ముందు వికాట్ అనే సంస్థ భారతి సిమెంట్‌లో 51 శాతం షేర్లు రూ.5వేల కోట్లతో కొనుగోలు చేసింది.

మిగతా 49 శాతం షర్లలో జగన్‌కు,షర్మిలకు సమాన వాటా ఉన్నప్పటికీ...ఆమెకు ఇవ్వకుండా అడ్డుకున్నారు. ఆస్థుల పంపకం సమయంలో సరస్వతీ పవర్‌లో విజయమ్మకు 100 శాతం వాటా ఇచ్చి,దానికి బదులు బెంగుళూరు లోని అస్థుల్ని జగన్ చేజిక్కించుకున్నారు. ఇప్పుడు షేర్లు మొత్తం తనకే కావాలంటూ కుటుంబసభ్యుల్నీ రోడ్డుపైకి లాగారు' అని అనిత దుయ్యబట్టారు. 'సరస్వతి పవర్‌లో జగన్కుఉ చెందిన 74,26,294 షేర్లు ఆయన భార్య భారతికి ఉన్న 40,50,000 షేర్లును అన్ కండిషనల్ గిఫ్ట్ డీడ్ రూపంలో 2021 జులై 26న విజయమ్మకు బదిలీ చేశారు. క్లాసిక్ రియాలిటీలో 12 లక్షల షేర్లను ఒక్కొక్కటీ రూ.27 చొప్పున రూ.40 కోట్లకు పైగా వెచ్చించి విజయమ్మ కొనుగోలు చేశారు. ధనదాహంతో వాటిని దక్కించుకునేందుకు జగన్‌రెడ్డి నీచమైన చర్యలకు పాల్పడ్డారు.'అని అనిత పేర్కొన్నారు.

## 2030 నాటికి వంద శాతం జిఇఆర్ సాధిస్తాం: ఎస్పిడి

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలో 2030 నాటికి వంద శాతం స్థూల ప్రవేశాల నిష్పత్తి (జీఈఆర్) సాధించేందుకు సెకండరీ విద్యను పునర్నిస్తున్నామని సమగ్ర శిక్షణా అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు తెలిపారు. ఢిల్లీలో జరిగిన జాతీయ విద్యా విధానం-2020 ఐదో వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ...'లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఏపీ ద్వారా పాఠశాలల్లో విద్యా స్వరూపాన్ని మార్చడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రపంచంలోనే అతి పెద్ద తల్లిదండ్రులు,టీచర్ల సమావేశం' నిర్వహించిన గిన్నెస్ రికార్డు సాధించాం. మెగా పీటీఎంలో 53.4 లక్షల మంది పాల్గొన్నారు'. విద్యార్థి మిత్ర కిట్లు, తల్లికి వందనం,బాలికా రక్ష,వృత్తి విద్య,కెరీర్,మెంటల్ హెల్త్ కౌన్సిలర్ల ఏర్పాటు,రవాణా భత్యం,విద్యార్థుల విజయగాథలను వివరించారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
**రహదారులు మరియు భవనముల శాఖ**
**చిట్ టెండర్ నోటీసు**
నెం. 38/2025-26, తేది: 29.07.2025
శ్రీకాకుళం పరిధిలో వివిధ పనుల పర్యవేక్షణకు కార్యనిర్వాహక ఇంజనీర్, డివిజన్ కార్యాలయం, శ్రీకాకుళం, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్, ర.భ. శాఖ, సబ్-డివిజన్ కార్యాలయం, శ్రీకాకుళం మరియు ఆమదాలవలసలకు అద్దె వాహన సరఫరా కొరకు రెండు నెలల కాల వ్యవధికి అనగా 01.08.2025 నుండి 30.09.2025 వరకు కారు సరఫరా కొరకు అర్హత గల కారు సరఫరాదారుల నుండి బాక్స్ టెండర్ ద్వారా టెండర్లు కోరడమైనది. ఫోన్ నెం.9440818048.
సం/- కార్యనిర్వాహక ఇంజనీర్, డివిజన్ కార్యాలయం, శ్రీకాకుళం
DIPR.No.17153/CL/Advt/1/1/2022-23, తేది: 30.07.2025

ఇండియన్ బ్యాంక్
**నరసన్నపేట బ్రాంచ్**
కేరాఫ్ : కామేశ్వరి కాంప్లెక్స్, ఎల్ఐసి ఆఫీస్ క్రింద, కాలేజ్ రోడ్డు ఎదురుగా, నరసన్నపేట, శ్రీకాకుళం - 532421

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**
"APPENDIX- IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, నరసన్నపేట బ్రాంచ్, శ్రీకాకుళం యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై డి.20-08-2025న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, నరసన్నపేట బ్రాంచ్, శ్రీకాకుళంకు బకాయి మొత్తం డి.29-07-2025 నాటికి రూ.10,17,846/- (అక్షరాల పది లక్షల పదిహేడు వేల ఎనిమిది వందల నలభై ఆరు రూపాయలు మాత్రమే) + తేది.30.07.2025 నుండి తదుపరి జమకాని వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. ఋణగ్రహీత: మెస్సర్స్ ఇండియన్ గ్రేస్ మెన్స్ వేర్, ప్రొప్రయిటర్ : శ్రీ సింగారపు కృష్ణారావు, ఫ్లాట్ నెం.2, 1వ ఫ్లోర్, మెయిన్ రోడ్డు, శ్రీదేవి నగర్ కాలనీ, సత్యనారాయణ కాంప్లెక్స్, కేరాఫ్ : గాడ్స్ గ్రేస్ ట్రెండీ & ట్రెడిషనల్స్, నరసన్నపేట, శ్రీకాకుళం - 532421, మరియు హామీదారు & తనఖాదారు : శ్రీమతి జరజాన నీలవేణమ్మ (అలియాస్ సింగారపు నీలవేణమ్మ) భర్త: అప్పలరాజు, డి.నెం.1-150, పెద్దదూగం, జలుమూరు, శ్రీకాకుళం - 532474.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| ఆంధ్రప్రదేశ్, శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట సబ్-రిజిస్ట్రార్, నరసన్నపేట మండలం, గొట్టిపాటి రెవెన్యూ గ్రామం మరియు గ్రామ పంచాయితీ, శ్రీ వెంకట సాయి నగర్ లే అవుట్, ప్లాట్ నెం.102, ఎస్.నెం.11/3లోని మొత్తం 100 చ॥గ॥లు లేదా 84 చ॥మీ॥ల విస్తీర్ణంలో తూర్పు నుండి పడమర 18 అ॥లు లేదా 5.49 మీ॥లు, ఉత్తరం నుండి దక్షిణం 50 అ॥లు లేదా 15.25 మీ॥లు, కొలతలుగా గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. స్థలమునకు హద్దులు: తూర్పు: కుర్రా సరస్వతి గారికి చెందిన ప్లాట్ నెం.103 ఖాళీ స్థలం, దక్షిణం: మన్నెం పాపారావు గారికి చెందిన ప్లాట్ నెం.115 ఖాళీ స్థలం, పడమర: శాంతిలత శతపతి గారికి చెందిన ప్లాట్ నెం.101 ఖాళీ స్థలం, ఉత్తరం : లే అవుట్ రోడ్డు. | రూ. 8.10 లక్షలు (అక్షరాల ఎనిమిది లక్షల పది వేల రూపాయలు మాత్రమే) | రూ. 0.81 లక్షలు (అక్షరాల ఎనభై ఒక్క వేల రూపాయలు మాత్రమే) | 20-08-2025 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి ఐడి నెం.: IDIB3339312006 | | | | |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : డి.19.08.2025 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ M/s PSB Alliance వారి వెబ్‌సైట్ (www.psballiance.com) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు M/s PSB Alliance హెల్ప్‌డెస్క్ నెం. 8291220220 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. M/s PSB Alliance. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి psba@psballiance.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి https://ebkray.in/eauction-psb/bidder-registration సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫోటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ebkray.inను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ 8291220220 నందు సంప్రదించండి. https://ebkray.in/eauction-psb/bidder-registration లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : శ్రీకాకుళం
తేది : 29-07-2025
సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందిన సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన కస్టమర్లు లేదా కాలపరిమితి లోపు చెల్లించలేకపోయిన రుణగ్రహీతలకు నోటీసులు పంపించినప్పటికీ చెల్లించని కారణంగా, తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలను దిగువ తెలిపిన తేదీలలో బహిరంగ వేలం ద్వారా విక్రయించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది. బిడ్డర్లు ఈ క్రింది నియమాలను అనుసరించవలెను:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి:
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి:
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయవలెను;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకెళ్లాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/వాయిదా వేయడం చేసినట్లయితే బిఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బిఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(11-08-25) అక్కయ్యపాలెం జిఎల్; PI90SGL12398858, 12472679, 12609730, 12631554, 12619892, 12672856, 12723190, 12824151, 12824978. అనకపల్లి భార్గవి ప్లాజా జిఎల్; PBV8SGL11364508, 11838304, 12297140, 12313744, 12314520, 12355259, 12376924, 12426261, 12431428, 12500289, 12515123, 12515686, 12653345, 12701260, 12761476, 12798771. అనంతపూర్ కళ్యాణదుర్గ్ రోడ్ I; PIV9SGL12568135, 12724375, 12724813. అనంతపూర్ సుభాష్ రోడ్ I; PGA7SGL12354654, 12401040, 12567835, 12601431, 12620806, 12671555, 12694837, 12696152, 12712179, 12711047, 12741054, 12797124. బద్వేల్ ఫోర్ రోడ్ సర్కిల్ I; PJU6SGL12490693, 12599367, 12735116, 12774080, 12796521. భీమవరం భీమవరం జిఎల్; PEG7SGL12342087, 12475846, 12834403. బొబ్బిలి పెద్ద బజార్ మైన్ రోడ్ I; PKI4SGL12500200, 12499991, 12687112, 12690144. చిలకలూరిపేట్ ఎన్ఆర్‌టీ సెంటర్ I; PJU5SGL12477261, 12477132. చీరాల సంత బజార్ I; PEJ9SGL12346417, 12431670, 12431310, 12477020, 12547129, 12561679, 12564818. (12-08-25): కడప భాగ్యనగర్ కాలోనీ I; PGA9SGL12843861. దాబాగార్డెన్స్ జిఎల్; PI55SGL12314905, 12401517. ద్వారకానగర్ జిఎల్; PI52SGL12317192, 12356285, 12376933, 12414299, 12434496, 12460180, 12459561, 12536947, 12550894, 12552263, 12628351, 12742173, 12760769. ఏలూరు వసంత్ మహల్ స్ట్రీట్ జిఎల్; PEG8SGL12391352. గుడివాడ బిజిఎల్; P563SGL11932377, 11936008, 12037615, 12450363, 12642071, 12691792, 12690109, 12754664. గూడూర్; P5N7GOL5498224, 11077555. గుంతకల్ వెజిటేబుల్ మార్కెట్ జిఎల్; PBV9SGL12712208. గుంటూర్ అరుండేల్ పేట్ జిఎల్; PEK1SGL12740697. హిందూపూర్ లక్ష్మి ఎన్‌క్లేవ్ జిఎల్; PEG4SGL12317521, 12314716, 12363091, 12561361, 12584956, 12607611, 12631142, 12646895, 12693478, 12801975, 12822791, 12820315. జంగారెడ్డిగూడెమ్ ఏలూరు మైన్ రోడ్ జిఎల్; PGH1SGL12336638, 12356948, 12397460. కొత్తపేట గుంటూర్; P73FSGL12375453, 12756967. (13-08-25) కదిరి ఎన్‌టీఆర్ సర్కిల్ I; PIW8SGL12357550, 12377945, 12428949, 12448124, 12512030, 12667142, 12694527, 12693888, 12732472. కాకినాడ జగన్నాయిక్‌పూర్ జిఎల్; PBW1SGL12364858, 12432407, 12632958, 12633145, 12762821, 12795085, 12826772. కాకినాడ సర్పవరం జంక్షన్ I; PIW2SGL12713953. కంచర పాలెం జిఎల్; PI54SGL12311667, 12383898, 12378130, 12469553, 12591963, 12631175, 12620463, 12671070, 12692214, 12761204. కాశీబుగ్గ కేటీ రోడ్ జిఎల్; PEG5SGL12646890, 12833220. కూర్మన్నపాలెం జిఎల్; PI57SGL12341606, 12459568, 12468375, 12506988, 12515927, 12549302, 12546508, 12547301, 12547724, 12551087, 12593392, 12593805, 12600538, 12609891, 12602245, 12693775, 12697923, 12691422, 12698352, 12780550, 12772922, 12794904, 12795214. కర్నూల్ గాంధీ నగర్ జిఎల్; PBW2SGL12315419, 12315730, 12315888, 12527447, 12546422, 12771847, 12802321. మదనపల్లె ఎన్‌టీఆర్ సర్కిల్ I; PEG6SGL11852816, 11857664, 11925413, 12319913, 12319775, 12320090, 12371277, 12379288, 12420443, 12420880, 12418729, 12435812, 12453851, 12455384, 12454783, 12455702, 12455205, 12453279, 12455914, 12480826, 12477460, 12496806, 12510612, 12513097, 12512579, 12536276, 12535534, 12532879, 12534768, 12632304, 12715263, 12734934, 12734705, 12775813, 12781123, 12823131, 12843098. (14-08-25): మధురవాడ జిఎల్; PI93SGL12527539. మర్రిపాలెం జిఎల్; PI94SGL12339465, 12449625, 12516061, 12516282, 12741055, 12741453, 12782797, 12836854. నంద్యాల్ శ్రీనివాస్ నగర్ జిఎల్; PEO1SGL12611712, 12610217, 12609662, 12698142. నరసారావుపేట్ అరుండేల్ పేట్ జిఎల్; PEO2SGL12343938, 12339773, 12621285, 12620785, 12644028, 12642573, 12645076, 12644741, 12772587, 12826822. నర్సీపట్నం మైన్ రోడ్ I; PIW7SGL12345471, 12382698, 12395080, 12426028, 12607448, 12611219, 12695955, 12736389, 12783622. నెల్లూర్ బిజిఎల్; P468SGL12611125, 12717968. నెల్లూర్ జిఎల్; P19ISGL12414332, 12409087, 12415053, 12408634, 12414724, 12434309, 12781775. నెల్లూర్ స్టోన్‌హౌస్‌పేట్ జిఎల్; PXB4SGL12311176, 12373606, 12377164, 12480514, 12752551. నెల్లూర్ వేదయపాలెం జిఎల్; PXB5SGL12362699, 12430358, 12430770, 12551720, 12552100, 12543111, 12573507, 12602096, 12698997, 12699604, 12699884, 12700091, 12699745, 12756241. కొత్త గాజువాక జిఎల్; PI53SGL12344056, 12393008, 12494642, 12670432, 12712457, 12759777, 12758941, 12775147, 12798183, 12826273. (16-08-25) పాత గాజువాక జిఎల్; PB47SGL12381151, 12528253, 12571310, 12571656, 12650385, 12697599, 12698313, 12698891, 12701134, 12700165, 12699593, 12751096, 12778453. ఒంగోల్ కర్నూల్ రోడ్ జిఎల్; PEJ8SGL11930110, 12310226, 12309858, 12333299, 12352645, 12352773, 12516709, 12551615, 12625414, 12652526, 12666574, 12733656, 12753756. పెద్దవాల్తేర్ జిఎల్; PI56SGL12371916, 12478266, 12477340, 12627910, 12672740, 12689220, 12762659, 12843361. పెందుర్తి జిఎల్; PI92SGL12313157, 12312745, 12317609, 12313599, 12358104, 12357786, 12378874, 12372884, 12379149, 12414820, 12489171, 12488496, 12517100, 12531757, 12625443, 12676108, 12712666, 12721460, 12720800, 12731091, 12762297, 12821116. పీలేరు కడప రోడ్ జిఎల్; PEG3SGL12339497, 12382044, 12374557, 12390782, 12669504, 12673275, 12717082, 12735523. రైల్వే కోడూరు నేతాజీ రోడ్ జిఎల్; PGC5SGL12430692, 12491208, 12505496, 12643639, 12661711, 12709772, 12718628, 12736315, 12737173, 12739446, 12772733, 12795990, 12832822. రాజమండ్రి దేవీ చౌక్ జిఎల్; PBW3SGL12610394. రవీంద్ర నగర్ జిఎల్; PI95SGL12313910, 12343981, 12551952, 12543688, 12572078, 12712583, 12779651, 12791884, 12804052, 12832076. రాయచోటి బంగ్లో రోడ్ జిఎల్; PBW4SGL12314498, 12313067, 12313445, 12313978, 12312600, 12311976, 12313507, 12335968, 12338979, 12391256, 12432529, 12534066, 12544092, 12624555, 12640949, 12663024, 12697731, 12716834, 12719916, 12710120, 12716565, 12757284, 12750335, 12780130, 12780703, 12796083, 12820131, 12834504. (18-08-25) శ్రీకాకుళం రామలక్ష్మణ జిఎల్; PBW5SGL12478924, 12732353. శ్రీకాళహస్తి మైన్ రోడ్ జిఎల్; PGC6SGL12319611, 12318805, 12319309, 12359267, 12364574, 12357158, 12356722, 12357366, 12545101, 12572253, 12629267, 12776258, 12799870, 12797092, 12792912, 12793321. శృంగవరపు కోట కన్యా వీధి జిఎల్; PBW6SGL12360096, 12451257, 12513833, 12547455, 12567087, 12665474. సూళ్లూర్‌పేట పాండు రంగ స్ట్రీట్ జిఎల్; PBW7SGL12335518, 12336096, 12418564, 12434136, 12487588, 12508483, 12647258, 12645024, 12711726, 12776621. తాడిపత్రి కృష్ణ పురం జిఎల్; PBW8SGL12312814, 12372537, 12397662, 12417087, 12477032, 12507885, 12551290, 12544075, 12611308, 12665076, 12665328, 12693374, 12692654, 12720797, 12797887, 12819775. తణుకు వేల్పూర్ రోడ్; P6I4SGL12448104. తగరపువలస భీమిలి రోడ్ I; PIW6SGL12383399, 12396916, 12733143, 12782916. తిరుపతి బైరాగి పట్టెడ జిఎల్; PMB8SGL12400120, 12601815, 12630937, 12711501, 12804645, 12819479. తిరుపతి బిజిఎల్; P442SGL12317259, 12321070, 12357029, 12414171, 12458097, 12459919, 12571047, 12611438, 12627609, 12645586, 12692793, 12719792, 12741839, 12757771, 12805318, 12805263, 12838752. (19-08-25) తిరుపతి లీలమహల్ జిఎల్; PNB1SGL12518203, 12624025, 12792928. తిరుపతి ఆర్‌సీ రోడ్ జిఎల్; PNB2SGL12363713, 12363967, 12400461, 12581734, 12581947, 12581475, 12735300. తిరుపతి తిలక్ రోడ్ జిఎల్; PMB9SGL12319672, 12474664, 12602296, 12779570. తుని సినిమా రోడ్ జిఎల్; PBW9SGL12779560, 12826994, 12825108. విజయవాడ అడిషనల్ గురునానక్ కాలోనీ జిఎల్; PGH4SGL12393257, 12651761. విజయవాడ అజిత్ సింగ్ నగర్ జిఎల్; PLB9SGL12380856, 12564014, 12632769, 12632478, 12631753, 12666503, 12740376, 12744340, 12744377, 12746143, 12743745. విజయవాడ భవానీపురం జిఎల్; PMB1SGL12310184, 12458181, 12530032, 12628629, 12620944, 12700576, 12760859. విజయవాడ ఏలూరు రోడ్ జిఎల్; PMB2SGL11898366, 12456989, 12477187, 12494656, 12794290. విజయవాడ గవర్నర్‌పేట్ జిఎల్; PMB7SGL12775340. (20-08-25) విజయవాడ ఇబ్రాహింపట్నం జిఎల్; PMB6SGL12311000, 12346606, 12341259, 12383738, 12373554, 12450555, 12498340, 12495021, 12495563, 12498822, 12497151, 12499395, 12573878, 12574063, 12593378, 12593587, 12592683, 12593121, 12627726, 12628099, 12652431, 12694514, 12693998, 12740893, 12774771, 12832167. విజయవాడ లబ్బీపేట్ జిఎల్; PGA8SGL11986602, 12567040, 12566606, 12567444, 12566856, 12593285, 12805420, 12805561, 12796378, 12805221. విజయవాడ వన్ టౌన్ జిఎల్; PMB3SGL12311489, 12731450, 12841641. విజయవాడ రామవరపాడు జిఎల్; PMB5SGL12458782, 12836967, 12836286. విజయవాడ సత్యనారాయణపురం జిఎల్; PMB4SGL12374999, 12646874, 12754781, 12775649, 12775081, 12780406. వైజాగ్ బిజిఎల్; P408SGL12317364, 12363822, 12515411, 12543315, 12573103, 12620178, 12625659, 12739429, 12753722, 12795118. వైజాగ్ గోపాలపట్నం జిఎల్; PB91SGL12429809, 12462020, 12473386, 12529939, 12552004, 12609386, 12648382, 12689404, 12699200, 12739521. విజయనగరం ఏ జె రోడ్ జిఎల్; PBX1SGL10989129, 11579711, 12383154, 12394587, 12525533, 12632905, 12665728, 12699424, 12698843, 12793698, 12818021, 12821297, 12839820. విజయనగరం ఎంజి రోడ్ జిఎల్; PCZ4SGL12573364.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

డబ్బు ఉన్నప్పుడు ఎడాపెడా ఖర్చు చేయడం, లేనప్పుడు ఇతరుల దగ్గర చేతులు చాచడం వల్ల మన వ్యక్తిత్వం దెబ్బతింటుంది.

-మహాత్మా గాంధీ

# ‘సిందూర్’ పై చర్చ అనంతం!

అమెరికా వాణిజ్య ఒప్పందానికీ, భారత్ పాకిస్థాన్‌ల మధ్య కాల్పుల విరమణకూ శ్వేత సౌధాధినేత డొనాల్డ్ ట్రంప్ లింకు పెట్టడాన్ని భారత్ ఆది నుంచీ తీవ్రంగానే వ్యతిరేకించింది. అయినా కాల్పుల విరమణ జరగ్గానే ట్రంప్ తన వల్లనే యుద్ధం ఆగిందని చెబుతూ ఒకటికి పదిసార్లు పదేపదే చెప్పుకుని భారత్‌లో అధికార పక్షానికి మధ్య చిచ్చు రేపారు. ఎందుకంటే భారతదేశంలో ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించే విషయంలోనూ,ఆక్రమిత కశ్మీర్‌పై భారత్ జెండా పాతాలన్న కేంద్ర ప్రభుత్వ దృఢసంకల్పానికి విపక్షాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఆ మాట మీదే నిలుచున్నాయి. ఆనాటి నుంచి ఆపరేషన్ సిందూర్‌కు చర్యలపై ఒక విమర్శ కూడా చేయలేదు. ప్రభుత్వ నిర్ణయం సరైనదేనని ముందుకు సాగింది. తీరా భారత్, పాక్‌ల మధ్య కాల్పుల విరమణలో ‘ట్రంప్’ జోక్యాన్ని మాత్రం కాంగ్రెస్ తీవ్రంగా నిరసిస్తోంది. ట్రంప్ మాత్రం పదేపదే తానే ‘అణు యుద్ధం ఆపానంటూ వల్లె వేస్తున్నారు. భారత భూభాగంపై ట్రంప్ జోక్యమేమిటో స్పష్టంకాక విపక్షాలకు చిర్రెత్తుకొచ్చింది. పహల్గాం ఉగ్రవాదులను మట్టుబెడితే విపక్షాలు సంతోషిస్తాయని అనుకున్నా కానీ, అలా జరిగినా వారిలో ఆనందంలేదని పార్లమెంటులో కేంద్ర హోంమంత్రి అమిత్ షా కాంగ్రెస్‌ను దుయ్యబట్టే వరకు వెళ్లింది. అంటే భారత్, పాక్‌ల మధ్య యుద్ధం ఆగినా భారత్‌లో అధికార, విపక్షాల మధ్యన మాటల యుద్ధం ఆగలేదు. యుద్ధం ఆగడం, కాల్పుల విరమణ వంటి అంశాల్లో కాంగ్రెస్ పార్టీలోనే ఏకాభిప్రాయం లేనట్లు అర్థమవుతోంది. ఈ అంశాలపై కాంగ్రెస్ సీనియర్ నేతలు శశిథరూర్, కేంద్ర ప్రభుత్వానికి ప్రశంసలు అందిస్తున్నారు. కొందరి నేతల ధోరణి పార్టీ లైన్ మీదలేదు. అయినా పార్లమెంట్‌లో ‘ఆపరేషన్ సిందూర్’పై జరుగుతున్న చర్చల్లో కాంగ్రెస్ ఏమాత్రం సంతృప్తి పడినట్లు లేదు. తాజాగా ‘ఆపరేషన్ మహదేవ్’లో పహల్గాం ముష్కరులు హతమవడాన్ని విపక్షాలు ఏ కోశానా సంతృప్తి వ్యక్తంచేయలేకపోయారు. మరోకాంగ్రెస్ సీనియర్ నేత పహల్గాం దుష్కృత్యంలో ఉగ్రవాదులను ఉసిగొల్పిన అంశంలో పాక్‌కు క్లీన్ చీట్‌ఇవ్వడం కూడా కాంగ్రెస్ చిత్తశుద్ధిని శంకిస్తోంది. పాక్ ఎయిర్ బేస్‌లను ధ్వంసం చేయడం, 125 మంది ఉగ్రవాదులను మట్టుపెట్టడం, 9ఉగ్రవాదుల శిబిరాలను నేలమట్టం చేయడం, ఇవన్నీ ఆపరేషన్ సిందూర్ విజయాలేనని అమిత్ షా స్పష్టం చేసినా ఎందుకో విపక్షాలు మరేదో జరగలేదనే అభిప్రాయపడ్తున్నాయి.ఉగ్రవాదులు చైనా రేడియో వ్యవస్థను వాడుకుంటూ సందేహాస్పద సంభాషణలు జరుగుతుండడంతో పహల్గాం ఉగ్రదాడుల్లో పాల్గొన్న ఆచూకీ భారత సైన్యం కనుగొంది కాల్చి పారేసింది.

ఆపరేషన్ సిందూర్‌పై చర్చ చరిత్రలోతుల్లోకి వెళ్లిపోయింది.అమిత్ షా ప్రసంగంలో కాస్త కసి కనిపించింది. ప్రతీకారం తీర్చుకోగలిగామన్న ఆనందం తాండవించింది. చివరకు మాటల యుద్ధంలో అమిత్ షా నేరుగా కాంగ్రెస్‌పై బాణాలు సంధించారు.2005 నుంచి 2009 వరకు కాంగ్రెస్ హయాంలో 27 ఉగ్రదాడులు జరిగితే చేవచచ్చి కూర్చున్నారన్న అంశాన్ని లేవనెత్తారు.భారత తొలిప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చేసుకున్న ఒప్పందం వల్లనే పాక్ ఆక్రమిత కశ్మీర్ ఉనికిలో ఉందన్న వాదనను తెరపైకి తెచ్చారు. తాతల నాటి సంగతుల ప్రస్తావనతో కాంగ్రెస్ గట్టిగా వాదులాడడం తప్పనిసరి అయిందేమో అన్నట్లు ఎవరి వాణిని వారు వినిపించారు. పాక్ భారీ దాడికి సిద్ధమౌతుందని అమెరికా ఉపాధ్యక్షుడు బెదరించగానే పాక్ బులెట్‌లకు శతఘ్నితో సమాధానమిస్తామని బదులిచ్చామని అంత కంటే ‘కాల్పుల విరమణ’లో ట్రంప్ పాత్ర ఏమీలేదని పదేపదే పాలకపక్ష నేతలు స్పష్టం చేశారు. మూడు దేశాలు తప్పమొత్తం ప్రపంచ దేశాలన్నీ భారత్‌కే నైతిక మద్దతు పలకడాన్ని గొప్ప విశేషంగా గుర్తించాల్సిందేనని ప్రధాని మోడీ లోక్‌సభలో ‘సిందూర్’ పై జరిగిన చర్చలో బదులిచ్చారు. అన్నిరకాల ఉగ్రవాదానికీ కాంగ్రెస్ చేసిన తప్పిదాలేమూలాలం అని ప్రకటించడం విపక్షం అంగీకరించలేదు.పాక్ ఆక్రమిత కశ్మీర్ స్వాధీనం జరుగుతుందని భారత్ తన సత్తా చూపుతుందనుకుంటున్న తరుణంలో కాల్పుల విరమణ కాంగ్రెస్‌కు నచ్చినట్లులేదు. అందుకే నేమో! ట్రంప్ వ్యాఖ్యలను ప్రధాని ఒకానొక సందర్భంలో స్పష్టంగా ఖండించినా దానిని పరిగణనలోకి తీసుకోకుండా విపక్షాలు ఎదురు వ్యాఖ్యలు చేశాయి.ఉగ్రవాదులు పాకిస్థానీయులు కాదని మాజీ కేంద్రహోంమంత్రి పి.చిదంబరం చేసిన వ్యాఖ్యలు కేంద్ర హోంమంత్రి అమిత్ షాకి చిర్రెత్తుకొచ్చింది. ఏమయితేనేం పాక్‌ఆక్రమిత కశ్మీర్‌భారత్‌లో కలిసేరోజు ఎంతోదూరంలో లేదని కేంద్రరక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముక్తాయింపునిచ్చారు. లోక్‌సభలో జరిగిన చర్చ ఎలాసాగినా సైనికులకు నైతికస్థైర్యం దెబ్బతీసేదిగా ఉందని అధికారపక్షం కాంగ్రెస్‌పై విరుచుకుపడింది. ఇలా ఇరు పక్షాలు అంగీకరించిన ఒకే అంశంపై విరుద్ధమైన అభిప్రాయాలు వ్యక్తీకరిస్తూ సభసాగింది. ఎంతసేపూ జరిగినఅంశాలలో విజయం సాధించామనో, రక్తపాతం తప్పిందనో చర్చకన్నా,వైఫల్యాల పేరిటకొన్ని కొరుకుడుపడని అంశాలను ఎత్తిచూపడమే చర్చలో ప్రధానాంశాలుగా మారాయి.‘రాజకీయ సంకల్ప బలం’ పేరిట కొత్త ఔచిత్యాలను విపక్షనేత రాహుల్‌గాంధీ ప్రస్తావించడంపెద్దగా స్పందన లేనిదిగా మిగిలిపోయింది. ఎవరి వివరణ వారివ్వగానే అక్కడితో చర్చఆగిపోయి ఉంటే బాగుండేది. కానీ అప్రస్తుత అంశాలతో వాగ్బాణాలు వేసుకోవడం ఈ చర్చ ఇంటా బయటా కొనసాగేందుకు ఆస్కారమిస్తోంది.

గెలుపునకు తుది ఉండదు. ఓటమి ఎన్నటికీ అపాయకారి కాదు. కావలసినదంతా ధైర్యమే.



జార్జ్ మెక్ డొనాల్డ్

మనలో చాలా మందికి ఏమీ తెలియదు. తెలిసిన కొద్దిపాటి జ్ఞానంతో మనల్ని మనం గొప్పగా ఊహించుకుంటాం. ఇదే మన అజ్ఞానం.



సెనెకా

## ప్రజావాక్కు



### ఆందోళన కలిగిస్తున్న ఆత్మహత్యలు

భారతదేశంలోని ప్రముఖ విద్యా సంస్థలలో విద్యార్థుల ఆత్మహత్యలు ఇటీవల తీవ్రఆందోళనకు గురిచేస్తున్నాయి. 2014నుంచి 2021 వరకు ఐఐటీలు, ఎన్ఐటీలు, ఇతర కేంద్ర సంస్థల్లో 122మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. 2022-24 మధ్యలోనూ 15కి పైగా ఘటనలు వెలుగు చూశాయి. ఈ విషాద ఘటనలుపోటీ, మార్కుల ఒత్తిడి, తల్లిదండ్రుల అంచనాల భారం, కులపరమైన వివక్ష, మానసిక ఆరోగ్యానికి సరైన సహాయ వ్యతిరేకత వంటి కారణాలతో పెరుగుతోంది. విద్యార్థులు చిన్న చిన్న సమస్యలకు కూడా తీవ్రమైన మానసిక వత్తిడికి దారితీస్తున్నాయి. విద్యా సంస్థల్లో మితిమీరిన పోటీ, మిత్రబంధాల కొరత, వ్యక్తిగత సమస్యలను పంచుకునేందుకు కలిసొచ్చే వాతావరణం లేకపోవడం కూడాప్రధాన కారణాలు. ఇటీవలి ఘటనల్లో కుల వివక్ష, ఆర్థిక అసమానతల వల్లకూడావిద్యార్థులుతీవ్రమనోభంగానికి గురవుతున్నారు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### దరఖాస్తులను పరిశీలించాలి

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న ప్రతి పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి దరఖాస్తుదారులకు న్యాయం చేయాలి. గత సంవత్సరం ఏప్రిల్ నెల నుండి నేటికీ దాదాపు సంవత్సర కాలం పరిష్కారానికి నోచుకోకుండా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించాలి. ఇండ్లస్థలాల అక్రమణం గురించి రెవెన్యూ అధికారులకు పోలీస్‌అధికారులకు ఇచ్చి సంవత్సరకాలం నుండి రెవెన్యూ అధికారుల చుట్టూ పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగి తిరిగి విసిగివేసారిపోవడం జరుగుతుంది.దరఖాస్తుదారులలోవికలాంగులు ఎస్సీఎస్టీ దరఖాస్తుదారులు ఉన్నారు.

- రాపాక రవీందర్, జనగామ

### నీటిపారుదల సౌకర్యాలు కల్పించాలి

భూమి చదును కార్యక్రమాల కింద విస్తృత భూమి సాగులోకి వచ్చేఅవకాశం ఉంది.వ్యవసాయ అవసరాల కోసమే నిర్మించిన శ్రీపాద సాగర్ ఎత్తిపోతల పథకంతో పాటు కరీంనగర్‌లో నిర్మించిన లోయర్ మానేరు డ్యాం, అప్పర్ మానేరులాంటి ప్రాజెక్ట్‌తోపాటు కాళేశ్వరం ద్వారా నిర్మించిన గొలుసుకట్టు డ్యాంలు తెలంగాణలో నీటి పారుదల సౌకర్యాలు పెరిగినవి. ఇంకా అభివృద్ధి చేయాలి.

- భారత అవినాష్, జనగామ

### టిసిఎస్ లేఆఫ్

అత్యధిక లాభాలు పొందుతున్న టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ తమ కంపెనీ నుంచి 12000 మంది మధ్య, సీనియర్ సర్వీసు కలిగిన ఉద్యోగులను లే ఆఫ్ ద్వారా తొలగించాలని తీసుకున్న నిర్ణయం ఉద్యోగులలో తీవ్రనిరాశ,నిస్పృహలు చోటు చేసుకోవడం ఖాయం. అలాగే మైక్రోసాఫ్ట్ కంపెనీ కూడా 9000 మంది తమఉద్యోగులను తొలగించాలని నిర్ణయం తీసుకుంది. మధ్య వయసు దరిదాపులకు వస్తున్న వీరు మరల ఎక్కడ ఉద్యోగం వెతుక్కోవాలి? ఎవరు తీసుకుంటారు? ఈ తొలగింపులకు కారణం ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్.దీనిద్వారా ఐటి సంస్థలు ఉద్యోగులకన్నా అధికమైన ప్రయోజనం కలుగుతుందట. ఏటా లక్షల్లో ఇంజనీర్లు తయారవుతున్నారు. వేలల్లోనే ఉపాధి అవకాశాలు ఉంటాయి. నిరుద్యోగ రాక్షసి వికృత చేష్టలు చేసే అవకాశం పుష్కలంగా ఉంటుంది.భవిష్యత్తు భయంకరంగా కనబడుతోంది.టెక్నాలజి పెరుగుదల వినాశనానికి దారితీయకూడదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ పరిష్కారానికి కొత్తదారులు కనిపెట్టవలసిన ఆవశ్యకత ఏర్పడింది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### సబ్సిడీ చేప పిల్లలు పంపిణీ చేయాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్షకాలం ప్రారంభమైన నేపథ్యంలో మత్స్యకారులరు సబ్సిడీ చేప పిల్లలు ఇప్పటికీ అందించలేదు. పంపిణీలో జాప్యం జరుగుతుంది. దీంతో మత్స్యపుకారులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ఏర్పాట్లు చేయాలి. వర్షకాలం ప్రారంభమైన ఇప్పటికీ చాలారోజులైంది.కావునా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువులలో, చేప పిల్లలను వదలడానికి అధికారులు స్పందించి వెంటనే సబ్సిడీ చేప పిల్లలను పంపిణీ చేయాలి.

_మిద్దె సురేష్, నాగర్ కర్నూలు జిల్లా

### పేదల గురించి ఆలోచించండి

వయసులో ఉన్నవారు ఆరోగ్యంగా ఉన్నవారు పని చేయగల స్థితిలో ఉన్న వారికి డబ్బులివ్వడం తప్పు అవుతుంది. కానీ వృద్ధులు, రోగాలతో బాధపడుతున్న వారు ఏ పని చేయలేని నిస్సహాయస్థితిలో ఉన్నవారికి డబ్బులివ్వడం తప్పెనపలా అవుతుంది.కార్పొరేట్ శక్తులకు సాయం చేయడం ఎంపిల జీతాలు పెంచటమే కాదు, పాలకులు పేదల గురించి ఆలోచించాలి. దేశంలోని అర్హులైన పేదలందరికి పెన్షన్ సౌకర్యం కల్పించాలి.

-మిథునం, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# జీవన నైపుణ్యాలపై ఆధునిక టెక్నాలజీ ప్రభావం

**అధునాతన సాంకేతికత పరిజ్ఞానంతో మానవతా విలువలు, ఆత్మీయ అనుబంధాలకు ప్రాధాన్యతనిస్తూనే సరైన దిశానిర్దేశంతో సద్విమర్శనాత్మక ఆలోచన మార్గాలను అన్వేషిస్తూ కౌమార దశ నుండే సాంప్రదాయ ఆధునిక సాంకేతిక పద్ధతుల మేళవింపులో జీవితంలో ఎదురయ్యే సమస్యల పట్ల అవగాహనను పెంపొందించుకోవల్సి ఉంటుంది అనేభావన లేకపోలేదు. విద్యావ్యవస్థలో ఉన్నత స్థాయి దశ నుండే విద్యార్థుల్లో పరస్పర భావాలు స్వీకరించే స్వభావం, ఇతరుల పట్ల ద్వేషం లేని, ఆత్మీయ సంబంధాలను పటిష్టవంతం చేసుకోవాల్సిన ఆవశ్యకత లాంటి అంశాలపై బోధకులు తర్ఫీదు ఇవ్వాల్సి ఉంటుంది. కేవలం శాస్త్రం సాంకేతిక పరిజ్ఞానం మానవులకు జఠిలమైన అత్యవసర పరిస్థితులను ఛేధించడంలో ఉపకరణాలుగా సహకరిస్తాయి. కానీ సహజ సిద్ధమైన మానవీయ విలువల్లో మానవ సంబంధాలు జీవన విధానాల్లో సమా జానికి ఉపయోగకరమైన జీవన నైపుణ్యాలను అలవర్చుకో వడానికి విద్యతోపాటు, సభ్యత, సంస్కారం కలిగినటువంటి మానవీయ దృక్కోణాలను పాఠశాల విద్యాస్థాయి నుండే తెలుసుకోవాల్సిన అవసరం కొంతైనా ఉంటుంది.**

దాడిశెట్టి శ్యామ్ కుమార్

అభివృద్ధి చెందుతున్న నేటి ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అత్యాధునిక ఉపకరణాల వినియోగం సాంప్రదాయ మానవీయ విలువలు కలిగిన జీవన విధానాలలో సమ్మిళితమై పురోగమిస్తుండటం, ఫలితంగా తార్కికంగా ఆలోచించే పద్ధతిక్రమంగా కనుమరుగైపోతూ మానవీయ కోణంలో ఆలోచించే విధానం మానవ సంబంధాలు జీవన నైపుణ్యాల మధ్య వ్యత్యాసం పెరుగుతుందా అనే సంశయం ఏర్పడుతుంది. సహజమైన మానవ మేధస్సు శాస్త్రవేత్తల ఆలోచన విధానాలకు ప్రతిరూపమైన కంప్యూటర్ పరిజ్ఞానం మీద ప్రతి విషయానికి ఆధారపడటమే కాకుండా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సమాచార వ్యవస్థ జీవన విధానాల్లో అవసరాలకు అనుగుణమైనటువంటి సౌకర్యాలతో ఎదురయ్యే అనేక సమస్యలకు శాశ్వత పరిష్కారాలు కనుగొనే రీతిలో టెక్నాలజీ అందుబాటులోకి వస్తున్నప్పటికీ సమాజంలో మనుషుల మధ్య మానవతా విలువలు ఆత్మీయత అనురాగాలకు దూరంగా ఎవరికి వారు యమునా తీరే అనే రీతిలో మానవ సంబంధాలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వ్యవస్థలు మరింత దూరం పెంచుతున్నాయి. వీటికితోడు కృత్రిమ మేధాశక్తి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తదితర టెక్నాలజీ వ్యవస్థలో సాంప్రదాయ విచక్షణ ఆలోచన విధానాలు చాలావరకు నిశ్శబ్దంగానే ఉంటున్నట్టు గోచరిస్తుంటుంది. ఒక విషయంపై ఆలోచించే విధానాలు స్వల్ప వ్యవధుల్లోనే సాంకేతికతో సౌలభ్యంగా మారుతున్నప్పటికీ సహజమైన మానవుని, మేధాశక్తి క్రమక్రమంగా కుదించిపోయే పరిస్థితులు రాక మానవేమోనని అనిపిస్తుంది. దీనికి కారణం సమాజంలోని మారుమూల ప్రాంతాలకు సైతం స్మార్ట్ ఫోన్ వినియోగం మానవుని ఒంటరిగా కూర్చుని అనుబంధాలకు ఆత్మీయతలకు దృశ్య రూపమే సమాధానం అనే రీతిలో నేటి ఆధునిక జీవన విధానాలను శాసిస్తుండడం గమనార్హం. విద్యార్థుల బాల్య దశ ప్రస్తుత ప్రపంచంలో ఆధునికతతో సమ్మిళితమైపోతున్నది. పుట్టిన పిల్లవానికి సమాజపరమైన అవగాహన వచ్చే వరకే సాంకేతిక ఉపకరణాలు పరిసరాల్లో ప్రభావితం చేస్తున్నాయి. పాఠశాల ప్రాథమిక విద్యా వ్యవస్థకు ముందు తల్లిదండ్రుల దగ్గర బాల్యంలో అనుకరణ మధ్య గడచిన కాలం ఒక ఎత్తు అయితే ప్రాథమిక విద్యా స్థాయిలో సహజసిద్ధమైన ఆలోచన కలిగి ఉన్న విద్యార్థి తరగతి గది నాలుగోడల మధ్య తప్పనిసరి అయి సాంకేతిక ఉపకరణాల పరిసరాల్లో ఉన్నటువంటి విషయాలపై సహజమైన రీతిలో ప్రతిస్పందించకపోవడం,సొంతంగా తెలుసుకోవాలనే ఆలోచనలో ఉన్న ఇష్టాన్ని కష్టంగానే పరిమితులకు లోబడి సర్దుబాటు చేసుకోవడం జరుగుతుందా అనే సందేహం ప్రాథమిక పాఠశాల స్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంతో అవగతకం కాక మానవు. బాల్య దశలో ఉండే



సహజసిద్ధమైన ఆలోచనలు జీవులపై సానుభూతి వ్యక్తపరిచే విధానాలు వంటి విషయాల్లో కృత్రిమ సాంకేతికత మానవ మేధస్సుపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తుందనే భిన్న అభిప్రాయాలు సమాజంలో లేకపోలేదు. ఇందుకు ప్రాథమిక పాఠశాల స్థాయి నుండే మానవ కోణంలో ఆలోచించే విధానాలను వ్యక్తపరిచే భావన నైపుణ్యాలను పెంపొందించవలసిన ఆవశ్యకత బోధకులపై ఉంటుందేమో. సహజ సిద్ధమైనటువంటి మానవ మేధస్సు చుట్టూ ఉన్న పరిసరాలపై సమీప దూరంలో కాకుండా టెక్నాలజీ ఉపకరణాలకే అతుక్కుపోయి ప్రపంచాన్ని అంతా ఒంటరిగా దృశ్యరూపంలో చూడటానికే అధిక కాలాన్ని వెచ్చించవలసిన పరిస్థితులు ప్రస్తుత సమాజంలో గోచరిస్తుండటం శోచనీయం. మానవుని అవసరాలకు సాంకేతిక పరిజ్ఞానం అవసరమై కానీ మానవ సంబంధాల మధ్య అది కొంత ఎడబాటుని కలిగిస్తున్నదని చెప్పవచ్చు.పారిశ్రామిక,వ్యవసాయ, విద్యా, వైద్య తదితర రంగాలలో ఆధునిక శాస్త్ర పరిజ్ఞానం మానవునికి ఎంతో సహకరిస్తున్నప్పటికీ మానవుని సహజ సిద్ధమైన ఆత్మీయత అనురాగాలు అనుబంధాల మధ్యకొంత దూరాన్ని పెంచే పరిస్థితులు ఏర్పడుతున్నాయనే సంశయం కలగక మానదు. విద్యార్థి ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత స్థాయికి ఎదిగే దశలో కౌమారదశకు సమీపంగా తన భావోద్వేగాలను వ్యక్తపరిచేందుకు అనువైన పరిస్థితులు తన చుట్టూ ప్రతిబింబస్తూనే ఉంటాయి. ఇందుకు అనుగుణంగా ఏది తప్పు, ఏది ఒప్పు అనే విచక్షణ ధోరణి స్వీయ ఆలోచనత్మక విధానాలను బహిర్గతపరిచే విషయంలో విభిన్నమైన రీతిలో ఎదురయ్యే సంఘటనలపై సృజనాత్మక ఆలోచన విధానంతో సమస్యలను పరిష్కరించుకునేందుకు నిర్దిష్టమైనలక్ష్యాలను ఏర్పరచుకునేందుకు ఆధ్యాత్మికతతో కూడిన విషయపరిజ్ఞానం అవసరమే. అధునాతన సాంకేతికత పరిజ్ఞానంతో మానవతా విలువలు, ఆత్మీయ అనుబంధాలకు ప్రాధాన్యతనిస్తూనే సరైన దిశానిర్దేశంతో సద్విమర్శనాత్మక ఆలోచన మార్గాలను అన్వేషిస్తూ కౌమార దశ నుండే సాంప్రదాయ ఆధునిక సాంకేతిక పద్ధతుల మేళవింపులో జీవితంలో ఎదురయ్యే సమస్యల పట్ల అవగాహనను పెంపొందించుకోవల్సి ఉంటుంది అనేభావన లేకపోలేదు. విద్యావ్యవస్థలో ఉన్నత స్థాయి దశ నుండే విద్యార్థుల్లో పరస్పర భావాలు స్వీకరించే స్వభావం, ఇతరుల పట్ల ద్వేషం లేని, ఆత్మీయ సంబంధాలను పటిష్టవంతం చేసుకోవాల్సిన ఆవశ్యకత లాంటి అంశాలపై బోధకులు తర్ఫీదు ఇవ్వాల్సి ఉంటుంది. కేవలం శాస్త్రం సాంకేతిక పరిజ్ఞానం మానవులకు జఠిలమైన అత్యవసర పరిస్థితులను ఛేధించడంలో ఉపకరణాలుగా సహకరిస్తాయి.కానీ సహజ సిద్ధమైన మానవీయ విలువల్లో మానవ సంబంధాలు జీవన విధానాల్లో సమాజానికి ఉపయోగకరమైన జీవన నైపుణ్యాలను అలవర్చుకోవడానికి విద్యతోపాటు, సభ్యత, సంస్కారం కలిగినటువంటి మానవీయ దృక్కోణాలను పాఠశాల విద్యా స్థాయి నుండే తెలుసుకోవాల్సిన అవసరం కొంతైనా ఉంటుంది. ఏది ఏమైనా సమాజంలో కాలక్రమేణా వచ్చే జీవనవిధానాల్లో మానసిక శారీరక పరిస్థితుల్లో ఎదురయ్యే ఆటుపోట్లు అనేక సమస్యలను ఎదుర్కొనేందుకు స్వేచ్ఛ భావవ్యక్తీకరణతో ఆరోగ్యకరమైన, ప్రశాంతమైనటువంటి జీవన విధానాలను అలవర్చుకోవాలి. తనచుట్టూ పరిసరాల్లో సమూహాలతో నిరంతరం మంచి సంబంధాలు కలిగి మానవీయ కోణంలో ఉపయుక్తమైనటువంటి విధానాలతో అత్యాధునిక శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి మానవ మనుగడలో మానవ సంబంధాలపట్ల సరైన వైఖరి కలిగి ఉండేవిధంగా భవిష్యత్ పౌర సమాజం కోసం ప్రతిఒక్కరూ నిర్దిష్టమైన జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ●

# విద్యార్థులకు ‘సృజనాత్మక బోధన’ పెంచాలి

తరిగోపుల నారాయణస్వామి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిరంతరం మార్పులకు లోనవుతున్నది. గడచిన కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం పాఠశాలల శ్రేణి అభివృద్ధికి అనేక పథకాలను ప్రవేశపెట్టింది. అయితే, వీటి అమలులో విద్యార్థుల భవితవ్యాన్ని దృష్టిలో పెట్టకుండా తీసుకునే కొన్ని నిర్ణయాలు, ముఖ్యంగా బోధనేతర కార్యక్రమాలపై దృష్టిసారించడం విద్యార్థులపై నష్టాన్ని కలిగిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం పాఠ్యబోధన కంటే జాతీయ పఠనోద్యమం, మన బడి-నాడు నేడు, జాతీయ పథకాల అమలు, వోకేషనల్ శిక్షణలు, అభ్యాస పరీక్షలు, పరిశీలనా పత్రాలు, ఎంపికల పరీక్షల నిర్వహణ, సర్వేలు, పర్యవేక్షణ మోడ్యూళ్లు, ప్రగతి నివేదికలు, పబ్లిక్ రివ్యూ మీటింగ్‌లు వంటి ఎన్నో కార్యక్రమాలు ఎక్కువ జరుగుతున్నాయి. ఉపాధ్యాయులు తరగతుల బదులుగా ఈ కార్యక్రమాల నిర్వహణకే సమయం కేటాయించాల్సిన పరిస్థితి నెలకొంది. ఫలితంగా విద్యార్థుల పాఠ్యబోధన తీవ్రంగా దెబ్బతింటోంది. దీనివల్ల విద్యార్థులు పాఠ్యపుస్తకాలపై పట్టుదలగా అధ్యయనానికి దూరమవుతున్నారు. పదో తరగతి వంటి కీలకస్థాయిలో కూడా విద్యార్థులకు తగినవిధంగా సిలబస్ పూర్తి చేయాలంటే గణనీయంగా సమయం అవసరం. కానీ తరచూ జరిగే బోధనేతర కార్యక్రమాలు చదువుల మాలిన్యానికి దారి తీస్తున్నాయి. ఇక ప్రైవేటు పాఠశాలల విషయానికొస్తే, అక్కడ బోధనే ప్రధాన లక్ష్యంగా తీసుకుని, శిక్షణ పద్ధతులు శ్రద్ధగా అమలవుతున్నాయి. అక్కడ ప్రభుత్వ కార్యక్రమాలుండవు. బోధనను ప్రధానంగా తీసుకుని, విద్యార్థులను పోటీ పరీక్షలకు సిద్ధంగా తయారు చేస్తున్నారు. ఫలితంగా విద్యా ప్రామా



ణికత, ఉత్తీర్ణత శాతం ఎక్కువగా ఉంటున్నది. అదే సమయంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీలో వెనుకబడుతున్నారు. ఇక్కడే ఒక ప్రాముఖ్యమైన ప్రశ్న తలెత్తుతుంది. ప్రభుత్వం విద్యను నైతికంగా అందించాలన్న ఉద్దేశంతో ఉందా? లేకపోతే విద్యార్థులు చదువుపై మక్కువ కోల్పోవడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల అస్తిత్వం క్రమంగా తగ్గిపోవడానికే ఈ పరిస్థితులు దారితీస్తున్నాయా? ప్రజా వ్యవస్థలో సమాన విద్యావకాశాలు కల్పించాల్సిన ప్రభుత్వమే ఇలా విభేదభరిత దృక్పథాన్ని అనుసరించడం అభ్యంతరకరం. అధికారులు ప్రైవేటు పాఠశాలలపై తరచూ తనిఖీలు చేస్తూ ‘బోధన తప్ప ఇతర కార్యక్రమాలు ఉండకూడదు’ అనే నియమాలు అమలు చేస్తుంటారు. మరి అదే నియమం ప్రభుత్వ పాఠశాలల్లో ఎందుకు వర్తించదు? ఉపాధ్యాయుల సమయాన్ని శిక్షణలకూ, సమావేశాలకూ వినియోగించడం కాకుండా బోధనకు అనుమతిస్తే విద్యార్థులకు మెరుగైన మౌలిక విద్య కల్పించగలుగుతారు. ఈ పరిస్థితిని మార్చాలంటే మూడు కీలకఅంశాలపై దృష్టిసారించాలి.ప్రభుత్వ పాఠశాలల్లో బోధనకు కనీసం 80శాతం సమయాన్ని కేటాయించాలి. అనవసరమైన బోధనేతర కార్యక్రమాల నిర్వహణపై నియంత్రణ అవసరం. ఉపాధ్యాయులను అకాడమిక్ పనులలో నిమగ్నం చేసేందుకు వేరే శాఖల కార్యక్ర మాల నుండి విముక్తి ఇవ్వాలి. విద్యార్థుల చదువుపై మళ్లీ ఆసక్తి కలిగించేలా సృజ నాత్మక బోధనా విధానాలు తీసుకురావాలి. సారాంశంగా చెప్పాలంటే, బోధనేతర కార్యక్రమాల మోయలేని భారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తోంది. ప్రభుత్వం నిజంగా సమర్థవంత మైన విద్యను అందించాలనుకుంటే, బోధనకు ప్రాధాన్యత నిచ్చే విధానాలపై దృష్టి సారించాలి. లేకపోతే ‘బడి బడిలా ఉండదు - చదువు చదువులా ఉండదు’ అన్న వాక్యం వాస్తవమైపోతుంది. ●

# రైలు రాయితీల కొనసాగింపు సామాజిక అవసరం

అప్పన్న గొనప

భారతదేశ రైల్వే వ్యవస్థ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజా రవాణా వ్యవస్థల్లో ఒకటి. రోజుకు సుమారు 2.3 కోట్ల మంది ప్రయాణికులు ఈ రైళ్ల ద్వారా ప్రయాణిస్తున్నా రు. ఈ సంఖ్యలో చాలామంది వృద్ధులు, ఉద్యోగులు, చిన్న వేతనదారులు వంటి సామాన్యులే ఎక్కువ. అలాంటి రవాణా వ్యవస్థలో వృద్ధులు గతంలో కొన్ని ప్రత్యేక ప్రయోజనాలు పొందుతూ వచ్చారు. వృద్ధుల కోసం ప్రయాణ టిక్కెట్లపై రాయితీలు, పాత్రికేయులకు ఉచిత రైలు పాస్‌లు ఇవ్వడం ఒక సమయంలో సాధారణంగా ఉండేది. కానీ 2020లో కరోనా మహమ్మారి కారణంగా కేంద్ర ప్రభుత్వం ఈ ప్రయోజనాలను తాత్కాలికంగా నిలిపివేసింది. ప్రజలు అప్పట్లో ఆ పరిస్థితిని అర్థం చేసుకుని ప్రభుత్వ నిర్ణయాన్ని అంగీకరించారు. అయితే ఇప్పుడు కరోనా ప్రభావం తగ్గిపోయిన తర్వాత కూడా రాయితీలను పునరుద్ధరించకుండా కేంద్రం వెనకడుగు వేయడం, ఈ ప్రయోజనాలను శాశ్వతంగా రద్దు చేసేలా వ్యవహరించడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. వాస్తవానికి, 2019 వరకు భారత రైల్వే శాఖ 60 సంవత్సరాలు నిండిన పురుషులకు 40శాతం, 58 సంవత్సరాలు నిండిన మహిళలకు 50శాతం రాయితీ అందించేది. భారతదేశ జనాభాలో సుమారు 10 శాతం మంది వృద్ధులే. 2021 జనాభా గణాంకాల ప్రకారం, భారతదేశంలో వృద్ధుల సంఖ్య 14.9 కోట్లు. వీరిలో ఎక్కువ మంది స్వతంత్రంగా జీవించే వారు, లేదా కేవలం పెన్షన్లపై ఆధారపడి ఉండే వారు. వారికి రైలు ప్రయాణ రాయితీలు అనేవి చిన్న ఊపిరిలాంటి సాయం. వైద్య సేవలు పొందడానికి, కుటుంబాన్ని కలవడానికి, మతపరమైన యాత్రలు చేయడానికి ఈ వృద్ధులు రైళ్లను ఎన్నుకుంటారు. వారు సాధారణంగా 300 నుంచి 800 కిలోమీటర్ల దూరాలు ప్రయాణించాల్సి వస్తుంది. టికెట్ ధరల పెరుగుదల నేపథ్యంలో రాయితీ లేకుండా ప్రయాణించడం చాలా మందికి అసాధ్యం అయిపోయింది. ఒక పింఛన్‌దారుడు నెలకు రూ.1500-2000 పెన్షన్ అందుకుంటే, ఒక్క ప్రయాణానికి రూ. 1000 ఖర్చవడం కష్టంగా మారుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణాలలో చిన్న పత్రికలు, ఆన్‌లైన్ మీడియా, ప్రాంతీయ ఛానెల్స్‌కు పనిచేసే పాత్రికేయులు రోజు వారి సంఘటనలను కవర్ చేయడం కోసం తరచూ రైల్లో ప్రయాణించేవారు. వయస్సుతో సంబంధం లేకుండా, వారు ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు పత్రం ఆధారంగా రైలు పాస్ పొందగలిగేవారు. ఇది వారి వృత్తి కర్తవ్యాన్ని సులభతరం చేయడమే కాక, మీడియా స్వేచ్ఛకు కూడా అండగా ఉండేది. ఇప్పుడు ఆ పాస్‌లు రద్దయ్యే లేదా నిలిపివేయబడినందువల్ల, వారు ఖర్చులను తమ జీతాల నుంచి భరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది ప్రజలకు సమాచారాన్ని అందించే ప్రక్రియలో పెద్ద ఆటంకంగా మారుతోంది. ప్రభుత్వం చెబుతున్న ప్రధాన కారణం కోవిడ్ వల్ల ఏర్పడిన ఆర్థిక భారం. అయితే ఇదే కేంద్ర ప్రభుత్వం వందే భారత్, బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుల పేరుతో వేల కోట్లు ఖర్చుచేస్తోంది. 2023-24 రైల్వే బడ్జెట్‌లో రూ.2.4 లక్షల కోట్ల మూలధన వ్యయం కేటాయించబడింది. అంతటి భారీ బడ్జెట్ ఉన్నప్పుడు, వృద్ధులకు, పాత్రికేయులకు ఇచ్చే రాయితీలను కొనసాగించలేకపోవడం కేవలం నిధుల సమస్య కాదు. ఇది రాజకీయ ప్రాధాన్యతా లోపం. 2019లో కేంద్రం తెలిపిన ప్రకారం, వృద్ధుల రాయితీల వల్ల రైల్వే శాఖకు వార్షికంగా



రూ.1600 కోట్ల నష్టం జరుగుతోందట. కానీ అదే సంవత్సరం రైల్వేలు ప్రకటనలకే రూ. 1200 కోట్లకు పైగా ఖర్చుపెట్టాయి. దీంతో ఈ ‘నష్టం’ వాదన ఎంత నీరుగారినదో స్పష్టమవుతుంది. ఈ సమస్య వృద్ధుల ఆత్మగౌరవానికి సంబంధించినది. దేశం అభివృద్ధిలో తమ వంతు కృషి చేసిన తరువాత, వారు గౌరవంగా జీవించాలన్నదే వారి ఆశ. ప్రభుత్వంవారు దేశానికి చేసిన సేవను గుర్తించి కనీస రాయితీ రూపంలో గౌరవించాల్సింది. ఇదే విదేశీ దేశాల్లో జరుగుతోంది. ఉదాహరణకు బ్రిటన్‌లో వృద్ధులకు ఫ్రీడమ్ పాస్ ద్వారా ఉచిత బస్సు, ట్రైన్ ప్రయాణాలు కల్పిస్తున్నారు. జర్మనీ, జపాన్, కెనడా వంటి దేశాల్లో వృద్ధుల ప్రయాణ అవసరాలను ప్రభుత్వం గుర్తించి ప్రత్యేక రాయితీలు అందిస్తోంది. అలాంటిదే మనదేశంలో అవసరమైన వేళ కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తోంది. పాత్రికేయుల విషయంలోనూ ఇదే నిర్లక్ష్యం కనిపిస్తోంది. ఇటీవల ప్రభుత్వ విధానాలు, నిబంధనలు, నిర్ణయాలపై ప్రశ్నించే మీడియా వర్గాలను ప్రభుత్వం ఎదుర్కొంటున్న తీరు బహిరంగంగానే కనిపిస్తోంది. రైల్వే పాస్‌లు లేకపోవడం ఒక చిన్న చర్యలా కనిపించినా, దీని ప్రభావం పెద్దది. గ్రామీణ పట్టణ నేపథ్యానికి చెందిన పాత్రికేయులకు ఇది ఆర్థికంగా గట్టి దెబ్బ. వార్తలు సేకరించేందుకు, ప్రజల సమస్యలు వెలుగులోకి తీసుకురావడానికి వారు చేసే కృషికి ఇది అడ్డంకిగా మారింది. దీని ప్రభావం చివరికి ప్రజల మీదకే పడుతుంది. ఎందుకంటే ప్రజలకు అవసరమైన సమాచారం వారికి అందదు. ఈ అంశంపై దేశవ్యాప్తంగా పలువురు పౌర సంఘాలు, వృద్ధుల సంఘాలు, పాత్రికేయ సంఘాలు ప్రభుత్వానికి పలు వినతులు సమర్పించాయి. కానీ ఇప్పటికీ కేంద్రం నుంచి స్పష్టమైన ప్రకటన లేదు. పార్లమెంటులో అడిగిన ప్రశ్నలకు కూడా వదులుగా సమాధానాలు వస్తున్నాయి. దీన్ని చూస్తే ప్రభుత్వం ఈ అంశాన్ని ప్రాధాన్యతగా పరిగణించడం లేదు అనే అభిప్రాయం బలపడుతోంది. వాస్తవానికి, ఇది కేవలం నిధుల సమస్య కాదని, ఉద్దేశపూర్వకంగా తీసుకున్న నిర్లక్ష్య చర్య అని అనిపిస్తోంది.ఇది రాజకీయంగా కూడా కేంద్రానికి ప్రతికూలంగా మారే అవకాశం ఉంది. 2024లోక్‌సభ ఎన్నికల్లో, పలు రాష్ట్రాల్లో వృద్ధుల ఓటింగ్ శాతం అధికంగా నమోదైంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వృద్ధులు అధికంగా ఓటు హక్కు వినియోగించారు. వృద్ధులు బీజేపీకి మద్దతు ఇచ్చిన వర్గాల్లో ఒకటిగా పరిగణించబడ్డారు. అలాంటి తరుణంలో వారిపై ఈ విధంగా మానవతా దృష్టి లేకుండా వ్యవహరించడం రాజకీయంగా కూడా ప్రమాదకరం. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి ఈ రాయితీలను పునరుద్ధరించాలి. వృద్ధులకు ప్రయాణ రాయితీ ఇవ్వడం కేవలం టికెట్ డిస్కౌంట్ కాదు - అది వారి జీవితాన్ని గౌరవించే చర్య. పాత్రికేయులకు పాస్‌లు కల్పించడం కూడా మీడియా స్వేచ్ఛను సమర్థించే చర్య. ఇది పెద్ద పెట్టుబడి కాదు, మానవీయతను ప్రతిబింబించే నిర్ణయం. ఇప్పుడు సమాజం మొత్తం కలిసి గళమెత్తాల్సిన సమయం ఇది. వృద్ధుల సంఘాలు, పాత్రికేయ సంఘాలు, సామాజిక సంస్థలు ఈ అంశాన్ని తిరిగి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలి. డిజిటల్ సంతకాల ఉద్యమాలు, ప్రజాప్రాతినిధ్య వినతిపత్రాలు, శాంతియుత ఆందోళనలు వంటి కార్యక్రమాలు చేపట్టాలి. ప్రభుత్వాన్ని కదిలించాల్సిన బాధ్యత ఇప్పుడు ప్రజలపై ఉంది. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతే చివరి మాట. ప్రభుత్వంలో మార్పు తేవాలంటే, ప్రజల ఒత్తిడే మార్గం. రాయితీలు మౌలిక హక్కులు కాకపోయినా, మానవతా హక్కులుగానీ, సామాజిక న్యాయానికి ప్రతీకలుగానీ పరిగణించాల్సినవి. కేంద్రం ఇప్పటికైనా ఈ విషయంలో స్పందించి సామాజిక సమానత్వాన్ని నిలబెట్టే నిర్ణయం తీసుకోవాలి. ●

# పహల్గాం దాడిలో టిఆర్ఎఫ్‌దే కీలక పాత్ర

## ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి నివేదిక వెల్లడి



**న్యూయార్క్,జూలై 30:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో హిందూ పర్యాటకులే లక్ష్యంగా జరిగిన ఉగ్రదాడిలో 'ది రెసిస్టెన్ ఫ్రంట్' పాత్ర ఉందని ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి నివేదిక స్పష్టం చేసింది. ఇది భారతదేశానికి గొప్ప దౌత్య విజయమని చెప్పవచ్చు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలికి ఆంక్షల కమిటీ మానిటరింగ్ టీమ్ ఓ నివేదిక విడుదల చేసింది. అందులో పహల్గాం ఉగ్రదాడి చేసింది టీఆర్ఎఫ్ అని పేర్కొంది. హిందూ పురుషులే లక్ష్యంగా దాడి జరిగిందని వెల్లడించింది. "2025 ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడిలో లష్కరే తోయిబాకు చెందిన అనుబంధ సంస్థ టీఆర్ఎఫ్ ప్రమేయం ఉంది. ఈ దాడిలో 26 మంది మరణించారు. యూఎన్ఎస్‌సీ రిపోర్ట్ 2019 తరువాత ఒక నివేదికలో పాక్‌కు చెందిన లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ గురించి ప్రస్తావించడం ఇదే మొదటిసారికావడం గమనార్హం. యూఎన్ఎస్‌సీ నివేదికలోని దక్షిణాసియా విభాగం కింది మొదటి భాగం చాలాపెద్దది. అందులో టీఆర్ఎఫ్, పహల్గాం ఉగ్రదాడి గురించి వివరించారు. ఇందులోనే లష్కరే తోయిబా, టీఆర్ఎఫ్‌లకు ఉన్న సంబంధాలు గురించి, ఉగ్రవాదులకు పాకిస్థాన్ ఇస్తున్న మద్దతు గురించి ప్రస్తావించారు. భారతదేశం ఇప్పటి వరకు ఏం చెబుతోందో, అదే యూఎన్ఎస్‌సీ నివేదిక కూడా చెప్పిందని ప్రభుత్వ వర్గాలుపేర్కొన్నాయి. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పర్యాటక ప్రదేశం పహల్గాంలోకి ఐదుగురు ఉగ్రవాదులు చొరబడ్డారు. వీరు చేసిన దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. టిఆర్ఎఫ ఈ దాడి చేసింది తామే నని ప్రకటించింది. అంతేకాదు దాడి జరిగిన ప్రదేశానికి సంబంధించిన చిత్రాన్ని కూడా ప్రచురించింది. మరుసటి రోజు ఆదాడి చేసింది తామేనని టిఆర్ఎఫ్ పునరుద్ఘాటించింది. అయితే అనూహ్యంగా ఏప్రిల్ 26న టిఆర్ఎఫ్ తన వాదనలను ఉపసంహరించుకుంది. ఆ తరువాత ఎలాంటి ప్రకటనలుచేయలేదు. మరో ఇతర ఉగ్రవాద సంస్థకూడా ఈ దాడికి బాధ్యత వహించలేదు. అయితే లష్కరే తోయిబా, టిఆర్ఎఫ్ మధ్య సంబంధాలను తోసిపుచ్చలేము. కనుక జమ్మూకశ్మీర్ ఉగ్రవాదుల దాడులకు గురయ్యే ప్రమాదం ఉంది. ప్రస్తుతం భారత ఉపఖండంలో ప్రాంతీయ సంబంధాలు చాలా బలహీనంగా ఉన్నాయి. అందువల్ల ప్రాంతీయ ఉద్రిక్తతలను ఉగ్రవాద గ్రూపులు ఉపయోగించుకునే ప్రమాదం ఉంది. లష్కరే తోయిబా మద్దతు లేకుండా టీఆర్ఎఫ్ ఆ దాడి చేయలేదు.

ఈ నివేదికను 1267 ఆంక్షల కమిటీ, మానిటరింగ్ బృందం సహా, భద్రతా మండలి సభ్యులు అందరూ ఏకాభిప్రాయంతో ఆమోదించారు. పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ గతంలో పాక్ జాతీయ అసెంబ్లీలో, పహల్గాం దాడిని ఖండిస్తూ యూఎన్ఎస్‌సీ చేసిన పత్రికా ప్రకటనలో టిఆర్ఎఫ్ పేరును తొలగించాలని తాను బలవంతం చేసినట్లు గొప్పలు చెప్పుకున్నారు. ఈ నేపథ్యంలో "ఎంటీ నివేదికలో టిఆర్ఎఫ్ గురించి ప్రస్తావించడం వల్ల పాకిస్థాన్ చెప్పే అబద్ధాలను, మోసపూరిత కథనాలను ప్రపంచం ఎలా చూస్తుందో తెలుస్తుంది" అని భారత ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. లష్కరే తోయిబా, జైషే మొహమ్మద్ వంటి ఉగ్రసంస్థలు తమ నుంచి దృష్టి మళ్లించడానికి జమ్మూకశ్మీర్‌లో ది రెసిస్టెన్స్ ఫ్రంట్ లాంటి లౌకిక పేర్లతో ప్రాక్సీ ఉగ్రవాద సంస్థలను ఏర్పాటు చేశాయి. వీటికి పాకిస్థాన్ అండదండలు ఉన్నాయి. అయితే ఇప్పుడు ఆ ఉగ్రవ్యూహాన్ని పంక్చర్ అయ్యిందని భారత ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. వాస్తవానికి 2023 నుంచి భారత విదేశాంగ మంత్రిత్వశాఖ టిఆర్ఎఫ్ ఉగ్రవాద సంస్థ గురించి యూఎన్ మానిటరింగ్ కమిటీకి వివరాలు అందిస్తోంది. 2024లో కనీసం రెండు సందర్భాల్లో ఎంఇఎ లష్కరే తోయిబా, టిఆర్ఎఫ్ కార్యకలాపాలపై, ఎల్‌తో టిఆర్ఎఫ్ సంబంధాల గురించి మానిటరింగ్ కమిటీకి తెలియజేసింది. జులై నెలలో యూఎన్ సంస్థకు పాకిస్థాన్ అధ్యక్షత వహించింది. ఆ సమయంలో మానిటరింగ్ కమిటీ నివేదిక నుంచి టీఆర్ఎఫ్ పేరును తొలగించేందుకు పాక్ చాలా ప్రయత్నించింది. అయితే యూఎన్ఎస్‌సీ నివేదికలో టీఆర్ఎఫ్ పేరును చేర్చారు. మొత్తానికి దీని వల్ల ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడంలో పాకిస్థాన్ తిరుగులేని ప్రమేయాన్ని ఇది సూచిస్తుంది. అదే సమయంలో ఉగ్రవాదాన్ని నిర్మూలించడంలో భారత్ విశ్వసనీయతను ఇది ధ్రువీకరిస్తుంది. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తినిచ్చే ఆర్టికల్ 370ని రద్దు చేసిన తరువాత, 2019లో టీఆర్ఎఫ్ ఉగ్రవాద సంస్థ మనుగడలోకి వచ్చింది. పాక్ ఐఎస్ఐ మద్దతు కూడా ఉంది. ఈ ఉగ్రసంస్థ భారత పౌరులు, మైనారిటీలు, పర్యాటకులు, భద్రతా దళాలను లక్ష్యంగా పనిచేస్తోంది.



# చీఫ్ జస్టిస్ ఆఫీసంటే పోస్టాఫీస్ కాదు!

## జస్టిస్ వర్మ కేసు విచారణలో ధర్మాసనం చురకలు

**న్యూఢిల్లీ, జూలై 30:** భారత ప్రధాన న్యాయమూర్తి కార్యాలయం అంటే పోస్టాఫీస్ కాదని, ఈ అత్యున్నతస్థానంలో ఆసీనులైన వ్యక్తి జాతికి సేవలందించేందుకేనని సుప్రీంకోర్టు ప్రకటించింది. జస్టిస్ యశ్వంత్‌వర్మకు కఠిన సంక్లిష్టప్రశ్నలువేసింది. ఆయన ఢిల్లీ ఇంట్లో జరిగిన అగ్నిప్రమాదంలో నగదు రికవరీ కట్టలవిచారణకేసుకు సంబంధించి సుప్రీం కార్యాలయం తీవ్రస్థాయి ప్రశ్నలువేసింది. జస్టిస్ వర్మ ముగ్గురుసభ్యుల టాప్‌కోర్టు ప్యానెల్ దర్యాప్తును సవాల్‌చేసారు. తనపై నమోదుచేసిన ఆరోపణలు, ఆపై తనను తొలగించాలని చేసిన సిఫారసులు ఏకపక్షంగా జరిగాయని ఆయన వాదించారు.

ఇదంతా కూడా మాజీ చీఫ్‌జస్టిస్ సంజీవ్‌ఖన్నా హయాంలోనే జరిగిందన్నారు. జడ్జితరపున విచారణ బెంచ్‌లో జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగస్టిన్ జార్జి మాసిమ్‌లు ఉండగా సీనియర్ న్యాయవాది కపిల్‌సిబాల్ మాట్లాడుతూ టాప్ కోర్టు ఇన్‌హౌస్ కమిటీ జడ్జితొలగింపును సిఫారసుచేసే సాధికారత లేదని కేవలం చీఫ్‌జస్టిస్‌కు సలహా ఇచ్చేంతవరకూ మాత్రమే నన్నారు. అంతేకాకుండా రాజ్యాంగంలోని 124వ అధికరణాన్ని గుర్తుచేస్తూ జడ్జిల విచారణచట్టంలో స్పష్టంగా పొందుపరిచినట్లు చూపించారు. ఈ నిబంధనలను అతిక్రమించి వ్యవహరించడం అంటే రాజ్యాంగ వ్యవస్థలనున తమ చేతుల్లోకి తీసుకున్నట్లుగానే భావించాలని కూడా సూచించిందని గుర్తుచేసారు. ఇలాంటి కేసుల్లో టాప్‌కోర్టు అధికారాలపైకి విచారణ మళ్లింది. జస్టిస్ దత్తా మాట్లాడుతూ చీఫ్‌జస్టిస్ కార్యాలయం అంటే ఒక పోస్టాఫీసు వంటిది కాదని, జాతికి న్యాయసేవలు అందించే అత్యున్నత సీటులో ఆసీనులు అయిన వ్యక్తికి కీలక బాధ్యతలుంటాయన్నారు. అనైతిక శైలి వంటిఫిర్యాదులపరంగా చీఫ్‌జస్టిస్‌కు వాటిని రాష్ట్రపతి, ప్రధానమంత్రికి పంపించే అధికారాలున్నాయన్నారు.

అయితే జస్టిస్ వర్మ అనైతిక ప్రవర్తనతో ఉన్నారని రుజువుకాకుండానే ఎలా నిర్ధారిస్తారన్నారు. బెంచ్ ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చేసిందని చెప్పడంతో జస్టిస్ దత్తా స్పందిస్తూ మేం ఒకభావనకువస్తే మేం మౌనంగా ఉండి మీ వాదనలను కొనసాగించేవారమని, ఆపై తీర్పు ప్రకటించే వారమన్నారు. అయితే ఇది ఎంత మాత్రం సహేతుకన్యాయం కాదని, అందువల్లనే మేం 141వ అధికరణం పైమాట్లాడుతున్నామని, వాటిని అనుసరించాల్సిందేనన్నారు. ముగ్గురు న్యాయమూర్తుల ప్యానెల్ నివేదికపై సిబాల్ స్పందిస్తూ జస్టిస్ వర్మ ప్యానెల్‌రిపోర్టు ఎంత మాత్రం పార్లమెంటరీ ప్రక్రియ కొనసాగించేందుకు వీలుకాదని అయితే రాజకీయం చేసారన్నారు.

దీనిపై ముగ్గురుసభ్యుల ధర్మాసనం ఇది కేవలం నివేదిక మాత్రమేనని, ప్రాథమిక నివేదిక భవిష్యత్తు విచారణను ఎలాంటి ప్రభావితం చేయదని అన్నారు. చీఫ్‌జస్టిస్ సిఫారసులు పార్లమెంటుపై ప్రభావితంచేయవని, పార్లమెంటు సొంతంగా ఒక నిర్ణయానికి వచ్చే అధికారం ఉందని సిజెఐ ఒక సిఫారసు ఇచ్చిన తర్వాత ఏ ఎంపి నమ్మకుండా ఉంటారని దీపాంకర్‌దత్తా ప్రశ్నించారు. జస్టిస్ వర్మను ఇన్‌హౌస్ దర్యాప్తులో విచారణచేయలేదని, అందువల్లనే నివేదికపై సవాల్ చేయాల్సివచ్చిందని కపిల్‌శర్మ చెప్పడంతో సుప్రీం తన తీర్పును రిజర్వు చేసింది.



## బుల్లెట్లు పేల్చిన వారికి కాంగ్రెస్ బిర్యానీ పెట్టింది

### రాజ్యసభలో ఆపార్టీపై మండిపడ్డ కేంద్ర మంత్రి నడ్డా!

**న్యూఢిల్లీ, జులై 30:** కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ పాలనలో బాంబు పేలుళ్ల జరగని నగరమే లేదని కేంద్ర మంత్రి జెపి నడ్డా దుయ్యబట్టారు. వారి హయాంలో ఉగ్రవాదాన్ని చూసీ చూడనట్లుగా వదిలేశారని మండిపడ్డారు. రాజ్యసభలో జరుగుతున్న 'ఆపరేషన్ సిందూర్'పై చర్చలో భాగంగా ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పహల్గాందాడి, అనంతరం చర్యలపై ఇప్పుడు కేంద్రాన్ని ప్రశ్నిస్తున్నవారు గతంలో వారి పాలనను గుర్తుచేసుకోవాలి. వారి హయాంలో ఢిల్లీ, వారణాసి, ముంబయి ఇలా ఎన్నోచోట్ల బాంబుపేలుళ్ల సంభవించాయి. అప్పట్లో పేలుళ్ల జరగని నగరమనేదే లేకుండా పోయింది. వందల మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అయినప్పటికీ ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పాకిస్తాన్‌పైఎలాంటి ఒత్తిడి తీసుకురాలేదు. మనపై బుల్లెట్లు పేల్చినవారికి కాంగ్రెస్ బిర్యానీ పెట్టింది. ఉగ్రదాడులు చేస్తున్న వారితో వాణిజ్యబంధాలు పెంచుకుంది అని జెపి నడ్డా మండిపడ్డారు. పాక్‌తో సింధూ నదీ జలాల ఒప్పందం అమలు నిలిపివేతను కూడా కాంగ్రెస్ అర్థం చేసుకోలేకపోయిందన్నారు. దేశభద్రతకు సంబంధించిన విషయాల్లో మోడీ ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబిస్తోందని నడ్డా ఈ సందర్భంగా తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉగ్రదాడుల ఘటనలు తగ్గుముఖం పట్టాయని తెలిపారు. ఉరిలో ఉగ్రదాడి తర్వాత ప్రధాని మాట్లాడుతూ బాధ్యులకు గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. మూడు రోజుల తర్వాత మెరుపుదాడులు చేపట్టి ఉగ్ర లాంఛ్ ప్యాడ్లను భారత్ ధ్వంసం చేసింది. ఉగ్రవాదం విషయంలో భారత వైఖరి మారిందని చెప్పేందుకు ఆ ఘటనే ఉదాహరణ. మన ప్రతిస్పందన ఎలా ఉంటుందో శత్రువులకు ఈ పాటికే అర్థమై ఉంటుంది అని నడ్డా పేర్కొన్నారు.

# మధ్యప్రదేశ్‌లో 23వేల మంది మహిళలు, బాలికలు మిస్సింగ్

## సిఎం మోహన్ యాదవ్ స్వయంగా లిఖితపూర్వక జవాబు



**భోపాల్,జూలై 30:** మధ్యప్రదేశ్‌లో 23,000 మందికి పైగా మహిళలు, బాలికలు అదృశ్యమయ్యారని, అలాగే మహిళలపై అత్యాచారం, ఇతర నేరాలకు సంబంధించిన 1,500 మంది నిందితులు పరారీలో ఉన్నారని ప్రభుత్వం అసెంబ్లీకి తెలియజేసింది. సీనియర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే, మాజీ హోం మంత్రి బాలా బచ్చన్ లేవనెత్తిన ఒక ప్రశ్నకు సమాధానంగా ఈ వివరాలు వెలుగులోకి వచ్చాయి. 2024 జనవరి 1 నుంచి 2025 జూన్ 30వరకు రాష్ట్రంలో నమోదైన అత్యాచారం, లైంగిక వేధింపుల కేసులపై, అలాగే అదృశ్యమైన మహిళలు, బాలికల సంఖ్యపై ఆయన జిల్లాల వారీగా వివరణాత్మక డేటాను బాలా బచ్చన్ కోరారు. అదృశ్యమైన బాధితుల్లో ఎంత మంది ఒక నెల కంటే ఎక్కువ కాలం నుంచి కనిపించడం లేదు, ఎంత మంది నిందితులను అరెస్టు చేశారు, ఎంత మంది ఇంకా పరారీలో ఉన్నారు అని కూడా బచ్చన్ ప్రశ్నించారు. నిరక్ష్యం చేసిన అధికారులపై చర్యలు, పరారీలో ఉన్న నిందితులను అరెస్టుకు గడువు గురించి కూడా ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ అసెంబ్లీకి సమర్పించిన లిఖితపూర్వక సమాధానంలో ఈ షాకింగ్ వివరాలు బయటపడ్డాయి. 2025 జూన్ 30 నాటికి, మొత్తం 21,175 మంది మహిళలు, 1,954 మంది బాలికలు ఏడాదికిపైగా అదృశ్యమయ్యారు. రాష్ట్రంలో అదృశ్యమైన మహిళలు, బాలికల సంఖ్య మొత్తం 23,129కి చేరుకుంది. మహిళలపై 292 మంది నిందితులు లైంగిక దాడికి పాల్పడగా, 283 మంది బాలికపై అత్యాచారానికి తెగబడ్డారు. ఇతర రకాల లైంగిక హింస కేసులలో 610 మంది నిందితులు (మహిళలపై 443 మంది, బాలికలపై 167 మంది) ఉన్నారు.

అదృశ్య కేసులకు సంబంధించిన ఇతర నేరాలలో 320 మంది నిందితులు (మహిళలకు సంబంధించిన 76 మంది, బాలికలకు సంబంధించిన 254 మంది) ఉన్నారు. మొత్తంగా రాష్ట్రంలో మహిళలు, బాలికలపై తీవ్రమైన నేరాలకు పాల్పడిన 1,500 మందికి పైగా నిందితులు ప్రస్తుతం గుర్తించబడకుండా స్వేచ్ఛగా తిరుగుతున్నారు. అనేక జిల్లాలు అదృశ్య మహిళల కేసుల్లో ప్రధాన హాట్‌స్పాట్‌లుగా నిలిచాయి, ప్రతి జిల్లాలో 500 కంటే ఎక్కువ కేసులు నమోదయ్యాయి. అత్యధికంగా సాగర్‌జిల్లాలో 1,069 మంది మహిళలు అదృశ్యమైనట్టు నివేదికలు చెబుతున్నాయి. ఆ తర్వాత జబల్పూర్‌లో 946, ఇండోర్‌లో 788, భోపాల్ (గ్రామీణ)లో 688, ఛతర్పూర్‌లో 669, రేవాలో 653, ధార్‌లో 637, గ్వాలియర్‌లో 617 కేసులు నమోదయ్యాయి. ఈ గణాంకాలు మధ్యప్రదేశ్‌లో మహిళలు, బాలికల భద్రతకు సంబంధించిన తీవ్రమైన ఆందోళనను స్పష్టం చేస్తున్నాయి. గత డేటా ప్రకారం 2021 నుంచి 2024 వరకు 28,857 మంది మహిళలు, 2,944 మంది బాలికలు అదృశ్యమైనప్పటికీ, కేవలం 724 కేసులు మాత్రమే అధికారికంగా నమోదయ్యాయి. ఇండోర్‌లో 2,384 మంది మహిళలు అదృశ్యమైతే 15కేసులు మాత్రమే నమోదయ్యాయి. సాగర్ జిల్లాలో అత్యధికంగా 245 మంది బాలికలు అదృశ్యమైనట్టు కేసులు నమోదయ్యాయి. అత్యాచార కేసుల విషయంలో 2024లో రోజుకు సగటున 20 కేసులు నమోదయ్యాయి. 2020లో 6,134 కేసుల నుంచి 2024లో 7,294 కేసులకు 19 శాతం పెరుగుదల కనిపించింది. ధార్ జిల్లా గిరిజన మహిళలపై అత్యాచార కేసులు అత్యధికంగా నమోదయ్యాయి. షెడ్యూల్డ్ ట్రైబ్స్‌లో 26 శాతం పెరుగుదల నమోదైంది. అయితే, ఈ కేసుల్లో దోషులకు శిక్షలు పడటం చాలా తక్కువగా ఉంది. గత ఐదేళ్లలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన 2,739 కేసుల్లో కేవలం 23 శాతం మందికి మాత్రమే శిక్షలు పడ్డాయి. షెడ్యూల్డ్ ట్రైబ్స్‌లో 22 శాతం, ఇతర వెనుకబడిన తరగతులలో 21 శాతం, జనరల్ కేటగిరీలో 18 శాతం మందికి మాత్రమే శిక్షలు పడ్డాయి. ఈ అదృశ్య కేసుల వెనుక మహిళలు, బాలికలను ఇతర రాష్ట్రాలకు అక్రమ రవాణా చేసే రాకెట్‌ఉందని, ఎక్కువగా ఆర్థికంగా బలహీన వర్గాలనుంచి వచ్చేమహిళలు ఈ పథకాలకు బాధితులవుతున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే బాలా బచ్చన్ ఆవేదన వ్యక్తం చేశారు.

# బుర్కినాఫాసో సైనిక స్థావరంపై ఉగ్రవాదుల దాడి

## 50 మంది సైనికులు దుర్మరణం

**బురుండి,జూలై 30:** బుర్కినాఫాసో దేశంలోని ఉత్తర ప్రాంతంలోగల ఓ సైనిక స్థావరంపై ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో సుమారుగా 50 మంది సైనికులు మరణించారు. సోమవారం బౌల్సా ప్రావిన్స్‌లోని దార్గోలో ఉన్న సైనిక స్థావరంపై ఈ దాడి జరిగింది. జమాత్ నస్ర్ అల్‌ఇస్లామ్ వాల్‌ముస్లిమీన్ అనే ఉగ్రవాద సంస్థ ఈ దాడికి పాల్పడినట్టు అనుమానిస్తున్నారు. సుమారు 100 మంది ఉగ్రవాదులు ఒక్కసారిగా దాడికి పాల్పడ్డారు. దాడి అనతరం సైనిక స్థావరాన్ని తగలబెట్టి ఆయుధాలను దోచుకున్నారు. పశ్చిమ ఆఫ్రికా అంతటా దాడులు చేస్తున్న అనేక సాయుధ సమూహాల్లో జమాత్‌నస్ర్ కూడా ఒకటిగా ఉంది.

ఇది అల్‌ఖైదాకు అనుబంధంగాపశ్చిమ ఆఫ్రికాలో పనిచేస్తున్న సంస్థ. ఇది వందలాది మంది పౌరులు, సైనికుల మరణాలకు కారణమవుతోంది. బుర్కినా ఫాసోలో ముఖ్యంగా రాజధానికి వెలుపల, దేశంలోని చాలా భాగాలను సాయుధ సమూహాలు నియంత్రిస్తున్నాయి. ఈ సాయుధ సమూహాల దాడులు ఇటీవల బాగా పెరిగాయి. సైనికనాయకుడు ఇబ్రహీం ట్రాయోర్ రాజకీయ, సైనిక మిత్రదేశాలను పునర్వ్యవస్థీకరించినప్పటికీ ఇస్లామిస్ట్ సమూహాలను నియంత్రించడంలో విఫలమయ్యారు.

### అదుపుతప్పి తావీనదిలో


# పడిపోయిన ఐటిబిపి బస్సు

**జమ్ము,జూలై 30:** ఇండో టిబెటన్ బార్డర్ పోలీస్‌కు సంబంధించిన బస్సు అదుపుతప్పి తావి నదిలో పడింది. జమ్ముకశ్మీర్‌లోని గండేర్‌బల్ జిల్లాలో ఈ ప్రమాదం జరిగింది. ఐటిబిపికి చెందిన జవాన్‌లను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తీసుకొచ్చేందుకు వెళ్తుండగా బస్సు ప్రమాదానికి గురైంది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో డ్రైవర్, ఆయుధాలు మాత్రమే ఉండటంతో భారీ ప్రాణ నష్టం తప్పింది.

బస్సు డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్‌కు సంబంధించిన టీమ్స్ ఘటనా ప్రాంతానికి వెళ్లి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. గాయపడిన డ్రైవర్ బయటికి తీసి ఆస్పత్రికి తరలించాయి. పరీక్షించిన వైద్యులు అతడికి ప్రాణాపాయం ఏమీ లేదని చెప్పారు. బస్సును, బస్సులోని విలువైన ఆయుధాలను బయటికి తీసేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

## మద్యనిషేధం అమలయ్యాక బీహార్‌లో

# 6.40 లక్షలమందికి జైలు శిక్షలు!



**పాట్నా,జూలై 30:** బీహార్‌లోని ఎక్సైజ్‌నిషేధ అమలుచట్టం 2016లో అమలుకు వచ్చినప్పటి నుంచి నేటివరకూ 6.40 లక్షలమందికి శిక్షలు పడ్డాయని కోర్టులు తొమ్మిది మందికి మరణ శిక్షను కూడా విధించాయని, 18 మందికి జీవితఖైదు, 222మందికి పదేళ్లపాటు అంత కంటే ఎక్కువ జైలుశిక్షలు పడినట్లు అదనపు డైరెక్టర్ జనరల్ ఎక్సైజ్‌శాఖ అమిత్‌కుమార్‌జైన్ వెల్లడించారు. మొత్తంగా 6,40,379 మంది వ్యక్తులకు శిక్షలు పడ్డాయన్నారు. వీరంతా కూడా ఎక్సైజ్ మద్యనిషేధ చట్టం ఉల్లంఘించిన వారేనన్నారు. చట్టంలోని సెక్షన్ 37 ప్రకారం మొత్తం 6,38,574 మంది నిందితులుగా తేలారని బహిరంగ ప్రదేశాల్లో ఇబ్బందులు కలిగించే ప్రవర్తన, మద్యం సేవించి దుష్ప్రవర్తన వంటి వాటికింద కేసులు నమోదయితే 18095 మందిని సెక్షన్ 30 కింద శిక్షలుపడ్గాయన్నారు. సెక్షన్ 30 కింద 1805 మందిలో 18 మందికి జీవితఖైదు, 222మందికి 10ఏళ్లకుపైగా జైలు శిక్షపడితే 935 మందికి రెండునుంచి పదేళ్లపాలు జైటుశిక్షలు పడ్డాయి. 621 మందికి రెండేళ్లలోపు కారాగార శిక్షలు వేసినట్లు ఎక్సైజ్ ఎడిజి తెలిపారు. మొత్తంగా 10,85,951 కేసులు నమోదు చేసామని, వాటిలో 4,16,081 కేసులు కేవలం ఎక్సైజ్‌శాఖ మాత్రమే నమోదు చేస్తే మరో 5,59,870 కేసులను రాష్ట్ర పోలీసులు నమోదుచేసారన్నారు. అధికారిక గణాంకాలప్రకారం 5,36,921 కేసులు నమోదు కాగా 4,49,030 కేసులు సెక్షన్ 30 కింద నమోదు చేసామన్నారు. ఈ ఏడాది జనవరి నుంచి కూడా 63,442 మందిని అరెస్టుచేసామన్నారు.

అక్రమ మద్యం తయారీ, విక్రయం, నిషేధిత మద్యం విక్రయాలు కింద వీరిపై చర్యలు తీసుకున్నామన్నారు. వారిలో 38,781 మంది మద్యంసేవిస్తుండగా పట్టుకున్నామని, 24,701 మంది అక్రమ కార్యకలాపాల్లో నిమగ్నం అయినందుకు అరెస్టుచేసినట్లు చెప్పారు. వీరిలో ఇతర రాష్ట్రాలకు చెందినవారు కూడా 13,921 మంది ఉన్నారని, 305 మంది ఇతర రాష్ట్రాలనుంచి ఎక్సైజ్ వాంటెడ్ నిందితులను తీసుకువచ్చామన్నారు. అక్రమ మద్యంతోనే కోట్లుకూడబెట్టిన 240 మంది వ్యక్తులను గుర్తించామని ఎడిజి చెప్పారు. 76మంది వ్యక్తుల ఆస్తులను జప్తుచేసామన్నారు. ఎక్సైజ్, పోలీసులు సంయుక్తంగా 16,21,430 లీటర్ల మద్యం ధ్వంసంచేసిందని, అలాగే 8,04,888 లీటర్ల ఐఎంఎఫ్ఎల్ మద్యం కూడా ధ్వంసంచేసిందని వీటి విలువ 74.18 కోట్ల వరకూ ఉంటుందన్నారు. పోలీసు స్టేషన్లలోని గూండా రిజిస్టర్లలో 8546 మంది వ్యక్తులపేర్లు చేర్చామన్నారు. 1344 మంది వ్యక్తులను క్రైమ్ కంట్రోల్ యాక్ట్(సిసిఎ)కింద అదుపులోకి తీసుకుని కేసులు నమోదుచేసినట్లు చెప్పారు. 2016 ఏప్రిల్ నాలుగో తేదీ నుంచి బీహార్ సంపూర్ణ మద్యనిషేధ రాష్ట్రంగా అమలులోకి వచ్చింది. దీనితో ఎక్సైజ్, పోలీసులు సంయుక్తంగా దాడులునిర్వహించి వేలాదిగా కేసులు నమోదుచేసారు.

# సంక్షిప్తంగా..

## అల్‌ఖైదా ఉగ్రనాయకురాలు షామాపర్వీన్ అరెస్టు

**బెంగళూరు,జూలై 30:** అల్‌ఖైదా సూత్రధారి షామా పర్వీన్(30) అరెస్టు అయ్యారు. షామా పర్వీన్‌ను గుజరాత్ ఎటిఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కర్ణాటకనుంచి ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ నెల 22న నలుగురు అల్‌ఖైదా సభ్యులను అరెస్టు చేయడంతో.. షామా పర్వీన్ పేరు వెలుగులోకి వచ్చింది. విచారణలో తమ నాయకురాలు పర్వీన్ అని ఉగ్రవాదులు చెప్పారు. రహస్య, ఆటో డిలీటెడ్ యాప్ ద్వారా సంప్రదింపులు జరిపినట్టు గుర్తించారు. సోషల్ మీడియా గ్రూపులో అన్ని రాష్ట్రాల సభ్యులు ఉన్నట్లు తేలింది. ఈ నెల 22న ఫర్దీన్ షేక్(అహ్మదాబాద్), సైఫుల్లా ఖురేషి(గుజరాత్), మహమ్మద్ ఫాయిక్(ఢిల్లీ), జీషన్ అలీ(ఉత్తరప్రదేశ్)ని అరెస్టుచేశారు. వీరిని విచారిస్తున్న క్రమంలో తమ నాయకురాలు షామా పర్వీన్ పేరు వెలుగులోకి వచ్చింది. ఈ గ్రూపులోని ఇతర సభ్యుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## తీవ్రస్థాయి భూకంపం వచ్చినా ఆపరేషన్ సక్సెస్



**మాస్కో,జూలై 30:** రష్యా తీరంలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 8.8 తీవ్రత నమోదవడంతో రష్యాలోని కమ్చట్కా ద్వీప కల్పం అతలాకుతలమైంది. భవనాలు ఊగిపోయిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ప్రకంపనలు సంభవించిన సమయంలో ఆపరేషన్ థియేటర్ ఊగిపోతున్నప్పటికీ, ఓ ఆసుపత్రిలో వైద్యులు శస్త్రచికిత్సను పూర్తి చేసిన ఘటన కమ్చట్కా ప్రాంతంలో చోటు చేసుకుంది. ఈ ఆసుపత్రికి సంబంధించిన దృశ్యాలను రష్యన్ న్యూస్ నెట్‌వర్క్ 'ఆర్టీ' సామాజిక మాధ్యమంలో పంచుకుంది. ఆపరే షన్ థియేటర్‌లో శస్త్రచికిత్స జరుగుతున్న సమయంలో భూకంపం సంభవించింది. ప్రకంపనల ధాటికి భవనం మొత్తం ఊగిపోయింది. అయినప్పటికీ, వైద్యులు మాత్రం భయపడకుండా ప్రశాంతంగా ఉండి శస్త్రచికిత్సను పూర్తి చేశారు.

## సభలో చైనా గురూలు కూడా ఉన్నారు: జైశంకర్

**న్యూఢిల్లీ, జూలై 30:** ఆపరేషన్ సింధూర్‌పై జరుగుతున్న చర్చలో విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్ కాంగ్రెస్‌నేతల వాఖ్యలు,నిరసనలను తీవ్రస్థాయిలో తిప్పికొట్టారు. సభలో ఎక్కువమంది 'చైనాగురు'లు ఉన్నారని వారే పాకిస్తాన్‌చైనా అత్యంత సన్నిహిత సంబంధాలతో పనిచేస్తున్నాయంటూ గగ్గోలుపెడుతున్నారని, ఈసమాచారం మాకు పదేళ్లకిందటనే తెలుసునని, దీనికంతటికీ కారణం యుపిఎ పాలనలోని నిర్ణయాలేనని జైశంకర్ దుయ్యబట్టారు.సభలో తనముందు ఇపుడు ఒక చైనా గురు ఒకరు కూర్చుని ఉన్నారంటూ జైరామ్‌రమేష్‌పై పరోక్షవ్యాఖ్యలుచేయడంతో విపక్ష సభ్యులంతా లేచి నిరసనతెలిపారు. చిన్‌ఇండియాగా పేర్కొన్న జైరామ్‌రమేష్ అసలు ముందు చైనా గురువులను రప్పించుకుని ట్యూషన్లు చెప్పించుకున్న సందర్భాలనేమంటారని ప్రశ్నించారు. చైనా గురూస్ ఇపుడు పాకిస్తాన్,చైనాలకు సన్నిహిత బంధం ఉందని చెపుతున్నారని, మాకు అంతా సమాచారం ఉందని, మేంవాటిని ఎలా అధిగమించేదీ కూడా ప్రణాళిక సిద్ధంచేసినట్లు చెప్పారు.

## బీహార్‌లో ట్రాక్టర్‌కు రెసిడెన్సీ సర్టిఫికేట్‌కోసం దరఖాస్తు

**మోతిహరి,జూలై 30:** బీహార్‌లోని పట్నాలో కుక్కకు నివాస ధ్రువీకరణ పత్రం జారీ చేసిన విషయంపై విమర్శలు ఆగకముందే, మోతిహరిలో ట్రాక్టర్‌కు నివాస ధ్రువీకరణ ప్లికేషన్ పెట్టుకున్నాడు. ఇంకా ఆశ్చర్యకరంగా ఆ దరఖాస్తులో భోజ్‌పురి నటి మోనాలిసా ఫొటోను జత చేశాడు. మోతిహరి జిల్లాలోని కోట్వా జోన్ కార్యాలయంలో జరిగింది. ఆశ్చర్యకరంగా దరఖాస్తుదారుడి పేరు సోనాలికా ట్రాక్టర్ అని అప్లికేషన్‌లో రాశారు. తండ్రి పేరు స్వరాజ్ ట్రాక్టర్, తల్లి పేరు కర్ దేవిఅని అప్లికేషన్‌లో నింపాడు. దరఖాస్తు అందిన వెంటనే కోట్వా జోన్ కార్యాలయంలో కలకలం రేగింది.

## హిట్‌అండ్‌రన్ కేసులో నటి నందిని అరెస్ట్

**గువాహతి,జూలై 30:** హిట్ అండ్ రన్ కేసులో ప్రముఖ నటి అరెస్టయ్యారు. అస్సామీ నటి నందిని కశ్యప్ 120 కిలోమీటర్ల కంటే వేగంతో కారు నడుపుతూ ఓ విద్యార్థిని ఢీ కొట్టింది. సదరు విద్యార్థి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న గువాహటి పోలీసులు నటిని మంగళవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. జులై 25న తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో నందిని కష్యప్ కారు నడుపుకుంటూ వెళ్తోంది. షూటింగ్‌ను ముగించుకొని ఇంటికి వెళ్తుండగా.. గువాహటిలోని దఖింగావ్ ప్రాంతంలో ఆమె కారు 21 ఏళ్ల విద్యార్థిని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. అయితే, గాయపడిన విద్యార్థికి సాయం చేసేందుకు కూడా నటి ముందుకు రాలేదు.

31-7Pg6exHMNWJQE.qxd:31-7Pg6exHMNWJQE.qxd 1/1/02 6:47 AM Page 1



# మానవ అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు

## : డిజిపి హారీష్‌కుమార్ గుప్తా



మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోస్టరు ఆవిష్కరిస్తున్న డీజీపీ హారీష్‌కుమార్ గుప్తా,ఇతర కీలక పోలీసు అధికారులు

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** మానవ అక్రమ రవాణాను నియంత్రించడం పౌరుల కనీస బాధ్యతని ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్నారు. పిల్లలను, బాలికలను కిడ్నాప్ చేయడం, పనివారిగా బలవంతపు వత్తిడిపై శ్రామీకులను తీసుకుని వెళ్ళడం నేరమన్నారు. ఇటువంటి అంశాలను గమనించినప్పుడు పోలీసుకు సమాచారం ఇవ్వాలన్నారు. ఇలా సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. మానవ హక్కులు అందరికి వర్తించే దిశలో పౌరుల ఆలోచనా విధానం ఉండాలన్నారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం తన కార్యాలయంలో "మానవ అక్రమ రవాణా ఒక వ్యవస్థీకృత నేరం " దోపిడీని అంతం చేయండిఅనే నినాదంతో కూడిన పోస్టర్ను డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ హ్యూమన్ ట్రాఫికింగ్ కు పాల్పడే వారి పట్ల ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ అత్యత కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. మానవ అక్రమ రవాణా అనేది వ్యక్తుల స్వేచ్ఛను, హక్కులను, మానవతా విలువలను హరించే అతి ఘోరమైన నేరంగా పేర్కొన్నారు. మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జూలై 30వ తేదీని ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంగాఖిఖి జరుపుకుంటారన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది ముఖ్యంగా మహిళలు, చిన్నారులు ఈ మానవ అక్రమ రవాణాకు గురవుతున్నారన్నారు. మానవ అక్రమ రవాణా బాధితుల హక్కుల పరిరక్షణ కొరకు ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ నందు ఒక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విభాగం వారి భద్రతే ప్రధాన అంశంగా పనిచేస్తూ, చట్టాలను కఠినంగా అమలు చేస్తూ, అక్రమ రవాణాదారులకు మరియు వారికి సహకరించే వారికి కఠిన శిక్షలు పడేలా చేయడం ద్వారా వారి నెట్‌వర్క్ను పూర్తిగా నిర్వీర్యం చేసే దిశగా పనిచేస్తుందన్నారు. అంతేకాకుండా మహిళలు మరియు బాలల అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిని మరియు అక్రమ రవాణా నిర్వహించే వారిని జవాబుదారీ చేయడం, అక్రమ రవాణా బాధితులకు రక్షణ మరియు నష్టపరిహారం, పునరావాసంతో పాటుగా వారికి తగిన న్యాయం అందించేందుకు మనమందరం కలసికట్టుగా కృషి చేయాలని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పోలీస్ యంత్రాంగానికి ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు. ఇటీవల గుంటూరు జిల్లా పరిధిలో పెదకాకాని పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నం. 169/2020కు సంబంధించిన మానవ అక్రమ రవాణా కేసులో ముద్దాయికి న్యాయస్థానం జీవిత ఖైదు మరియు 10 వేల రూపాయల జరిమానా విధించటం జరిగిందని తెలిపారు. అదేవిధంగా కడప జిల్లా, ప్రొద్దుటూరు 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో ఖిఖిహ్యూమన్ ట్రాఫికింగ్ అండ్ సెక్సువల్ ఎక్స్ ప్లాయిటేషన్ఖిఖి కేసులో ముద్దాయికి న్యాయస్థానం 7 సంవత్సరముల కఠిన కారాగార శిక్ష మరియు 5 వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. మానవ అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారాన్ని 112 నంబర్కు ఫోన్ చేయడం ద్వారా లేదా శక్తి యాప్ లో ఇల్లీగల్ యాక్టివిటీస్ బటన్ ప్రెస్ చేయడం ద్వారా లేదా శక్తి యాప్ నంబర్ 79934 85111 డయల్ చేయడం ద్వారా తెలియాజేయల్సిందిగా కోరారు.

# భూముల రీసర్వేలో మార్పులు

## - గ్రామాల సరిహద్దులు, ప్రభుత్వ భూములు గుర్తింపు

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం నాలా చట్టం రద్దు నిర్ణయానికి అనుగుణంగా భూముల రీ సర్వేలో మార్పులు చేసింది. రీ సర్వే చేయాల్సిన గ్రామాల్లో తొలుత సరిహద్దులు,ప్రభుత్వ భూములను సర్వేయర్లు గుర్తిస్తున్నారు. తర్వాత ప్రభుత్వం నిర్ధేశించిన మేరకు సదరు గ్రామాలలోని ప్రైవేటు భూములకు కొలతలు వేస్తారు. భూ వినియోగ మార్పిడి (నాలా) అనుమతుల జారీ ప్రక్రియ ప్రస్తుతం రెవిన్యూ శాఖ ద్వారా జరుగుతోంది. ఆ చట్టాన్ని రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఆ చట్టాన్ని ఉపసంహరిచుకున్న అనంతరం భూ వినియోగ మార్పిడికి అనుమతుల జారీ భాధ్యతను స్థానిక సంస్థలకు అప్పగిస్తారు. అయితే...స్థానిక సంస్థల వద్ద భూములకు సంబంధించిన సమాచారం ఉండదు. నాలా అనుమతుల జారీలో ధరఖాస్తులో పేర్కొన్న భూమి ప్రభుత్వానిదో కాదో ముందుగా పరిశీలిస్తారు. అందుకు అనుగుణంగా ప్రభుత్వ భూముల సమాచారాన్ని అందుబాటులోకి తీసుకువస్తే స్థానిక సంస్థల అధికారుల పని సులువుగా ఉంటుంది. అందుకే రీ సర్వేలో మార్పులు చేశారు. సర్వేయర్లు ఆగస్టు 5 లోగా గ్రామల సరిహద్దులను,ఆగస్టు చివరి నాటికి ప్రభుత్వ భూములను గుర్తిస్తారు.

# తిరుమల సమాచారం

## రికార్డుస్థాయిలో పెరిగిన భక్తులు

### - 29రోజులకు హుండీ కానుకల ఆదాయం రూ.120.83కోట్లు

**తిరుమల,జూలై 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి జూలైనెలలో అనూహ్యంగా రికార్డుస్థాయిలో భక్తుల సంఖ్య పెరిగింది. పెరిగిన భక్తులకు అనుగుణంగా మొక్కుబడులుగా కానుకల రూపంలో హుండీకి సమర్పించిన ఆదాయం కూడా అదేస్థాయిలో రెట్టింపయింది. గత 29రోజులకు గాను 120.83కోట్లు రూపాయలు ఆదాయం రావడం ప్రత్యేకత. సాధారణంగా మే,జూన్, సెప్టెంబర్,అక్టోబర్ నెలల్లో హుండీ ఆదాయం గణనీయంగా నమోదవుతుంది. అలాంటిది ఈ ఏడాది జూలైనెలలో 29రోజులకు 120.83కోట్లు రూపాయలు ఆదాయం లభించడం ప్రత్యేకతే. సహజంగా ప్రతినెలా 110నుండి 120కోట్ల రూపాయల మధ్యనే హుండీ ఆదాయం నమోదైంది. ఈ ఏడాది వరుసగా జనవరిలో 106కోట్లు రూపాయలు,ఫిబ్రవరిలో 100కోట్లు ,మేనెలలో 106.20కోట్లు, జూన్‌లో 119.86కోట్లు రూపాయలు ఆదాయం రాగా జూలైలో ఇప్పటికే 120.83కోట్లు రూపాయలు ఆదాయం రావడం టిటిడి వర్గాలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే 22,21లక్షలమంది భక్తులుపైగా దర్శనం చేసుకున్నారు. భక్తుల సంఖ్యకు తగ్గట్లు కానుకల రూపంలో హుండీకి ఆదాయం లభించింది. జూలై నెలకు సంబంధించి హుండీ ఆదాయం గమనిస్తే 28న 5.44కోట్లు రూపాయలు, 14న 4.72కోట్లు,10, 4.54కోట్లు, 8న 4.33కోట్లు, 7న 4.43కోట్లు, 6న 4.39కోట్లు, 29న 4.89కోట్లు రూపాయలు, 23న 4.55కోట్లు, 22వతేదీ 4.42కోట్ల రూపాయలు ఇలా వరుసగా సరాసరి రోజుకు 4కోట్లరూపాయలు దాటిన రోజులే ఎక్కువ. ఈనెలలో వరుసగా సరాసరి 3.40కోట్ల రూపాయల పైగానే ఆదాయం చేకూరడంతో 29రోజులకు సంబంధించి 120.83కోట్ల రూపాయలు మార్కును అధిగమించింది. ఏకంగా వడ్డీకాసులవెంకన్నకు రానున్న మూడు నాలుగునెలలు కూడా కీలకమే. స్వామివారి హుండీ ఆదాయం మరింత రెట్టింపయ్యే సూచనలు ఉంటుందనేది టిటిడి వర్గాల అభిప్రాయం.

## త్వరలో ప్రీపెయిడ్ టాక్సీ సదుపాయం

### - పాతవాహనాల పర్యావరణ కాలుష్యం నియంత్రించాలి
### - టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,జూలై 30ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్న భక్తులకు సులభంగా రవాణాసౌకర్యం కల్పించేందుకు ప్రీపెయిడ్ టాక్సీ విధానం అమలుచేయాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. ఇందుకు ప్రత్యేక పార్కింగ్ స్థలం గుర్తించి, భక్తుల సౌలభ్యంకోసం కనిష్ట,గరిష్ట రవాణా ఛార్జీలను నిర్ణయించాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. పాతవాహనాల వల్ల ఘాట్‌రోడ్లపై, తిరుమలలో ఏర్పడుతున్న పర్యావరణ కాలుష్యాన్ని నివారించేందుకు ,ట్రాఫిక్ నియమాలను కఠినంగా అమలుచేయడం వంటి అంశాలు చేర్చాలని తెలిపారు. బుధవారం గోకులం విశ్రాంతిమందిరంలో ఘాట్‌రోడ్లలో వాహనాలు,తిరుమలలో ట్రాఫిక్ నియంత్రణ పై పాలసీ డాక్యుమెంట్ తయారుచేయాలని సంబంధిత జిల్లా రవాణ శాఖ,టిటిడి అటవీ,విజిలెన్స్,టిటిడి రవాణా విభాగాల అధికారులతో సమావేశమయ్యారు. తిరుమలలో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తిరుపతి జిల్లా రవాణాధికారి కొర్రపాటి మురళీమోహన్,,టిటిడి రవాణా జిఎం శేషారెడ్డి, డిప్యూటీ సిఎఫ్ ఫణికుమార్‌నాయుడు, విఎస్‌ఒలు ఎస్టీవిరామ్ కుమార్, సురేంద్ర, ఎంవిఐలతో సమీక్షించారు. తిరుమలకు వస్తున్న భక్తులతోబాటు వాహనాలు పెరుగుతున్నాయని, తద్వారా ఏర్పడుతున్న వాతావరణ కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఘాట్‌రోడ్లలో వాహనాలు, తిరుమలలో ట్రాఫిక్ నియంత్రణ చేయాలన్నారు.

## తిరుమలలో హోటళ్ల కోసం పోటీ

### - 5 జనతా క్యాంటీన్‌లకు 304 దరఖాస్తులు

**తిరుమల,జూలై 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో జనతా క్యాంటీన్లు నడిపేందుకు భారీగా హోటల్ వ్యాపారులు ముందుకు వచ్చారు. వివిధ చోట్ల ఐదు జనతాహోటళ్ళ నిర్వహణకు సంబంధించి టిటిడి అధికారులు ఇచ్చిన టెండర్ల మేరకు 304మంది వ్యాపారులు టెండర్ దరఖాస్తులను సమర్పించారు. ఈ దరఖాస్తులను బుధవారం టిటిడి ఎస్టేట్, రెవెన్యూ,పంచాయతి అధికారులు, విజిలెన్స్ పరిశీలించింది. సహజంగా తిరుమలలో హోటళ్ళ వ్యాపారం పూర్తిగా భక్తుల రద్దీపైనే ఆధారపడుతుంది. అలాంటిది ప్రస్తుతం సాంప్రదాయ ఆహారపదార్థాలను తయారుచేసి వడ్డించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆదేశాలు. ఈ నేపధ్యంలో ప్రస్తుతం ఐదు జనతా క్యాంటీన్లకు భారీగా వ్యాపారులు పోటీపడటంతో ఏ మేరకు టెండర్లు దక్కించుకుంటారనేది చూడాలి. ఒక్కో అప్లికేషన్‌కు పదుల సంఖ్యలో పత్రాలను, అనుభవాలను దాఖలు చేశారు. అయితే భక్తులను ధరలతో దోపిడీచేయడకుండా సరసమైన ధరలకు అల్పాహారం, సాంప్రదాయ భోజనం అందించాలని టిటిడి నిబంధనలు. భక్తులకు నాణ్యమైనరుచికరమైన సరసమైన ధరలకు ఆహారాన్ని అందించాలనే ఉద్దేశ్యం టిటి డిది. ముందుగానే అద్దెలు కూడా నిర్ణయించారు. ప్రత్యేక నిబంధనలతో జనతాక్యాంటీన్లను నిర్వహించేందుకు వ్యాపారులకు కట్టబెట్టనుంది.

# మంచి చేయాలనుకుంటే నిందలు మోపుతున్నారు

## - నీతి నిజాయితీలకు కట్టుబడి కంపెనీ పెట్టాలని భావించాన
## - క్వార్ట్జ్ బిజినెస్‌ను వదిలేస్తున్నా.. ఎవరైనా ముందుకు వస్తే తప్పకుండా సహకరిస్తా: ఎంపి వేమిరెడ్డి



**నెల్లూరు, జూలై 30, ప్రభాతవార్త-వైద్యం :** క్వార్ట్జ్ ఎక్స్‌పోర్ట్స్ విషయంలో తప్పు డు ప్రచా రాలపై నెల్లూరు పార్లమె ంట్ సభ్యులు వేమి రెడ్డి ప్రభా కర్‌రెడ్డి గారు కొట్టి పడేశారు. తాను కూటమి ప్రభుత్వ అనుమతితో, నిజా యతీకి కట్టుబడి కంపెనీ పెట్టాలని భావిం చానని, కానీ రాజకీయాల్లోకి వచ్చి సేవ చేస్తుంటే తప్పుడు ప్రచారాలు, ఆరోపణలు బాధిస్తున్నాయని చెప్పారు. ఇకపై క్వార్ట్జ్ కి తనకు ఎలాంటి సంబంధం లేదని, కంపెనీ పెట్టాలన్న ఆలోచనను విరమించుకుంటున్నట్లు ప్రకటించారు. చట్టబద్ధంగా ఈ ఏడాది కాలంలో నా కంపెనీల ద్వారా 19 వేల టన్నులను ఎక్స్‌పోర్ట్ చేస్తే తాను కోట్లు కొట్టగొట్టానని ఆరోపణలు చేయడం సిగ్గు చేటన్నారు. తన వ్యాపారంలో వస్తున్న టర్నోవర్ ఎంత.. క్వార్ట్జ్ ఎంత అని ప్రశ్నించారు. క్వార్ట్జ్ వ్యవహారంలో తాను కోట్లు కొల్లకొడుతున్నారంటూ చేస్తున్న విమర్శలకు ఆయన కొట్టిపడేశారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జులై 2024 నుంచి జూన్ 2025 మధ్య 96 కంపెనీల ద్వారా చైనాకు చెన్నై పోర్టు ద్వారా 1,60,604 టన్నులు ఎక్స్‌పోర్ట్ అయితే.. తాను ఏర్పాటు చేసిన కంపెనీలు ఫినీ క్వార్ట్జ్, లక్ష్మీ క్వార్ట్జ్ శాండ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల ద్వారా 19,608 వేల టన్నులు ఎక్స్‌పోర్ట్స్ చేసినట్లు వివరించారు. ఈ 19 వేల టన్నులతో తాను సంపాదించింది ఏమిటని ఆయన ప్రశ్నించారు. గతంలో జనవరి 2023 నుంచి జూన్ 2024 మధ్య ఇదే పోర్టు ద్వారా ఎక్స్‌పోర్ట్ చేసింది అక్షరాలా 967186 వేల టన్నులని ఆయన వివరించారు. చెత్తా చెదారాన్నంతా ఎక్స్‌పోర్ట్ చేయడం వల్ల చైనా కంపెనీలు మూత పడే పరిస్థితి దాపురించిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా, అన్ని అనుమతులు తీసుకుని తాను క్వార్ట్జ్ కు సంబంధించి కంపెనీ పెట్టాలని భావించానని, అందుకు అనుగుణంగా 400 కోట్ల వ్యయంతో కంపెనీ ఏర్పాటు చేసేలా చైనాకు ప్రత్యేక బృందాన్ని పంపించామన్నారు. తన కంపెనీల ద్వారా క్వార్ట్జ్‌ను చైనాలో క్రూసిబుల్స్ తయారీలో ఇన్నర్ లేయర్, ఔటర్ లేయర్ కు ఉపయోగకరంగా ఉంటుందా అని టెస్టింగ్ కోసం పంపామన్నారు. అయితే ఈ ఆరోపణలతో ఇక కంపెనీ ఏర్పాటు ప్రయత్నాన్ని విరమించుకుంటున్నట్లు ప్రకటించారు. ఇకపై ఈ విషయంలో తనపై ఆరోపణలు చేస్తే వాళ్ల ఖర్మకు వదిలేస్తున్నానన్నారు. తాను నీతి నిజాయతీలకు కట్టుబడి వ్యాపారాలు చేసే వ్యక్తినని, అందుకే ఆరోపణలను సహించలేనన్నారు. తాను రాజకీయాల్లోకి రాకముందు నుంచే జిల్లాలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని, ఇటీవల తన సొంత నిధులు తెచ్చి దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లు అందించినట్లు చెప్పారు. అలాగే త్వరలో నే విపిఆర్ నేత్ర అనే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, దాని ద్వారా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి కంటి చూపును తెప్పిస్తామని స్పష్టం చేశారు. తాను ఇంత చేస్తున్నా. అనవసర ఆరోపణలు చేయడంపై ఆయన అసహనం వ్యక్తంచేసారు.

## ఆగస్ట్‌లో ఐదురోజులు తిరుపతిలో మద్యపానం నిషేధించండి



### - వరసిద్ధివినాయక మహోత్సవ కమిటీ

**తిరుపతి,జూలై 30ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్య క్షేత్రం,ఆధ్యాత్మికనగరం తిరుపతిలో వినాయక చవితి పర్వదినాన్ని తెలంగాణా హైదరాబాద్ మహానగరం తరహాలో జరుపుకుంటామని, ఈ కారణంగా ఆగస్ట్‌లో 27వతేదీ నుండి 31వరకు ఐదురోజులు మద్యం విక్రయాలను నిషేధించాలని కమిటీ కోరింది. ఈ మేరకు వరసిద్ధివినాయక మహోత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, గుండాల గోపీనాథరెడ్డి, ఆర్‌సి మునికృష్ణ, భాస్కర్‌నాయుడు, ఆకులసతీశ్, నవీన్,పార్థు,రెడ్డిబాబు,ఆనంద్, వాసు ,సుబ్రమణ్యంరెడ్డి,కరాటే శ్రీనివాస్ బుధవారం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్‌ను కలిశారు. వినాయకచవితి పర్వదినాన్ని తిరుపతిలో అత్యంత వేడుకగా జరుపుకోవడం సాంప్రదాయమని,ఈ ఆనవాయితీ మేరకు తిరుపతిలో ప్రశాంత వాతావరణం, భక్తిభావం కల్పించేందుకు మద్యపాన నిషేధం ఐదురోజులు విధించాలని కోరారు. వెయ్యికిపైగా విగ్రహాలు ఏర్పాటు జరుగు తుందని, ఎంతో పవిత్రంగా జరిగే ఈ పండుగను 3లక్షలమంది జరుపుకుంటారన్నారు. ఆగస్ట్ 27వతేదీ వినాయకచవితి పర్వదినం ,ఆ తరరువాత 31వతేదీ వినాయక విగ్రహాల సామూహిక నిమజ్జనాలు జరుగుతాయన్నారు.

## దళిత హాక్కుల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తున్నాం

### :ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహార్



**విజయవాడ, జూలై30, ప్రభాతవార్తప్రతినిధి:** దళితుల హక్కులను కాపాడటమే లక్ష్యంగా ఎస్సీ కమిషన్ పనిచేస్తుందని ఆ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహార్ తెలిపారు. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లో గల ఎస్సీ కమిషన్ ఆఫీస్ లో బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహార్ మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం, కుల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తా మన్నారు. ఈ ఏడాది మొత్తం 135 ఎట్రాసిటీ కేసులు వచ్చాయని, అదేవిధంగా 3 నెలల్లో 78 కేసులు వచ్చాయన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం 13 ఎట్రాసిటీ కేసులు వస్తే అందులో 3 కేసులు మాత్రమే నమోదు చేశారన్నారు. దీన్ని భట్టి చూస్తే అట్రాసిటీ కేసులు వచ్చినా అధికారులు వాటిని నమోదు చేయడం లేదని అని అన్నారు. కొద్దిమంది అధికారులు కేసుల నమోదు చేయడంలో నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారని, ఫిర్యాదు దారుడు పోలీస్ స్టేషన్‌కు వస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం లేదన్నారు. ఇలాంటి పరిస్థితులు మారాలని, అధికారులు బాధ్యతా యుతంగా పనిచేసి బాధలో ఉన్న వాడు తమ దగ్గరకు వస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేసి సవివరమైన రిపోర్టు పంపించాల్సి ఉందన్నారు. కమిషన్ చైర్మన్‌గా విశేషాధికారాలు ఉంటాయని, షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిష్కారంలో రాజీపడేది లేదన్నారు.

## లిక్కర్ కేసులో ప్రభుత్వం, పోలీసులు కట్టుకథలు అల్లుతున్నారు : పేర్నినాని

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** లిక్కర్ కేసులో ప్రభుత్వం, పోలీసులు కట్టుకథలు అల్లుతున్నారని మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. లిక్కర్ కేసులో జగన్‌పై విష ప్రచారం చేయడమే లక్ష్యంగా సిఎం చంద్రబాబు ఆలోచన చేస్తున్నారని తెలిపారు. తెలంగాణలో రూ.11 కోట్లు లిక్కర్ కేసుకు అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. రాజ్ కేసిరెడ్డి మాస్టర్ మైండ్ అని చెబుతూనే అట్టపెట్టెల్లో రూ.11 కోట్లు దాచాడని చెబుతున్నారని, మాస్టర్ మైండ్ అలా చేస్తారా అని అన్నారు. జగన్ పర్యటన నేపథ్యంలో నెల్లూరులో వైసిపి కార్యకర్తలందరికీ నోటీసులు ఇస్తున్నారని వివరించారు.

## రాయలసీమ అభివృద్ధికి బిజెపి కృషి చేస్తోంది

### :బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్



పార్టీ శ్రేణుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్

**అనంతపురం, జులై 30 ప్రభాతవార్త బ్యూరో** రాయలసీమ అభివృద్ధికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కృషి చేస్తోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ.. రాయలసీమ సమస్యలపై 2007లో చేసిన తీర్మాణాన్ని అమలు చేసి ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేసేలా కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. జిల్లాలో హార్టికల్చర్ హబ్‌తోపాటు పారిశ్రామికంగా అభివృద్ధి చేసే దిశగా బిజెపి కృషి చేస్తుందని పేర్కొన్నారు. హార్టికల్చర్ హబ్ అభివృద్ధిలో భాగంగా దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా కిసాన్ రైలును అనంతపురం నుంచి ప్రారంభించారని గుర్తు చేశారు. అనంతపురంలో మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ రావడం శుభ పరిణామం అని, వ్యవసాయ ఆధారిత పరిశ్రమతోపాటు టమోటా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కూడా త్వరలో రాయలసీమకు రాబోతోందని ఆయన పేర్కొన్నారు. పాడి పరిశ్రమలు కొంత మంది శాసిస్తుండటం వల్లే పాడి రైతులకు మంచి రేటు రావడం లేదని ఆయన అభిప్రాయ పడ్డారు. మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకై రుణాలను అందించేందుకు కమిటీలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

జిల్లాలో పెనుకొండ, కళ్యాణదుర్గంతోపాటు అనేక చారిత్రాత్మక కోటలు, దేవాలయాలు ఉన్నాయని, వాటిని అభివృద్ధి చేసి జిల్లా సాంస్కృతిక వైభవాన్నిప్రపంచానికి చాటి చెప్పే దిశగా కేంద్రంతో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజల ఆలోచన విధానాలను తెలుసుకుంటున్నామని వారి ఆలోచన విధానాలకు అనుగుణంగా పథకాలను తీసుకురానున్నామన్నారు. కేంద్రంలో ఎన్డీయే అధికారంలో వచ్చిన తర్వాత అనేక ప్రజా సంక్షేమ పథకాలు అమల్లోకి వచ్చాయని, ప్రతి ఇంటి తలుపు తట్టి కేంద్రం అందించిన పథకాలను, అభివృద్ధిని వివరిస్తామని పేర్కొన్నారు.

## ఇస్రోకు అభినందనలు

### మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** బహుళ ప్రయోజనకరమైన నైసార్ ఉపగ్రహాన్ని విజయవంతంగా అంతరిక్ష కక్ష్యలోనికి ప్రవేశపెట్టిన ఇస్రో బృందానికి వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందనలు తెలిపారు..అమెరికా అంతరిక్ష సంస్థ ఖినాసాఖితో కలిసి రూ.11,000 కోట్లకు పైగా వ్యయంతో ఖినైసార్ఖి ఉపగ్రహాన్ని నిర్మించి ఇస్రో తమ దేశీయ జిఎస్ఎ ల్వీఎఫ్ 16 రాకెట్ ద్వారా బుధవారంనాడు సూర్య అనువర్తన కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఈ విజయంతో అంతరిక్ష రంగంలో భారత్ మరో ముందడుగు వేసిందని మంత్రి తెలిపారు. భూమండలాన్ని నిశితంగా పరిశీలించి పలు మార్పుల్ని ముందుగానే అంచనా వేయడానికి ఖినైసార్ఖి ఉపయోగపడుతుందని మంత్రి అన్నారు.

# సింగపూర్ లో కొనసాగుతున్న మంత్రి నారాయణ పర్యటన

## - రేపు సింగపూర్ నుంచి మలేషియాకు మంత్రి - ఆగస్ట్ 1,2 తేదీల్లో పుత్రజయ,కౌలాలంపూర్

విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి: అమరావతి స్మార్ట్ సిటీ నిర్మాణానికి సంబంధించిన పలు అంశాలను సింగపూర్ పర్యటనలో పురపాలక,పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ.అధ్యయనం చేస్తున్నారు. రాజధానిలో మౌళికవసతుల నిర్మాణం,భవనాలు,భారీ కన్వెన్షన్ సెంటర్ల కు సంబంధించి పలు అంశాలపై సవివరంగా మంత్రి నారాయణ తెలుసుకుంటున్నార ఈ క్రమంలో సింగపూర్ లో మంత్రి పొంగూరు నారాయణ పర్యటన కొనసాగుతుంది...ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి సింగపూర్ పర్యటనకు వెళ్లారు మంత్రి నారాయణ...అయితే సీఎం చంద్రబాబు తన పర్యటన ముగించుకుని తిరిగి ఏపీకి బయలుదేరగా...మంత్రి నారాయణ మాత్రం అమరావతి నిర్మాణానికి సంబంధించిన మరికొన్ని అంశాలపై అధ్యయనం చేసేందుకు సింగపూర్ లోనే ఉన్నారు...బుధవారం సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబుతో కలిసి మంత్రి నారాయణ పలు అంశాలను అధ్యయనం చేసారు..సింగపూర్ లో ఉన్న ఎస్ జె సంస్థ(సుర్బానా జురాంగ్)కార్యాలయాన్ని మంత్రి నారాయణ సందర్శించారు.పట్టణ మౌలిక వసతుల కల్పనకు సంబంధించి డిజైన్ల రూపకల్పనలో ఆరి సంస్థ కు దశాబ్దాల అనుభవం ఉంది...అమరావతిలో అమరావతిలో సూక్ష్మ స్థాయిలో పచ్చదనం అభివృద్ధికి తీసుకోవాల్సి న చర్యలపై ఆరి సంస్థ ప్రతినిధులతో చర్చించారు మంత్రి.అమరావతి మాస్టర్ ప్లాన్ ప్రకారం పచ్చదనం పెంపునకు సంబంధించి గతంలో సింగపూర్ స్థూల ప్రణాళిక ఇచ్చింది..అమరావతి స్మార్ట్ సిటీ నిర్మాణంలో పర్యావరణ పరిరక్షణకు పెద్ద పీట వేస్తూ బ్లూ గ్రీన్ సిటీగా నిర్మిస్తుంది ప్రభుత్వం.....అమరావతిలో పెద్ద ఎత్తున నిర్మిస్తున్న రోడ్లు,భవనాలు,ఎల్పీఎస్ లే అవుట్ లు,పార్కుల్లో గ్రీనరీ ఏ విధంగా ఉండాలనేదానిపై ఎస్ జె సంస్థ ప్రతినిధులు పలు ప్రణాళికలను మంత్రి ముందుంచారు... ఇక బుధవారం మధ్యాహ్నం సింగపూర్ లోని మెరీనా శాండ్స్ బే వద్ద ఉన్న శాండ్స్ ఎక్స్ పో అండ్ కన్వెన్షన్ సెంటర్ ను మంత్రి నారాయణ,సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు పరిశీలించారు.ఈ కన్వెన్షన్ సెంటర్ సింగపూర్ లోనే అతిపెద్దది...సుమారు 45 వేల సీటింగ్ తో పలు మీటింగ్ హాల్స్ ఈ కన్వెన్షన్ సెంటర్ లో ఉన్నాయి.ఇదే కన్వెన్షన్ సెంటర్ లో 11 వేల సీటింగ్ ఉన్న బాల్ రూం ఆగ్నేయాసియాలోనే అతి పెద్దది...కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం, ఉపయోగించిన సాంకేతికత గురించి మంత్రి నారాయణకు సింగపూర్ ప్రతినిధులు వివరించారు...ఇప్పటికే అమరావతిలో నాలుగు కన్వెన్షన్ సెంటర్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది.సింగపూర్ శాండ్స్ ఎక్స్ పో అండ్ కన్వెన్షన్ సెంటర్ నిర్మాణంలో ఉపయోగించిన లేటెస్ట్ టెక్నాలజీని అమరావతిలో పలు నిర్మాణాల్లో ఉపయపడు తుందని మంత్రి నారాయణ భావిస్తున్నారు... గురు,శుక్రవారం కూడా సింగపూర్ లో పలు ప్రాంతాలను సందర్శించనున్నారు మంత్రి నారాయణ.. .ఎల్లుండి సింగపూర్ నుంచి బయలుదేరి మలేషియా కు వెళ్లనున్నారు.. మలేషియా ఆర్థిక రాజధాని పుత్రజయతో పాటు కౌలాలంపూర్ లో పలు ప్రాంతాల్లో అధ్యయనం తర్వాత ఈనెల రెండో తేదీ రాత్రికి ఏపీకి రానున్నారు.

## 'జూనియర్' చిత్రం అద్భుత విజయంతో మొక్కులు తీర్చుకున్నా

### - రెండు వారాల్లో రెండవ చిత్రం వెల్లడిస్తా :సినీనటుడు గాలికిరీటి



**తిరుమల,జూలై 30ప్రభాత వార్తప్రతినిధి:** కర్నాటకలో తన దైవం, నటుడు పునీత్‌రాజ్ కుమార్, తెలుగులో జూనియర్ ఎన్టీఆర్ స్ఫూర్తితో తాను చిత్రసీమకు వచ్చినట్లు సినీ నటుడు గాలి కిరీటి తెలిపారు. వారిచ్చిన స్ఫూర్తితోనే నటుడు అయ్యానని స్పష్టం చేశారు. తాను నటించిన తొలిచిత్రం "జూనియర్"అద్భుత విజయం సాధిస్తే మొక్కులు చెల్లించుకుంటానని తాను ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి మొక్కుకున్నానని, అది నెరవేరడంతో స్వామివారిని దర్శించుకున్నానన్నారు. బుధవారం ఉదయం శ్రీవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే తన రెండవ ప్రాజెక్టు గురించి వెల్లడిస్తానని కిరీటి తెలిపారు. కుటుంబసభ్యులతో కలసి కిరీటి బుధవారం ఉదయం తిరుమలకువచ్చారు. తన కుమారుడు కిరీటి నటుడుగా నటించాలన్న కోరిక నెరవేరిందని గాలి జనార్దన్‌రెడ్డి తెలిపారు. సినిమాను ప్రేక్షకులు ఆదరించడంతో స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు. తాను శ్రీకాళహస్తి వంటి ఆయాలకు రోజూ వచ్చి పూజలు చేస్తుంటామని చెప్పారు.

## పెట్టుబడులు రాబట్టేందుకు సంస్థలకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తే తప్పేంటి : హైకోర్టు

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** పెట్టుబడులు రాబట్టేందుకు సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తే తప్పేంటని ఏపీ హైకోర్టు ప్రశ్నించింది. కంపెనీల రాకతో రాష్ట్రానికి ఎంత ప్రయోజనం కలుగుతుందో చూడాలని సూచించింది. విశాఖలో టీసీఎస్ (గిదిళీ) కు భూ కేటాయింపును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం బుధవారం విచారణ చేపట్టింది. రాష్ట్రాభివృద్ధి ప్రారంభ దశలో ఉందని టీసీఎస్‌ను ఆకర్షించేందుకు నామ మాత్రపు ధరతో ప్రభుత్వం భూమిని కేటాయించి ఉండొచ్చని అభిప్రాయాన్ని తెలిపింది. ఎంత రేటుతో కేటాయిస్తున్నారనేది కాదు, ఆ సంస్థ రాకతో రాష్ట్రానికి ఎంత ప్రయోజనం కలుగుతుందో చూడాలని తెలిపారు. టీసీఎస్ రూ. 1370 కోట్ల పెట్టుబడితో 12వేల ఉద్యోగాలు కల్పిస్తామని చెబుతోందని గుర్తు చేసింది. ఐటీ వృద్ధితో హైదరాబాద్, బెంగళూరు ఎలా ఉన్నాయో చూస్తున్నాం కదా అని హైకోర్టు వ్యాఖ్యానించింది. లీజు పద్ధతిలోనే టాటా కన్సల్టెన్సీ సంస్థకు 21.16 ఎకరాలను భూమిని కేటాయిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) హైకోర్టుకు తెలిపారు. భూమిని విక్రయిస్తున్నా మన్న పిటిషనర్ వాదనలో వాస్తవం లేదన్నారు. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
గురువారం 31, జూలై 2025




# 27 నుంచి వినాయక ఉత్సవాలు

**విశాఖపట్నం ప్రతినిధి, జూలై 30, ప్రభాతవార్త**

ఆశీల మెట్ట విశాఖపట్నంలో వేచేయున్న శ్రీ సంపత్ వినాయక స్వామి వారి వినాయక చతుర్థి మహోత్సవంలు తేదీ 27/08/2025 బుధవారం నుండి 4/09/2025 వరకు నిర్వహించబడునని వ్యవస్థాపక ధర్మకర్తల మండలి సభ్యులు టి.చోలన్, దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి డీ.వి.వి. ప్రసాదరావు తెలిపారు. చవితి రోజున ప్రాతః కాలం ఉదయం గం 3.00 లనుండి పూజా కార్యక్రమంలు ప్రారంభం అవుతాయని అన్నారు. ఈ ఉత్సవాలలో శ్రీ స్వామి వారి ప్రత్యేక అభిషేకంలో పాల్గొను నిమిత్తం తేదీ: 31/07/2025 ఉదయం గం 8.30ని.ల నుండి ఉభయదాతలు వారి గోత్ర నామాలతో పూజలు ముందుగా బుక్ చేసుకొనుటకు అవకాశం కల్పించడమైనదని తెలిపారు. ఈ సేవలో పాల్గొను నిమిత్తము రూ.2500 దేవస్థానం కౌంటర్‌లో చెల్లించి ఆన్లైన్ రసీదు పొందాలని 8వ పేజీలో

# అవును.. ఇది అఫీషియల్ దందా

## జీఎస్టీ దరఖాస్తుదారుల నుంచి దోపిడీ




**అనకాపల్లి, జూలై 30, ప్రభాతవార్త**

అనకాపల్లి వాణిజ్య పన్నుల శాఖ పై సరికొత్త ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదో రకం అధికారిక దందా. జీ ఎస్టీ కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఇపుడు తప్పనిసరిగా మామూళ్లు చెల్లించుకోవాల్సి వస్తుందని వ్యాపారులు వాపోతున్నారు. ఎవరైనా వ్యాపారం ప్రారంభిస్తే వాణిజ్య పన్నుల శాఖ నుంచి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాల్సిందే. సదరు వ్యాపారులు చేసుకున్న దరఖాస్తు వివరాలను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలోకి వెళ్లి పరిశీలించాక అనుమతులు ఇస్తారు. ఇందుకు అనకాపల్లికి చెందిన ఒక అధికారిణి ఫీల్డ్ విజిట్ చేసి 25 నుంచి 50 వేల వరకూ వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అలాగే జీఎస్టీ అత్యవసరమైన వారికి మరింత అదనంగా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే సదరు శాఖ ఉన్నతాధికారులు మాత్రం ఎవరి వద్ద నుంచి ఒక రూపాయి కూడా వసూలు చేయడం లేదని, అంతా పారదర్శకంగా జరుగుతుందని చెబుతున్నారు. కానీ క్షేత్ర స్థాయిలో మాత్రం అఫీషియల్ దందా కొనసాగుతూనే ఉంది. సుమారు ఏడాది కాలంగా నిర్విరామంగా ఈ దందా కొనసాగుతున్నా ఉన్నతాధికారులకు నిజంగా తెలియదా? లేక ఇందులో వీరి హస్తం కూడా ఉందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నెలకు సుమారు 20 నుంచి 30 వరకూ జీఎస్టీ దరఖాస్తులు వస్తుంటాయి. ఈ అక్రమ ఆర్జనపై ఫిర్యాదు చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురు అవుతాయనే భయంతో వ్యాపారులు నోరు విప్పడం లేదు.

### అసిస్టెంట్ కమిషనర్ వివరణ...

వాణిజ్య పన్నుల శాఖ లో జరుగుతున్న ఈ దందా విషయమై అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారావు ను వివరణ కోరగా అవినీతి జరుగుతోందని కానీ జరగలేదు అని కానీ చెప్పకుండా మీడియాతో మాట్లాడే అధికారం నాకు లేదని, ఉన్నతాధికారులను వివరణ అడగండి అని తప్పుంచుకోవడం విశేషం.

# ఆసుపత్రి నిర్వహణలో మరిన్ని మార్పులు తీసుకువస్తా

## స్పీకర్ అయ్యన్నపాత్రుడు




8లో

# ఉద్యానవనాల్లో మెరుగైన సదుపాయాల కల్పనకు చర్యలు

## వియంఆర్‌డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్

**విశాఖపట్నం ప్రతినిధి, జూలై 30, ప్రభాతవార్త**

వియంఆర్‌డిఎకి చెందిన ఉధ్యానవనాల్లో మరింత మెరుగైన సదుపాయాలు కల్పనకి చర్యలు చేపడుతున్నట్లు చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ తెలిపారు. మెట్రోపాలిటన్ కమిషనర్ కెఎస్ విశ్వనాధన్, ఇతర అధికారులతో కలిసి వియంఆర్‌డిఎ పార్క్‌ను ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాకర్స్, సందర్శకులతో కలిసి గుర్తించిన కొన్ని నిర్వహణ పరమైన పనులను, మరమత్తులను 20 రోజుల్లో శతశాతం పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అన్ని ఉద్యానవనాల్లో పనులు పూర్తి చేసి మెరుగైన వసతులు కల్పిస్తామని చెప్పారు. వీఎంఆర్డీఏ పార్క్ గతంలోకంటే ఇప్పుడు నిర్వహణ విషయంలో చాలా మెరుగ్గా ఉందని ఈ సందర్భంగా వాకర్స్ కొనియాడిన తెలిపారు.



### ఆగస్టు 31 నాటికి 50 శాతం

# ఆస్తిపన్ను వసూలే లక్ష్యం

## జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, జూలై 30 ప్రభాతవార్త**

ఆగస్టు 31వ తేదీ నాటికి 50 శాతం ఆస్తి పన్ను వసూలే లక్ష్యంగా రెవిన్యూ అధికారులు పనిచేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో పాల్గొన్న అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి, డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, 8వ పేజీలో

# తస్మాత్ జాగ్రత్త..!

## ఏపీకే ఫైల్ ద్వారా మొబైల్ ఫోన్‌ను హ్యాకింగ్ చేస్తూ చెలరేగిపోతున్న సైబర్ నేరగాళ్లు -విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి

**(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)**

ఏపీకే ఫైల్ ద్వారా మొబైల్ ఫోన్‌ను హ్యాకింగ్ చేస్తూ సైబర్ నేరగాళ్లు చెల్లరేగిపోతున్నారని కావున ఆ తరహా నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విశాఖ నగర్ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి సూచించారు. వాట్సాప్ ద్వారా ఏపీకే ఫైల్ లింక్స్ పై క్లిక్ చేయడం ద్వారా చిక్కులో పడేలా చేస్తున్నారని తెలిపారు. ఈ తరహా లింకులు వచ్చినా, డౌన్లోడ్ చేయడం వలన తెలియకుండానే అఫైల్‌తో పాటు బ్యాక్ గ్రౌండ్‌లో స్పైవేర్ ఫోన్‌లోకి ఎటాక్ అయ్యి ఒక స్పై లా నిరంతరం మన ఫోన్‌లో చేసే కార్యకలాపాలను హ్యాకర్‌కు చేరవేస్తుందన్నారు. అలాగే ఫోన్‌ను మన కంట్రోల్ లేకుండా చేస్తుందన్నారు. వాట్సాప్ హ్యాక్ అయ్యి అందరికి డబ్బులు అడగడం, మన పేరు మీద మనకు తెలియకుండా లోన్స్ తీసుకోవడం జరుగుతుందన్నారు.

### ఏపీకే ఫైల్స్ పట్ల జరభద్రం

వాట్సప్ ద్వారా ఆర్టిఏ చలాన్, పిఎం కిషన్, ఎం.పరివాహన, ఎస్బిఐ రివార్డ్స్, బ్యాంక్, ఆర్టికల్స్ పేరుతో ఏపీకే ఫైల్ వివిధ నెంబర్ నుంచి వాట్సప్ ద్వారా లేదా నార్మల్ మెసేజ్లు ద్వారా లింక్స్ వస్తున్నాయన్నారు. ప్రజలందరూ ఆ తరహా మెసేజ్‌లు సరిచూసుకొని ఏవి క్లిక్ చేయకుండా అవి మీకు తెలిసిన వారి దగ్గర నుంచి వచ్చిన ఒకసారి వారికి ఫోన్ చేసి కన్ఫామ్ చేసుకొని అప్పుడు మీరు ఓపెన్ చేయడం మంచిదని సూచించారు.. ఎందుకనగా తెలిసిన వారి ఫోన్ ని హ్యాక్ చేసి వారి ద్వారానే మీకు పంపించి దాని ద్వారా మీ డబ్బులను గాని మీ ఫోను గాని హ్యాక్ చేయడం జరుగుతుందనీ సిపి తెలిపారు. మొదటిగా మీరు ఏపీకే ఫైల్‌ని క్లిక్ చేసినట్లయితే వెంటనే ఆ ఫైల్‌ని డిలీట్ చేయండనీ సూచించారు. ఒకవేళ ఆ ఫైల్ మీకు కనిపించనట్లయితే సెట్టింగ్స్‌లోకి వెళ్లి అప్లికేషన్స్ అని ఉంటాయనీ, ఆ అప్లికేషన్స్‌లో అన్ని చెక్ చేయగా మీ ఫోన్లో అప్లికేషన్స్ అన్ని కనిపిస్తాయనీ, అందులో మీకు తెలియని 8వ పేజీలో



# పర్యాటకులకు మినరల్ వాటర్ సదుపాయాలు




**విశాఖపట్నం ప్రతినిధి, జూలై 30, ప్రభాతవార్త**

పర్యాటకులకు శుద్ధి చేయబడిన తాగు నీరు సదుపాయన్ని కల్పించే విధంగా చర్యలు చేపట్టినట్లు వీఎంఆర్డీయే చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ తెలిపారు. బుధవారం మినరల్ వాటర్ ప్లాంట్ ను శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ కెఎస్ విశ్వనాథన్ ప్రారంభిం చారు. వీఎంఆర్డీఏకు చెందిన ప్రముఖ పర్యాటక స్థలాలను సందర్శిం చే పర్యాటకులకు శుద్ధి చేయబడిన తాగు నీరు సదుపాయన్ని అందిం చేందుకు ప్రసిద్ధ ఫార్మాస్యూటికల్ కంపెనీ దివీస్ వారి సామాజిక బాధ్యత నిధులు సుమారు 30 లక్షల రూపాయల ఖర్చుతో సబ్ మెరైన్ మ్యూజియం, టీయు-142 యుద్ధ విమాన మ్యూజియంల వద్ద శుద్ధి చేయబడిన తాగు నీరు సదుపాయాల యంత్రాలను వీరు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ విశాఖ కు వచ్చే సందర్శకులు ప్రముఖంగా సందర్శించే పర్యాటక స్థలాల్లో వీఎంఆర్డీయే ద్వారా మౌలిక సదుపాయాలు కల్పనలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమీషనర్ రమేష్, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్ భవానీ శంకర్, కార్యనిర్వాహక ఇంజినీర్లు రామరాజు దుర్గా ప్రసాద్ దివీస్ ప్రతినిధులు కోటేశ్వర రావు, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 27 నుంచి వినాయక ఉత్సవాలు

7వ తరువాయి ..

కోరారు. ఈ సేవలలో పాల్గొను ఉభయ దాతలకు అభిషేకం అనంతరం శ్రీ స్వామి వారి తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాలు (పంచె, కండువా, చీర, జాకెట్) శ్రీ స్వామి వారి అలంకరణ ఫోటో, తీపి ప్రసాదాలు ఆలయ అర్చకులుచే ఇవ్వబడునని, కావున ఆసక్తి గల ఉభయదాతలు పైన తెలిపిన ఉత్సవ రోజులలో అభిషేకం సేవలో పాల్గొని శ్రీ స్వామి వారి కృపా కటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు.

# ఆసుపత్రి నిర్వహణలో ..

నర్సీపట్నం, జూలై 30, ప్రభాతవార్త

నర్సీపట్నం ప్రభుత్వాసుపత్రికి ఎన్టీపీసీ అందించిన ఆధునిక అంబులెన్స్‌ను మంగళవారం శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, జిల్లా కలెక్టర్ విజయ్‌కృష్ణన్, స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో గతంలో కంటే ఇప్పుడు 80 శాతం మెరుగుదల కనిపిస్తోందని, మిగిలిన 20 శాతం కూడా పూర్తిగా మెరుగుపరిచి ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. క్లీనింగ్ పట్ల తృప్తి లేకపోవడం గమనించామన్నారు. అయితే మిగిలిన అంశాల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. హాస్పిటల్‌కి కావలసిన అవసరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో 16 మంది సెక్యూరిటీ సిబ్బంది ఉన్నా, విధులను సమర్థవంతంగా నిర్వర్తించకపోవడంపై విమర్శలు వస్తున్నాయని, ఈ విషయంలో మార్పు తేవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. వాహనాలు మిస్ కావడమే కొంతవరకు భద్రతా లోపాలకు కారణంగా పేర్కొన్నారు. ఇకపై నిర్వహించే రివ్యూ సమావేశాల్లో ఇలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని సిబ్బందికి స్పష్టం చేశారు. వేడినీటి సౌకర్యం, సెంట్రల్ ఆక్సిజన్ వ్యవస్థ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చికిత్సకు అవసరమైన అత్యాధునిక పరికరాలు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. వీలైనంత త్వరగా వీటిని అందుబాటులోకి తేనున్నామని స్పష్టం చేశారు. సంక్రాంతి నాటికి ఆసుపత్రి భవనాల మరమ్మతులు పూర్తి చేసి, రంగులు వేయాలని అధికారులను ఆదేశించారు. గతంలో మాదిరిగానే ఆసుపత్రికి రాష్ట్రస్థాయి అవార్డులు రావాలంటే వైద్యులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రూ.35 లక్షల వ్యయంతో అందించిన ఆధునిక అంబులెన్స్ సౌకర్యాలు అత్యాధునికంగా ఉండి అత్యవసర వైద్యం కోసం ఉపయోగపడుతుందన్నారు. అంబులెన్స్ అందించిన ఎన్టిపిసి వారికి ధన్యవాదాలు తెలిపారు. హాస్పటల్లో రిపేర్ కు ఇచ్చిన అంబులెన్స్‌ను ఆగస్టు 15 కల్లా ఉపయోగంలోకి తీసుకురావాలని సూపరింటెండెంట్‌కు ఆదేశించారు. "ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు నా వంతుగా అన్ని విధాలుగా కృషి చేస్తాను," అని స్పీకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ హెచ్‌ఆర్ హెడ్ బి.పాత్ర, డీసీహెచ్‌ఓ డాక్టర్ శ్రీనివాస్, డీఎంహెచ్‌ఓ డాక్టర్ జ్యోతి, ఏపీ ఎంఎటిడిసి ఈఈ అచ్చం నాయుడు, సూపరింటెండెంట్ డాక్టర్ సుధా శారద, ఆర్డీవో వీవీ రమణ, మున్సిపల్ కమిషనర్ జంప సురేంద్ర, అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 31 నాటికి 50 శాతం

7వ తరువాయి ..

అన్ని జోన్‌ల రెవెన్యూ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లతో పాటు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వార్డు సచివాలయం అడ్మిన్ కార్యదర్శులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గత సమీక్షలో నిర్దేశించిన ఆస్తి పన్నుల వసూళ్ల యొక్క టార్గెట్ ను ఎంతవరకు పూర్తి చేశారని ఆరా తీశారు. విశాఖ నగర అభివృద్ధి దిశగా జీవీఎంసీ పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న నేపథ్యంలో జీవీఎంసీ ఆర్థిక పరిపుష్టిని మెరుగుపరుచుకోవల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా ఆగస్టు 31వ తేదీ నాటికి 50 శాతం ఆస్తి పన్ను వసూళ్లే లక్ష్యంగా రెవెన్యూ అధికారులు, వార్డు సచివాలయం అడ్మిన్ కార్యదర్శులు పనిచేయాలని ఆదేశించారు. గత వారంతో పోల్చుకుంటే కొన్ని జోన్లలో రెవిన్యూ శాతం పెరిగినప్పటికీ మరికొన్ని జోనల్లో మందకొడిగా వసూలు చేస్తున్నారని తెలిపారు. ప్రతి రెవిన్యూ ఆఫీసర్లు వారి పరిధిలోని డిమాండ్లకు తగిన విధంగా ఆస్తి పన్ను వసూళ్లను పెంచాలన్నారు. జీవీఎంసీ ఆదాయ పరిపుష్టికి రెవిన్యూ అధికారులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులకు డోర్ టు డోర్ సర్వే నిర్వహించి కొత్త, పాత బిల్డింగ్ యొక్క కొలతలు సరి చూడాలని దానితో పాటే తాగునీటి కనెక్షన్ ఉంటే వారి ఆస్తి పన్నుతోపాటు నీటి పన్ను చార్జీలు చెల్లిస్తున్నది లేనిది పరిశీలించాలని, ఈ ప్రక్రియ ఆగస్టు 5వ తేదీ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఆస్తి పన్ను మొండి బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి వసూళ్లకు చర్యలు తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వ సంస్థల ఆస్తిపన్ను యొక్క బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించి రూల్ బుక్ ప్రకారం వసూలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోర్టు కేసులు యొక్క స్టేటస్కో ను స్టడీ చేసి కౌంటర్ ఫైల్ దాఖల చేయాలని అవసరమైతే పైకోర్టుకు వెళ్లాలని ఆదేశించారు. కోర్టులో కేసు ఉందని ఆస్తిపన్ను వసూళ్లకు వెనకాడొద్దని, కోర్టు కేసు యొక్క పూర్వ ఫలాలతోపాటు కోర్టు ఆర్డర్‌లను క్షుణ్ణంగా పరిశీలించాలని తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఆస్తి పన్ను వసూలు కేంద్రాలను పెంచేందుకు ప్రతి వార్డులో ప్రజలకు అందుబాటులో ఉన్న ఒక సచివాలయాన్ని ఎంపిక చేసుకొని అక్కడ అవసరమయ్యే మౌలిక వసతులు కల్పించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఆస్తి పన్నుల యొక్క వసూలు జీవీఎంసీ కమిషనర్ అకౌంట్ పేరున వచ్చేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం ఉన్న బిల్ డెస్క్ ను ప్రమోట్ చేసి అందులో నేరుగా జీవీఎంసీ కమిషనర్ ఎకౌంట్లో ఆస్తిపన్ను జీరో సర్వీస్ చార్జీలతో పన్నులు వసూల్ అయ్యేటట్లు అన్ని చర్యలు చేపట్టాలని జీవీఎంసీ ఐటీ విభాగపు అధికారులను ఆదేశించారు. జీవీఎంసీ పరిధిలో ఉన్న వార్డ్ సచివాలయాలలో కంప్యూటర్లు మరమ్మత్తులకు గురైనందున వాటి మరమ్మత్తులు చేపట్టేందుకు, అవసరమగు స్టేషనరీ కొనుగోలు చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి, ఐటీ విభాగపు కార్యనిర్వహక ఇంజనీరు యు.ఎన్.నర్సింగరావును కమిషనర్ ఆదేశించారు. అనంతరం ఈ సమీక్షలో అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ జీవీఎంసీ ఆర్థిక పరిపుష్టి మెరుగుకు రెవెన్యూ యంత్రాంగం కృషి చేయాలని, ఆ దిశగా నిర్దేశించిన ఆస్తిపన్ను వసూళ్ల టార్గెట్‌ను పూర్తి చేసేందుకు రెవెన్యూ అధికారులు, ఇన్స్పెక్టర్లు, వార్డ్ అడ్మిన్ కార్యదర్శులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని సూచించారు.

# గత వైసీపీ ప్రభుత్వ పాలన నయవంచనకు ఉదాహరణ

## ఆచరణ కానీ హామీలతో ఐదేళ్ళు మోసం చేశారు -వైసీపీ నయవంచనకు నిలువెత్తు సాక్ష్యం.. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ ఆక్షేపణ

విశాఖపట్నం, జూలై 30, ప్రభాతవార్త



గత వైసీపీ ప్రభుత్వ పాలన నయవంచనకు ఉదాహరణ అని, ఆచరణ కానీ హామీలతో ఐదేళ్ళ మెఆసం చేశారని, వారి నయవంచనకు నిలువెత్తు సాక్ష్యం అని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ ఆక్షేపించారు. బుధవారం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమ్మఒడి ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి ఇస్తామన్నారు అని తెలిపారు. అన్నా క్యాంటీన్లు మూయించారు అది నయవంచన కాదా అని ప్రశ్నించారు. ఎస్ సి ఎస్టీ అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేషన్ పెట్టి నిధులు విడుదల చేయక మెఆసం చేశారని అన్నారు. నాసిరకం మందు విక్రయించి కొన్ని వేల కుటుంబాలు వీధిన పడేలా చేశారన్నారు. ఈఅంశాన్ని ప్రజలు గమనించారన్నారు. కొన్ని లక్షల మంది కిడ్నీ వ్యాధులకు గురైమంచాన పడ్డారు అని వివరించారు. 3వేల ఐదు వంద కోట్ల మద్యం కుంభకోణంలో 11కోట్ల హవాలో డబ్బు బయటపడిరదన్నారు. వైసీపీ నాయకులు సీఎం చంద్రబాబు పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మీకు త్వరలో ఉంటుందని హెచ్చరించారు. గతంలో మీరు చేసిన పాపాలు మా పార్టీ మర్చిపోలేదు....తగిన గుణపాఠం చెపుతాం అని హెచ్చరించారు. ఒక చిన్న చోట నాయకుని దగ్గరే పదకొండు కోట్లు దొరికాయి అంటే...మరిపెద్ద పెద్ద నాయకులు ఎన్ని వేల కోట్లు వెనకేసుకున్నారో.. వైసీపీ పార్టీ ప్రజలను మెఆసం చేసి కోట్ల రూపాయలు కొల్లగొట్టిందని తెలిపారు. మాలో అవినీతి తప్పులు చేసిన నాయకులు ఉంటే చూపించండి...వారిపై చర్యలు తీసుకోకుంటే అప్పుడు ప్రశ్నించండి అని అన్నారు.

# తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌కు ప్రత్యేక ఆహ్వానం పలికిన ముత్తంశెట్టి

విశాఖపట్నం, జూలై 30, ప్రభాతవార్త

అవంతి విద్యాసంస్థల చైర్మన్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తనయుడైన అవంతి విద్యాసంస్థల వైస్ ప్రెసిడెంట్ వెంకట శివనందీష్ వివాహానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మని కుటుంబ సమేతంగా వైస్‌చైర్మన్ జ్ఞానేశ్వరి, మేనేజింగ్ డైరెక్టర్ ఐ శ్రావణ్‌కుమార్, జనరల్ సెక్రటరీ ముత్తంశెట్టి ప్రియాంక ఆహ్వానం పలుకుతూ వివాహ పత్రికను అందజేశారు.



# ఎన్ఏడి రేపు పవర్ కట్

మాధవధార, జూలై 30, ప్రభాతవార్త

ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో ఎన్ఎస్టిఎల్ సెక్షన్ లో కాకాని నగర్ ఫీడర్, ఎన్ ఏ డి ఫీడర్, మాధవధార ఫీడర్ లో నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం నాడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరా యం ఏర్పడుతుందని ఆపరేషనల్ డివిజన్ జోన్ -2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బికె నాయుడు బుధవారం తెలిపారు. దీంతో సాకేత పురం, రెల్లి వీధి, వినోద్ నగర్, విమాన్ నగర్, కాకాని నగర్, ఎస్ వి కె నగర్, ఎన్ ఏ డి, సాకేత పురం,పంజాబ్ ధాబా,ఐ ఎన్ ఎస్ దేగా, ఆర్ టి ఓ ఆఫీస్ రోడ్డు, ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం నాడు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# 76వ వార్డు సమస్యలు పరిష్కరించాలని జీవీఎంసీ కమిషనర్‌కు వినతి



గాజువాక,జూలై 30,ప్రభాతవార్త:

76వ వార్డులో ఉన్న సమస్యలు పరిష్కరించి వార్డు అభివృద్ధికి కృషి చేయాలని కోరుతు బుధవారం విశాఖ నగర కమిషనర్ కేతన్ ను జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీని వాసరావు కలిసి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో ఉన్న పలు ప్రధాన సమస్యలు గెడ్డలు, కమ్యూనిటీ హాల్, స్మశాన వాటిక ఇలా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేసామని దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారని, పరిస్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు గంధం శ్రీనివాస్ తెలిపారు.

# తొలి దశలోనే గుర్తిస్తే గర్భాశయ క్యాన్సర్‌ను అరికట్టవచ్చు

ఆరిలోవ, జూలై 30, ప్రభాతవార్త




మహిళలకు సోకే క్యాన్సర్‌లో ఐదో స్థానంలో ఉన్న గర్భాశయ క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తిస్తే ఈ వ్యాధిని అరికట్ట వచ్చునని ఆరిలోవ అపోలో క్యాన్సర్ వైద్య నిపుణులు అన్నారు. ఈ మేరకు అపోలో హాస్పిటల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో క్యాన్సర్ నిపుణులు మాట్లాడుతూ.. సైలెంట్ కిల్లర్‌గా చెప్పబడే అండాశయ క్యాన్సర్ 55 నుండి 64 వయసు మధ్యలో మహిళలకు అధికంగా వస్తుందని, 2025 నాటికీ 1.57 మిలియన్ల క్యాన్సర్ కేసులు భారత దేశంలో పెరుగుతున్నట్లు సర్వే చెప్తున్నాయన్నారు. కడుపు ఉబ్బరం, కడుపులో నొప్పి, మలబద్ధకం, జననేంద్రియాల నుంచి రక్తం స్రావణం వంటి లక్షణాలు కనిపిస్తే మహిళలు తక్షణమే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వైద్యులు డాక్టర్ సుమందాస్, డాక్టర్ ఎం పి ఎస్ చంద్ర కళ్యాణ్, డాక్టర్ సౌదామిని, అపోలో సిఓఓ కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

# మెడికవర్‌లో అరుదైన క్యాన్సర్ సర్జరీ విజయవంతం



ఆరిలోవ, జూలై 30, ప్రభాతవార్త

మెడికవర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ వైద్య బృందం అరుదైన క్యాన్సర్ ను విజయవంతంగా పూర్తి చేసింది. 58 ఏళ్ల మహిళకు సోకిన సుడోమైక్సోమా పెరిటోనీయై అనే అరుదైన పొత్తికడుపులో క్యాన్సర్కు సైటోరెడక్టివ్ సర్జరీతో పాటు హైపర్‌థెర్మిక్ ఇంట్రాపెరిటోనియల్ కెమోథెరపీని నిర్వహించారు. రోగికి పొత్తికడుపు ఉబ్బరం, త్వరగా కడుపు నిండినట్లు అనిపించడంతో మెడికవర్‌ను సంప్రదించారు. పరీక్షల్లో పొత్తి కడుపు కుహరంలో శ్లేష్మపు నిక్షేపాలు విస్తృతంగా ఉన్నట్లు వెల్లడైంది. బయాప్సీలో లో-గ్రేడ్ అపెండిసియల్ మ్యూసినస్ నియోప్లాసం ఉన్నట్లు నిర్ధారణ అయింది, ఇది పీఎంపీకి కారణం. కణితులు విస్తృతంగా వ్యాప్తి చెందడం, సంప్రదాయ కీమోథెరపీకి స్పందించకపోవడంతో, వైద్య బృందం గరిష్ట సైటోరెడక్టివ్ సర్జరీ, ఆపై హిపేక్ చేయడానికి నిర్ణయించారు. 12 గంటల పాటు జరిగిన ఈ శస్త్రచికిత్సలో కడుపు, పెద్దప్రేగు, ప్లీహము, అండాశయాలు, పెరిటోనియం భాగాలు మరియు శ్లేష్మ కణితి నిక్షేపాలను తొలగించారు. మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్, లీడ్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డా.కార్తీక్ చంద్ర వల్లం మాట్లాడుతూ ఈ రకమైన శస్త్రచికిత్స సాంకేతికంగా, శారీరకంగా అత్యంత క్లిష్టమైనది. దీనికి గణనీయమైన సమస్యలు వచ్చే అవకాశం ఉందని, మా టీమ్ నిబద్ధత, నిరంతర కృషి, ఆధునిక సాంకేతికతను ఉపయోగించి మేము దీనిని విజయవంతంగా పూర్తి చేయగలిగామన్నారు. ఇది మా రోగులకు అత్యుత్తమ ఫలితాలను అందించాలనే మా నిబద్ధతకు నిదర్శనం" అని పేర్కొన్నారు. శస్త్రచికిత్స సంక్లిష్టత ఉన్నప్పటికీ, రోగి ఎటువంటి సమస్యలు లేకుండా కోలుకున్నారని, కొద్ది రోజుల్లోనే సాధారణ స్థితికి చేరుకొని, ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు.

# ఎన్డీయే పాలనలో యువతకు ఉపాధి అవకాశాలు

గాజువాక,జులై 30,ప్రభాతవార్త



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాల వలన యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు రానున్నాయని జిల్లా బిజెపి అధ్యక్షుడు పరశురామరాజు తెలిపారు. బుధవారం పాత గాజువాక కూడలిలో సీనియర్ భాజపా నేత కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో యువతకు ఉపాధి అవకాశాలే లక్ష్యంగా ఏర్పాటు చేసిన కెఎన్ఆర్ ఎంటర్ ప్రైజెస్ కార్యాలయాన్ని డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ రెడ్డి,సీఐ పార్థసారథితో, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు, రాజాన రామారావులతో కలిసి ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశ్రామికంగా విశాఖ అభివృద్ధి చెందుతున్నప్పటికీ నిరుద్యోగ సమస్య వెంటాడుతున్న నేపథ్యంలో ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలతో పాటు ప్రైవేటు సంస్థలు ఉపాధి కల్పించడానికి ముందుకు వస్తున్నాయని చెప్పారు. కెఎన్ఆర్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా రానున్న ఐదేళ్లలో 50 వేల మందికి ఆయా రంగాలలో ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజకీయాలకు అతీతంగా పాల్గొని కెఎన్ఆర్‌కు అభినందనలు తెలియజేశారు.

# మద్దిగ్రామంలో జనవరిలో అఖిలాంధ్ర సాదు పరిషత్ సంస్థ వార్షికోత్సవ మహా సభలు

పద్మనాభం, జూలై 30,ప్రభాతవర్త



మండలంలో మద్దిగ్రామంలో వచ్చే సంవత్సరం జనవరిలో అఖిలాంధ్ర సాదు పరిషత్ వార్షికోత్సవం, పరిషత్ మహా సభలను గ్రామ నాయకులు, ప్రజల సహకారంతో నిర్వహించనున్నట్లు అఖిలాంధ్ర సాదు పరిషత్ అధ్యక్షులు పరమాత్మ నందగిరి స్వామి చెప్పారు. మద్దిగ్రామంలో లక్ష్మినాయుడు కళ్లాల వద్ద ఉన్న రామకోటి ఆశ్రమంలో బుధవారం ఈ మహా సభల నిర్వాహణపై గ్రామ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఈ సంస్థకి ఎన్నికలు జరగగా తనకు గత సంవత్సరం ఏకగ్రీవంగా అధ్యక్ష పదవినిచ్చారని ఆయన అన్నారు. అయితే ఈ సంస్థ అరవైవ వార్షికోత్సవంతో పాటు సాదు పరిషత్ మహా సభలను తన స్వగ్రామమైన మద్దిగ్రామంలో నిర్వహించడానికి అందురూ సహకరించాలన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి సుమారు 200 మంది పీఠాధిపతులు రానున్నారని ఆయన చెప్పారు. దీనికి నాయకులు స్పందిస్తూ ఈ కార్యక్రమంను నిర్వహించడానికి ముందుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు, నాయకులు నగెరషకుమార్,బి సత్యనారాయణ, కె సత్యనారాయణ,కోటి, సన్నిబాబు, సన్యాసినాయుడు, శివ, పాల్గొన్నారు.

# తస్మాత్ జాగ్రత్త..!

7వ తరువాయి ..

యాప్ ఏదైనా ఉంటే వెంటనే అన్-ఇన్స్టాల్ చేయాలని సూచించారు.. తరువాత మీ ఫోన్ గాని మీ వాట్సప్ గాని హ్యాక్ అయి ఉండి ఉంటే మీ వాట్సాప్ నెంబర్‌ని మీ ఫ్యామిలీ, ఫ్రెండ్స్ ద్వారా రిపోర్ట్ చేయించాలనీ సూచించారు. ఏపీకె ఫైల్ క్లిక్ చేయడం వల్ల మెసేజ్ ఫార్వర్డ్ కానీ కాల్ ఫార్వర్డ్ అయే అవకాసం ఉందన్నారు. అందు వాళ్ళ ఆ ఆప్షన్ ఎనేబుల్ చేయించుకోవాలన్నారు. మీ నెట్వర్క్ కస్టమర్ కేర్‌తో మాట్లాడి మెసేజ్ ఫార్వర్డ్ గాని కాల్ ఫార్వర్డ్‌ను డిసేబుల్ చేయించుకోవాలన్నారు. మీ ఫోన్‌లో ఇంపార్టెంట్ డేటాని మీరు బ్యాకప్ తీసుకొని ఫ్యాక్టరీ రీసెట్ చేయడం వల్ల మీ ఫోన్లో ఉన్న హిడన్ ఆప్స్ అన్ని డిలీట్ అయి కొత్త ఫోన్ లాగా ఉంటుందనీ అందువల్ల ఫ్యాక్టరీ రీసెట్ చేయడం మంచిదని తెలియజేశారు. అలానే మీకు తెలియని నెంబర్స్ నుండి కొరియర్ వచ్చింది క్యాన్సిల్ చేసుకోవాలని లేదా కన్ఫర్మ్ చేయండని లింక్స్ వస్తే వాటిని మీరు సరిచూసుకొని క్లిక్ చేసుకోవాలన్నారు. ఒకవేళ అవి మీకు అనుమానితంగా ఉంటే వెంటనే వాటిని డిలీట్ చేయడం మంచిదనీ సిపి సూచించారు.

# ఏపీలో టాటా ఏఐఏ క్వాలిఫైడ్ ఏజెంట్లు నమోదు

విశాఖపట్నం, జూలై 30, ప్రభాతవార్త

టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కో లిమిటెడ్ 2025 గ్లోబల్ ఎండీఆర్టీ ర్యాంకింగ్ ప్రకారం ఎండీఆర్ టీ టైటిల్ కోసం సంస్థ విశాఖపట్నం నుండి 8 మంది సలహాదారులను నమోదు చేసింది.2025 కోసం ఇటీవల విడుదలైన గ్లోబల్ ఎండీఆర్టీ ర్యాంకింగ్ ప్రకారం, టాటా ఏఐఏ మరోసారి వరుసగా మూడవ సంవత్సరం భారతదేశంలో అత్యధిక సంఖ్యలో ఎండీఆర్టీ అర్హత కలిగిన సలహాదారులను పొందింది. అదే సమయంలో గ్లోబల్ ర్యాంకింగ్‌ను సాధించింది. రికార్డు స్థాయిలో 2,871 ఎండీఆర్టీ క్వాలిఫైయర్లతో, ఈ మైలురాయి మునుపటి సంవత్సరంతో పోలిస్తే 11 శాతం వృద్ధిని ప్రతిబింబిస్తుందని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఇది టాటా ఏఐఏ సలహాదారుల యొక్క పెరుగుతున్న క్యాలిబర్ మరియు అచంచలమైన అంకితభావాన్ని ప్రదర్శిస్తుందన్నారు. టాటా ఏఐఏను నిజంగా వేరుగా ఉంచేది వైవిధ్యం మరియు చేరికకు దాని లోతైన నిబద్ధత అన్నారు. ఆల్-టైమ్ గరిష్ట 1,343 మంది మహిళా ఎండీఆర్టీ సభ్యులతో, టాటా ఏఐఏ మహిళా సభ్యత్వం ద్వారా టాప్ 25 కంపెనీలలో ప్రపంచవ్యాప్తంగా 7 స్థానాన్ని దక్కించుకుందని చెప్పారు.

# అదాని విద్యుత్ స్మార్ట్ మీటర్లు నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలి




పద్మనాభం, జూలై 30, ప్రభాతవార్త

ఆదాని విద్యుత్ స్మార్ట్ మీటర్ల నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం పద్మనాభం గ్రామంలో సి.పి.ఎం.నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సి పి ఎం నాయకులు, ఎస్ అప్పలనాయుడుతో పాటు మరి కొందరు నాయకులు ఆదాని స్మార్ట్ మీటర్లు వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ ఇంటింటికీ ప్రచారం చేసారు. ఈ మీటర్లు వల్ల ప్రతి ఇంటికి వేలాఇ రూపాయలు బారం పడుతుందని,రాత్రికి ఒక రేటు, పగలు ఒక రేటు ఉంటుందని వారు ప్రజలకి అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేసారు.

# దశాబ్ద కాలం నుండి అసంపూర్తిగా ఉన్న భద్రయ్యపేట అంగనవాడీ భవనం

పద్మనాభం, జూలై 30, ప్రభాతవార్త



మండలంలో భద్రయ్య పేట గ్రామంలో అధికారులు, ప్రజాప్రతి నిధులు నిర్లక్ష్యం వల్ల దశాబ్ద కాలం నుండి అంగనవాడి భవనం అసంపూర్తిగా మిగిలిపోయింది. గ్రామ పంచాయతీ పాలకులు, అధికారులు దీనివైపు కన్నెత్తి చూడకపోవడం శోచనీయం. దీంతో ఈభవనం అసంపూర్తిగా నిలిచిపోయింది. భవనం లేక చాలీచాలని ప్రైవేటు భవనంలో అంగనవాడీ పిల్లలు కాలం వెల్లదీస్తున్నారు. మండల అధికారులు కూడా ఈ భవనం మర్చిపోయారని గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైన అధికారులు ,ప్రజాప్రతినిధులు స్పందించి ఈ అంగనవాడీ భవనంను పూర్తి చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ప్రపంచ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం




విశాఖపట్నం, జూలై 30, ప్రభాతవార్త

సొసైటీ ఫర్ ఎడ్యుకేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ డెవలప్మెంట్ బహుళ సంస్థ కన్వర్జెన్స్కు నాయకత్వం వహిస్తుంది. ప్రపంచ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. పిల్లలను రక్షించడానికి ప్రపంచ వ్యక్తుల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పిల్లల రక్షణ , పిల్లల హక్కుల పర్యావరణ వ్యవస్థ నుంచి కీలక భాగస్వాములను ఒకచోట చేర్చింది. బి శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌పిఎఫ్ సి ఐ బి సత్యనాయన స్టేషన్ మేనేజర్ కె నరేంద్ర అసిస్టెంట్ ప్రతినిధులు పాల్గొన్నారు. స్పీడ్ ఎన్‌జీఓ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్లో భాగస్వామి శ్రమ, అక్రమ రవాణ, వివాహం లైంగిక వేధింపుల రూపంలో దోపిడీని ఎదుర్కొంటున్న ఫిలలకు రక్షణ , న్యాయం జరిగేలా అనకాపల్లిలో చురుకుగా పనిచేస్తోంది. అక్రమ రవాణా నెట్వర్క గురించి కమ్యూనిటీలను సున్నితం చేయడం రక్షించబడిన పిల్లలకు సకాలంలో న్యాయం , సమర్థవంతమైన పునరావాసం కల్పించడం కోసం అన్ని ఏజెన్సీల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం అత్యవసరమని ఏకగ్రీవంగా అంగీకరించారు. సీడ్ స్వచ్ఛంధ సంస్థ వి సన్యాసిరాజు మాట్లాడుతూ పిల్లల అక్రమ రవాణాను నిరోధించడంలో ప్రాసిక్యూషన్ కీలకం, అక్రమ రవాణాదారులకు శిక్ష విధించబడినప్పుడు మాత్రమే భయాన్ని కలిగించగలము. జిల్లా యంత్రాంగంలో బలమైన సమన్వయంతో సమయానుకూలమైన ప్రాసిక్యూషన్ పై దృష్టి పెట్టాలి. ఈకార్యక్రమంలో డిసిపియు సిబ్బంది, సీడ్ ఆర్గనైజేషన్ కమ్యూనిటీ సోషల్ వర్కర్స్ రైల్వే స్టాఫ్ , ఆటో డ్రైవర్స్ పలువురున్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

LOST AND FOUND

★ It is for general information that I, Sandhya Ravi d/o late Sri G Venugopal residing in Visakhapatnam declare that the following property documents in the names of my family members and myself have been lost. All efforts to locate the documents have failed and hence I have lodged a complaint with the police through MeeSeva bearing nos MLD01250054-5996, 6001,6005 and 6007 dated 24.7.2025. Hence the use of this/these certificate/certificates of authority by any person will be illegal. The above statement made by me is true and correct to the best of my knowledge and belief. Property owner Document No Godey Ramakrishna 1275/ 1995 Godey Ramakrishna 1521/ 1996 Ravi Godey 1234/ 2000 Godey Ratnakumari 1414/ 1999 Ravi Godey 1233/ 2000 Ravi Godey 4286/ 2008 Sandhya Ravi 2697/ 1988 Sandhya Ravi 2612/2002 Sandhya Ravi 191/ 1996 Sandhya Ravi 119/ 2009. Ravi Godey 1471/ 2000 Sandhya Ravi 455/ 2009. Sandhya Ravi 2768 / 1995 Sandhya Ravi 5213/ 2016. Sandhya Ravi 974/. 2011

(Ro.No.16408)

CHANGE OF NAME

★ I, ALLAM BUTCHALAMMA W/O ALLAM RAJU NAIDU previously called ALLEAM BUTCHALAMMA R/O GUNNEMPUDI, BUTCHIYYAPETA, ANAKAPALLI, now changed my name from ALLEAM BUTCHALAMMA to ALLAM BUTCHALAMMA Henceforth I will be called as ALLAM BUTCHALAMMA for all purposes.

(Ro.No.16458)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

Main tab page 62_Main tab page 62.qxd 7/30/2025 11:42 PM Page 1



# నేడు నిర్వాసితులకు లాటరీ ద్వారా ఇండ్ల స్థలాల కేటాయింపు..

- ఏర్పాట్లు పరిశీలించిన ఆర్డీవో వివి "రమణ"!




నక్కపల్లి, ప్రభాతవార్త

పారిశ్రామిక కారిడార్ నిర్మాణం నిమిత్తం ఏపీఐఐసీ సేకరించిన భూములు కోల్పోయిన నిర్వాసితుల కోసం గురువారం అర్హులైన నిర్వాసితులకు ప్రభుత్వ ఏర్పాటు చేసిన లేఔట్ లో ఇండ్ల స్థలాలు కేటాయింపు కోసం మండలంలోని కాగిత పాటిమీద రహదారి మార్గంలో ఏర్పాటు చేసే సభకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ ఏర్పాట్లను ఆర్డీఒ వివి రమణ పరిశీలించారు. ముందుగా లేఔట్ లో ఇండ్ల స్థలాల కేటాయింపునకు సంబంధించి ఆర్డీవో వివి రమణ, నక్కపల్లి తాసిల్దారు ఆర్. నరసింహామూర్తి, సీఐ కే .కుమార్ స్వామి, ఎల్. రామకృష్ణ లతోపాటు సంబంధిత సర్వే బృందం రెవిన్యూ కార్యదర్శులతో ఏ విధంగా డ్రా నిర్వహించాలి స్థలాలు ఏ విధంగా కేటాయిస్తాం ముందుగా మండలంలోని పెద్ద బోదిగల్లం వద్ద కేటాయించిన లేఔట్ వివరాలను నిర్వాసితులకు ఎలా తెలియచేయాలి అనేది పూర్తిస్థాయిలో వివరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో వివి రమణ మాట్లాడుతూ నక్కపల్లి మండలములో డి.ఎల్.పురం, చందనాడ, వేంపాడు, బుచ్చిరాజుపేట, రాజయ్యపేట గ్రామముల యందు సేకరించిన భూములలో నివాస గృహములు కోల్పోయిన వారికి భూ అదిగ్రహణ చట్టం 2013 లో పేర్కొనిన నిబందనలను అనుసరించి పునరావాసం కల్పించుటకు, కుటుంబ పెద్దలను, మేజర్ కుమారులను అవివాహిత మేజర్ కుమార్తెలను ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకు అర్హులుగా గుర్తించమని, గుర్తించిన 745 లబ్దిదారులను ఈ డ్రా ద్వారా కేటాయించనున్నామని చెప్పారు. అందుకు సంబంధించి లబ్దిదారుల కోసం పూర్తిస్థాయిలో ఏర్పాటు చేశామని ముందుగా లేఔట్ వివరాలను తెలియజేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. సదరు లబ్దిదారులకు భూ అదిగ్రహణ చట్టం 2013ను అనుసరించి పునరాశ్రయం కల్పించే నిమిత్తం నక్కపల్లి మండలం బోదుగల్లం గ్రామం నందు నిర్మించుచున్న ఆర్ అండ్ ఆర్ కాలనీ యందు ఒక్కొక్కరికి 0.05 సెంట్లు విస్తీర్ణముతో కూడిన ప్లాటును కేటాయించేందుకు ఏర్పాటు చేశామని అన్నారు. లబ్దిదారుల సమక్షములో సదరు 745 లబ్దిదారులకు లాటరీ ఎంపిక ద్వారా ప్లాట్లు కేటాయించుటకు గురువారం ఉదయం 10 గంటలకు మండలంలోని కాగిత పాటిమీద కొత్త రోడ్ చివర చర్చి దగ్గర సభ వేదిక ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాసితులు వారి కుటుంబ సభ్యులు జయప్రదం చేయాలని ఆర్డీవో కోరారు. వారితోపాటు ఉప తాసిల్దార్ నారాయణరావు ఆర్ఐ ఉన్నారు. ఈ డ్రా విషయంలో ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిఐలు కే. కుమార్ స్వామి, అప్పన్న, ఎల్. రామకృష్ణ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.

## ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ మోసాలపై ఉక్కుపాదం

- ముగ్గురు నేరస్తులు అరెస్ట్.. రిమాండ్‌కి తరలింపు

విశాఖ క్రైమ్, ప్రభాతవార్త



ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ మోసాలపై విశాఖ నగర సైబర్ క్రైమ్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నప్పటికీ అక్కడక్కడ వారి ఉనికిని చాటుకుంటూనే ఉన్నారు.. దీంతో సైబర్ క్రైమ్ పోలీసులు ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ నేరాలను నియంత్రించడంపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. పోలీస్ కమిషనర్ డాక్టర్. శంఖబ్రత బాగ్చి ఆధ్వర్యంలో ఇప్పటికే సైబర్ నేరాలకు పాల్పడిన 87 మందిని అరెస్ట్ చేయగా తాజాగా మరో ముగ్గురు లోకరపు తిరుపతి, జగరాపు సన్యాసిరావు, లచ్చిరెడ్డి పోలినాయుడు అనే నేరస్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు. సదరు ముద్దాయిలు గతంలో క్రికెట్ బెట్టింగ్ ఆడుతూ డబ్బులు సంపాదించి ఇంకా ఎక్కువ డబ్బులు సంపాదించాలని దుదేశాలతో మొదట లాభాలు చూపించి డబ్బులు పెట్టేవాళ్ళకి మ్యాచ్ వస్తుందనే సమయంలో లైన్ ఆఫ్ చేసి క్రికెట్ బెట్టింగ్ మోసాలకి పాల్పడుతున్నట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది... ఇంకా ఈ కేసులో ప్రధాన ముద్దాయిలు, బెట్టింగ్ ఆడుతు న్నజూదగాల్లను అరెస్ట్ చేయవలసి ఉన్నదనీ సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు.

## నయవంచిన పాలన వైసీపీదే: టిడిపి రాష్ట్ర కార్యదర్శి నజీర్ అహ్మద్

విశాఖపట్నం, జులై 30 ప్రభాతవార్త



గత వైసిపి ప్రభుత్వ పాలన మొత్తం ప్రజలను నయవంచన చేసిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నజీర్ అహ్మద్ తెలిపారు. బుధవారం ఎన్టీఆర్ భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక రాజకీయ పార్టీని పెట్టి దాని ద్వారా అరాచకాలు చేసి ప్రజల వద్ద నుండి దోచుకున్న వ్యక్తి అని ఆయన దుయ్యబట్టారు. వైసీపీ పాలనలో నాలుగున్నర సంవత్సరాలు దాటిన తర్వాత చివరి ఆరు నెలల్లో 250 పెన్షన్లు పెంచి పేదవారిని నయవంచన చేసేందుకు సిద్ధపడ్డారని ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ఆయన తెలిపారు. పేదవారికి అన్నం దొరకకుండా అన్నా క్యాంటీన్లు ఆపేసారని ఆయన చెప్పారు. రాష్ట్రంలో నాసిరకం మద్యాన్ని అమ్మి ప్రజల ప్రాణాలతో మాట్లాడారని తెలిపారు. మద్యం ముడుపుల ద్వారా వచ్చిన సొమ్ము కసిరెడ్డి వద్ద ఉన్నట్లు పురుషోత్తం ఇచ్చిన వాంగ్మూలం బట్టి పక్క రాష్ట్రంలో ఒక గెస్ట్ హౌస్ లో కోట్లాది రూపాయలు పట్టుకున్నారని తెలిపారు. వెనక ఉన్న చోటా మోటా నాయకులు వద్ద ఇన్ని కోట్లు ఉంటే మంత్రులు ఎమ్మెల్యేలు పెద్ద నాయకుల వద్ద మరిన్ని కోట్లు ఉన్నాయి అని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. విశాఖలో కూడా వైసిపి బడా బాబులు ఉన్నారని త్వరలో వారికి కూడా చర్యలు తీసుకుంటారని ఆయన చెప్పారు. వాసుపల్లికి టిడిపి రాజకీయ బిక్ష పెట్టిందని అది మరిచి నోటుకి వచ్చినట్లు మాట్లాడుతున్నారని చెప్పారు. ఉత్తరంలో కేకే రాజు గతంలో చంద్రబాబు లాంటి వ్యక్తినే ఎయిర్పోర్టులో ఆపేందుకు ప్రయత్నం చేశారని ఆయన తెలిపారు.

## తీరప్రాంతంలో మెరైన్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

విశాఖ క్రైమ్, ప్రభాతవార్త



తీరప్రాంతంలో మెరైన్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలనీ జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ అన్నారు.కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ ల జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం కలెక్టరేట్ లో జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుండి వచ్చి సముద్రంలో దిగి వారు లోపలికి వెళ్ళకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. తుఫానులు, అల్పపీడనం సమయాలలో మత్స్యకారులు వేటకు వెళ్లకుండా అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలన్నారు. వేటకు సముద్రం లోకి వెళ్ళేటపుడు ఎక్కడ ఉన్నారో గుర్తించడానికి ట్రాన్స్పాండర్లు వినియోగించే విధంగా అవగాహన కల్పించి లన్నారు. రుషికొండ మెరైన్ పోలీస్ స్టేషన్ కు అప్రోచ్ రోడ్ నిర్మించాలని, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని, టెర్రైన్ వాహనాలు సమకూర్చాలని, కానిస్టేబుల్స్ ను,హోమ్ గార్డ్ల నియామకానికి చర్యలు తీసుకోవాలని సమావేశంలో మెరైన్ పోలీస్ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. జీవీఎంసీ ద్వారా రోడ్ నిర్మాణం, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 5 లక్షలు మంజూరు చేస్తామన్నారు. సిబ్బంది నియామకానికి సిపికి లేఖ వ్రాస్తామని, 2 వాహనాలు ఇస్తామని, మెరైన్ పోలీస్ అధికారులకు కలెక్టర్ తెలిపారు.

## బైక్ దొంగతనం కేసులో నిందితుడికి 14 నెలల జైలు, జరిమానా

విశాఖ క్రైమ్, ప్రభాతవార్త

బైక్‌ను దొంగలించిన ఒక వ్యక్తికి భీమిలి 15వ అదనపు జూనియర్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి స్వాతి భవాని 14 నెలల సాధారణ జైలు శిక్ష తో పాటు రూ.5 వేలు జరిమానా కూడా విధించారు, జరిమానా చెల్లించని యెడల అదనంగా 15 రోజుల జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని కోర్టు ఆదేశించి నట్లు స్థానిక పోలీసులు తెలిపారు కేసు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పెద్దిపాలెం పంచాయతీ పరిధిలో గల పల్లిపేట గ్రామానికి చెందిన పల్లి రామకృష్ణ గారు గిడిజాల ఎలక్ట్రికల్ ఆఫీసులో ఉద్యోగిగా పని చేస్తున్నారు. 2024 సెప్టెంబర్ 13న రాత్రి తన పల్సర్ 150 బైక్ (ఏపీ 31 ఈజే 7114)ను ఆఫీస్ ప్రాంగణంలో పార్క్ చేసి ఉంచగా, నిందితుడు యెర్నింటి కృష్ణబాబు దాన్ని దొంగలించాడు. ఈ విషయమై ఆనందపురం పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్ట్ చేశారు. తదనంతరం విచారణ జరిపి చార్జ్‌షీట్‌ను కోర్టులో దాఖలు చేశారు. కోర్టులో విచారణ అనంతరం నిందితుడిపై భారత న్యాయ విధాన సంహిత (బీఎన్ఎస్) సెక్షన్లు 303(2), 317(2) కింద నేరాన్ని నిర్ధారించింది. సెక్షన్ 317(2) ప్రకారం కోర్టు శిక్ష ఖరారు చేసింది. ఈ కేసును వేగంగా, సమగ్రంగా దర్యాప్తుచేసి న్యాయ ప్రక్రియను పూర్తిచేసిన ఆనందపురం పోలీసుల కృషిని స్థానిక ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఈ మేరకు కేసుకు సంబంధించిన వివరాలను క్రైమ్ ఎస్ఐ ఏ. సత్యరావు వెల్లడించారు.



## మానవ అక్రమ రవాణాపై విద్యార్థులకు అవగాహన సదస్సు

-16వ ఏఎన్ఎం కోర్ట్ న్యాయమూర్తి పి స్వాతి భవాని

విశాఖ క్రైమ్, ప్రభాతవార్త





ప్రపంచ మానవ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా 16వ ఏఎన్ఎం కోర్ట్ న్యాయమూర్తి పి స్వాతి భవాని మధురవాడ చంద్రంపాలెం జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు మానవ అక్రమ రవాణాపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మానవ అక్రమ రవాణా ప్రమాదాలు వాటి నుంచి తమను తాము ఎలా రక్షించుకోవాలీ, అపరిచితులు నుంచి ఎలా జాగ్రత్తగా ఉండాలో అవగాహన కల్పించారు. ఈ సదస్సులో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్.జనార్ధన్ రావు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎన్.సూరిబాబు, అడ్వకేట్ మాధవి, పాఠశాల ఉపాధ్యాయులు, పీఎంపాలెం పోలీసులు పాల్గొన్నారు

## జీవీఎంసీ వాహనాలకు జిపిఎస్ వ్యవస్థను పటిష్ట పరచండి

- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, జూలై 30, ప్రభాతవార్త



జీవీఎంసీ వాహనాలకు జిపిఎస్ వ్యవస్థను పటిష్ట పరిచాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లలో జీవీఎంసీ మెకానికల్ పర్యవేక్షక ఇంజనీరు జి గోవిందరావు, కార్యనిర్వాహక ఇంజనీరు ఎ.రత్నాకర్‌రెడ్డి, మెకానికల్ అడ్వైజర్ ఎం.కె. సాయిబాబు, ఫాస్ట్ ఫార్వర్డ్ టెక్నికల్ టీం వి. సుధీర్, ఎంట్రో ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎం. సురేంద్రలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీ సొంత వాహనాలు, అద్దె వాహనాలు వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత సమయంలో వాహనాలు విధుల్లో ఉండాలని, విధుల్లో ఉన్న వాహనాలు నిలిపివేయడం గాని, దారి మళ్లించడం గాని చేయరాదన్నారు. అధికారులకు కేటాయించిన వాహనాల వివరాలు డిజిటల్ విధంగా చూపించాలని, ఎలాంటి హోదా కలిగిన అధికారులు వాహనాలను వినియోగిస్తున్నారో ట్రాక్ చేయాలని ఆదేశించారు. జీవీఎంసీ వాహనాలకు జిపిఎస్ వ్యవస్థను పటిష్ట పరచడం వలన వాహనాల పనితీరును గమనించవచ్చున్నారు. వాహన డ్రైవర్ల లాగ్ బుక్కు, మెయింటెనెన్స్, మరమ్మతులు, మైలేజీ లను ఎప్పటికప్పుడు డిజిటల్ రూపంలో పొందుపరచాలని ఆదేశించారు. జిపిఎస్ సిస్టం తో ఎప్పటికప్పుడు పరిశీలించాలని తద్వారా ఇంధనం వినియోగం,ప్రయాణ మార్గాలను విశ్లేషించి నిబంధన ప్రకారం నిర్దేశించిన ఆయా మార్గంలో వెళ్తున్నారా లేదా అని పర్యవేక్షించాలన్నారు. పారిశుధ్యం నిర్వహించే వాహనాలకు ప్రత్యేకించి రూట్ మ్యాప్ ను రూపొందించి, వాహనాలు తిరిగే మార్గాలను సక్రమంగా వెళ్తున్నాయా లేదా వ్యక్తిగత ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నారా అని పరిశీలించాలన్నారు. వాహనాలు మరమ్మత్తులు వెంట వెంటనే చేపట్టి వాటిని వినియోగంలోకి తీసుకొని రావాలని ఆదేశించారు. హెచ్‌పిసిఎల్ నుండి ఇంధనం వినియోగాన్ని డిజిటలైజ్ చేసి దానిపై పర్యవేక్షణ చేయాలన్నారు. వాహనాల జిపిఎస్ ట్రాకింగ్ సిస్టంలో సాంకేతిక లోపాల ను పరిష్కరించడానికి ఎగ్జిక్యూటివ్ అథారిటీతో ఎప్పటికప్పుడు చర్చల ఆధారంగా వాహనాల జిపిఎస్ లోపాలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని పర్యవేక్షక ఇంజనీరు గోవిందరావును కమిషనర్ ఆదేశించారు.

## మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినం

జగదాంబ, జులై 30, ప్రభాతవార్త




ఐక్యరాజ్య సమితి ఆదేశం మేరకు ఈ నెల 30ని ప్రపంచ వ్యక్తుల అక్రమ రవాణా వ్యతి రేఖ దినంగా పాటిస్తారని బాల వికాస ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి నరవ ప్రకాశ రావు పేర్కొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బాల వికాస ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సులో ఏయు సెమినార్ హాలులో నిర్వహించారు. విభాగం ఆచార్య ఎస్.హరనాద్ అధ్యకత వహించి సదస్సును ప్రతిబింబించారు. ఆయన మాట్లాడుతూ యువత అప్రమత్తంగా ఉండాలని ఇది అంతర్జాతీయ సమస్య అని అక్రమణకు సంబంధించిన చిన చట్టాలు అమలు చెసి సమస్యను అరికట్టాలన్నారు. బాలవికాస ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి నరవ ప్రకాశ రావు మాట్లాడుతూ ఈ సమస్య సాంగిక దురాచారామన్నారు. ఈ సదస్సులో డాక్టర్ బాబ్జి, మహమ్మద్ హుస్సేన్,చాట్ల బాబురావురెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా చట్ట వ్యతిరేకం

జగదాంబ, జులై 30, ప్రభాతవార్త



ఐక్యరాజ్య సమితి పిలుపు మేరకు ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని బుధవారం ఉదయం జీవీఎంసీ 30వ వార్డులో "సకల్య" స్వచ్ఛంద సేవా సంస్థ సారథ్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ "మానవ అక్రమ రవాణా ఒక వ్యవస్థీకృత నేరం ఈ దోపిడీని అంతం చేయండి" అనే నినాదంతో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఫుట్ పాత్ వ్యాపారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్రబిల్లి ప్రభాకర్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఎర్రబిల్లి ప్రభాకర్ రావు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా దారులు ముఖ్యంగా అమాయకులైన మహిళలను, బాలలను, యువతి యువకులను ఉద్యోగాల పేరుతో దేశ, విదేశాలలో అమ్మి వేయడం, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ర్యాలీని ఉద్దేశించి జిల్లా కోర్టు లీగల్ సర్వీస్ ప్యానల్ అడ్వకేట్ పి.శ్రీలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం ప్రతి సంవత్సరం జూలై 30న జరుపుకుంటారన్నారు. ప్రజలకు అవగాహన కల్పించడానికి జిల్లా లీగల్ సర్వీసెస్ బాధితులకు అండగా స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో పనిచేస్తుందని తెలిపారు. కూటమి నేత మాజీ కార్పొరేటర్ పోలీపిల్లి జ్యోతివరకు తదితరులు అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు

## 1వ తేదీన ఈ దిగువన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎలమంచిలి, జూలై 30, ప్రభాతవార్త

33/11 సబ్ స్టేషన్ పెద్దపల్లి పరిధిలో 11 కె.వి కొక్కిరాపల్లి, పెద్దపల్లి, ఫీడర్ పరిధిలోని (ఆర్ డి ఎస్ ఎస్) పనుల నిమిత్తం ఆగస్టు ఒకటో తారీఖున ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ఈ దిగువన తెలిపిన ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడినని ఈ ఈ రాజశేఖర్ తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిపివేయబడు ప్రాంతాలు కొక్కిరాపల్లి, మగ్రిబంద వ్యవసాయ విద్యుత్ సరఫరా, పెద్దపల్లి, కొక్కిరాపల్లి, గొల్లలపాలెం, మంత్రిపాలెం, వెంకటాపురం, షేక్ కిల్ పాలెం, ప్రాంతాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు.

## జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కరణం ధర్మశ్రీ

ఎలమంచిలి, జూలై 30, ప్రభాతవార్త



వైయస్సార్ పార్టీ కి ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్తగా కరణం ధర్మశ్రీ బాధ్యతలు తీసుకుని నాలుగు మండలాలలో విస్తృతస్థాయి సమావేశాలు విజయవంతంగా పూర్తి చేసి నేడు బుధవారం పార్టీ అధినాయకుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా ఉమ్మడి విశాఖ జిల్లాలో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కూటమి ప్రభుత్వం కుట్రలను, మోసపూరిత విధానాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి, ప్రజల తరఫున గట్టిగా ప్రశ్నించాలని జగన్మోహన్ రెడ్డి నాయకులకు సూచించారు. జగన్మోహన్‌రెడ్డిని కలిసిన వారిలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఉన్నారు.

## ప్రజా అభిప్రాయ సేకరణ రద్దు చేయాలి

: సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు "లోకనాథం"

నక్కపల్లి, ప్రభాతవార్త




బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేయవద్దని, ఆగష్టు ఆరొవ తేదీన నక్కపల్లిలో జరపతలపెట్టిన ప్రజా బిప్రాయ సేకరణ రద్దు చేయాలని కోరుతూ బుధవారం నక్కపల్లి మండలం, రాజయ్య పేట గ్రామంలో మత్స్యకారులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం, సిపిఎం జిల్లా కార్యదర్శి జీ.కోటేశ్వరరావు మాట్లాడుతూ పర్యావరణానికి, ప్రజలు అనారోగ్యాలకు, మత్స్యకారుల జీవనోపాధికి నష్టం కలిగించే బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేయవద్దని, ఆగష్టు ఆరొవ తేదీన నక్కపల్లిలో జరపతలపెట్టిన ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు, మత్స్యకారులు వ్యతిరేకిస్తున్న బల్క్ డ్రగ్స్ పార్క్ ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు,ఈ కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఆరోగ్యాలు, మత్స్యకారుల జీవనోపాధి అన్న లెక్క లేకుండా పారిశ్రామిక వేత్తలు ప్రయోజనాలే ముఖ్యమని భావిస్తూ మత్స్యకారులను తీవ్రంగా దగా చేస్తున్నారని దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్, నాయకులు ఎం.మహేష్ బాబు,జీ.సోమేశ్వరరావు,ఎరిపల్లి నాగేష్,పిక్కి తాతీలు,కోడా కాశీరావు,సి.హెచ్.కాశీ,బి.అప్పలరాజు,నరేష్,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద బోదుగల్లం వద్ద నిర్వాసితులకు ఏర్పాటుచేసిన లేఔట్

నక్కపల్లి, ప్రభాతవార్త




మండలంలోని ఏపీఐఐసీ ద్వారా భూములు కోల్పోయిన రైతులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ద్వారా 745 మంది లబ్ధిదారులకు కేటాయించిన లేఔట్ పూర్తిస్థాయి వివరాలను ఆర్డీవో వివి రమణ చూపిస్తూ స్థానికలు విలేకరులకు వివరించారు. కేటాయించే ఇండ్ల స్థలాల విషయమై తాసిల్దార్ ఆర్. నరసింహామూర్తి పాటు ఉప తాసిల్దార్ నారాయణరావు ,ఆర్ఐ రవికుమార్ లకు పలు సూచనలు చేశారు. ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ప్రధానంగా నిర్వాసితులకు ఎటువంటి అసౌకర్యం జరగకుండా చూసుకోవాలని సూచించారు.

## వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన "వీసం".. శభాష్ రామకృష్ణ అన్న.!

నక్కపల్లి, ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని విజయవాడలోని తాడేపల్లి ప్యాలస్ లో బుధవారం ఉదయం రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ సందర్భంగా రామకృష్ణను చూసిన జగన్మోహన్‌రెడ్డి శభాష్ రామకృష్ణ అన్న అంటూ సంతోషంతో పలకరించారు. పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించిన పార్టీ విషయాలు రామకృష్ణ తో మాట్లాడుతూ భవిష్యత్తులో చేసే కార్యక్రమాలకు పార్టీ అండగా ఉంటదని రామకృష్ణ భుజం తట్టారు. రామకృష్ణ తోపాటు జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఉన్నారు.

## రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి

- శాస్త్రవేత్త నాగేంద్ర ప్రసాద్

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని దేవవరం గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏవో ఉమా ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి కె ఉమా ప్రసాద్ ,శాస్త్రవేత్త నాగేంద్ర ప్రసాద్, ఆత్మ సిబ్బంది అసిస్టెంట్ టెక్నాలజీ మేనేజర్ సత్యవేణి, సర్పంచ్ గొర్ల రాఘవ కుమారి, నరసింహమూర్తి, సత్యనారాయణ, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొని పలు సూచనలు చేశారు.

## ఉపమాక ఆలయంలో ఘనంగా సామూహిక కుంకుమపూజలు

నక్కపల్లి, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామం లో గరుడాద్రి పర్వతం పై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో బుధవారం ఉదయం తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో గోదాదేవి అమ్మవారి సన్నిధిలో సామూహిక కుంకుమపూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం అర్చకులు నిత్య పూజలు యదావిధిగా నిర్వహించారు. అనంతరం నక్కపల్లి గ్రామానికి చెందిన శ్రీవైష్ణవ గోష్ఠి సభ్యుల ద్వారా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మహిళలకు సామూహిక కుంకుమ పూజలకు కావలసిన సామగ్రి, ప్రసాదాలు అందజేశారు. తరువాత గోదాదేవి అమ్మవారి సన్నిధిలో ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వర ప్రసాదాచార్యులు, సిబ్బంది పీసపాటి వేంకట శేషాచార్యులు, భాగవతం గోపాలాచార్యులు మూలవిరాట్ అమ్మవారికి, ఉత్సవమూర్తులకు కుంకుమ పూజలు నిర్వహించగా మహిళలందరిచేత ప్రధాన అర్చకులు వరప్రసాద్ ఆచార్యులు కుంకుమార్చనలు పూర్తి చేయించారు. అనంతరం ప్రసాద నివేదనలు, తీర్ధ గోష్ఠి, ప్రసాద వినియోగం నిర్వహించారు. సామూహిక కుంకుమపూజలు నిమిత్తం పూజలలో పాల్గొన్న మహిళలందరికీ గోదాదేవి అమ్మవారి చిత్రపటాన్ని, పూజా సామాగ్రి ని, ఉచిత ప్రసాదాలను, భక్తులందరికీ మజ్జిగ పంపిణీలను నక్కపల్లి కి చెందిన నున్న సుభాష్ ఆధ్వర్యంలో శ్రీవైష్ణవ గోష్ఠి సభ్యులు అందచేశారు. కార్యక్రమంలో దేవస్థానం ఇనస్పెక్టర్ కూర్మేశ్వరరావు, సిబ్బంది వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం సాధ్యం

**డుంబ్రిగుడరూరల్, జూలై 30, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వంతోనే పేద ప్రజల సం క్షేమం సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు టి. సుబ్బారావు అన్నారు. బుధవారం పోతంగి పంచాయితీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం. భీమరాజు ఆధ్వర్యంలో మండల కేంద్రం లోసుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందించి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి రవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉపాధి సామాజిక తనిఖీ

**- సమన్వయ సమావేశానికి హాజరుకండి.. ఎంపిడిఓ**

**రాజవొమ్మంగి, జూలై 30, ప్రభాతవార్త**

మండలంలో 202425 సం.లో జరిగిన ఉపాధిహామీ సామాజిక తనిఖీల్లో భాగంగా ముందుగా మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం సమన్వయ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశానికి ఎంపిపి, జడ్పీటీసీ, సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యదర్శులు,వెల్ఫేర్ అసిస్టెంట్స్ హాజరు కావాలని ఎంపిడిఓ తెలియజేస్తున్నారు.

## అమినాబాద్‌లో పోలీసు పల్లెనిద్ర

**రాజవొమ్మంగి, జూలై 30, ప్రభాతవార్త**



అమినాబాద్ గ్రామంలో జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు ఆధ్వర్యంలో పోలీసు పల్లెనిద్ర కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ చిన్నబాబు పలు చట్టాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఉద్యోగాల పేరుతో జరుగుతున్న మోసాలు, మోసపూరిత ఉద్యోగ ప్రకటనల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. అలాగే బాల్య వివాహాల వల్ల పిల్లల జీవితాలు ఎలా దెబ్బతింటాయో వివరించి, అటువంటి వివాహాలను నిరోధించాల్సి న అవసరాన్ని స్పష్టంగా వివరించారు. పొలాలలో అక్రమంగా విద్యుత్ తీగలు ఏర్పాటు చేయడం వల్ల జరిగే ప్రమాదాలను వివరించారు. వాహనాలను నడిపేటప్పుడు, హెల్మెట్ వాడకం, మద్యం సేవించి వాహనం నడపడంతో వచ్చే నష్టాలను తెలిపారు. శక్తి యాప్ ఉపయోగంపై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల తయారీ, నిల్వ, రవాణా లేదా వినియోగం వంటి కార్యకలాపాలలో పాల్గొనడం వల్ల తీవ్రమైన శిక్షలు ఉంటాయన్నారు. ఇటువంటి నేరాలకు దూరంగా ఉండాలన్నారు. చట్టాన్ని గౌరవించాలని ఎస్. ఐ సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్. ఐ చిన్నబాబు, హెడ్ కానిస్టేబుల్ లు గోవిందరాజులు, విజయ్ కుమార్, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, ఏ.పి.ఎస్.పి సిబ్బంది పాల్గొన్నారు.

## 1న టిడిపి మండల టిడిపి కమిటీ ఎన్నికలు

**రాజవొమ్మంగి, జూలై 30, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి మండల టిడిపి కమిటీ ఎన్నికలు ఆగస్టు ఒకటో తేదీన మధ్యాహ్నం జరుగుతుందని మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు,, కార్యకర్తలు, గ్రామ కమిటీల అధ్యక్షులు, గ్రామ కమిటీల ప్రధాన కార్యదర్శులు, బూత్ ఇన్ చార్జులు, యూనిట్ ఇన్ చార్జులు, క్లస్టర్ ఇన్ ఛార్జులు, అభిమానులు అందరూ తప్పకుండా హాజరు కావాలని పెద్దిరాజు కోరుతున్నారు.

## శ్రీ శ్రీ శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి"వెండి పళ్ళెం" వితరణ

**పాడేరు, జూలై 30, ప్రభాతవార్త**



వాసవి హార్డ్వేర్ అధినేత సత్యవరపు రామచంద్రరావు సునీత దంపతులు రాజరాజేశ్వరి అమ్మవారికి" వెండి పళ్ళెం" సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రామం పంతులు, ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం వైదేహి దంపతులు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు కొట్టగుల్లి రమాదేవి, కొట్టగుల్లి రామారావు, భాగ్యలక్ష్మీ దంపతులు, కొమ్మోజి వెంకటరమణ, సిద్ధనాతి కొండలరావు, వంటినిభ రాజుబాబు, ప్రభాకర్, క్రాంతి కుమార్, బుజ్జి, గీతరాయి, జ్యోతి, రామకృష్ణ, మూర్తి, శివ తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ఏయంసి నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**పాడేరు,జూలై 30, ప్రభాతవార్త**



పాడేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్,డైరెక్టర్లుగా స్థానిక వ్యవసాయ మార్కెట్ శాఖ కార్యాలయంలో బుదవారం ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నూతన మార్కెట్ కమిటీతో పాడేరు వ్యవసాయ మార్కెట్ శాఖ కార్యదర్శి కృష్ణ మోహన్ ప్రమాణ స్వీకారం చేయించారు. పాడేరు మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్‌గా బచ్చల మంగతల్లి,వైస్ ఛైర్పర్సన్ గా గబ్బాడి శాంతకుమారి, డైరెక్టర్లుగా అల్లాడి సుబ్బలక్ష్మీ,బేరా కోటేశ్వరరావు, రొబ్బి రాము, బూరెడ్డి నాగేశ్వరరావు, డాగరి సుమతీ, కీముడు సింహాచలం,పాలికి ర్నాబాబు,పాంగి శివాజీ, న్నరసాల పేరంటాలు,రిగం చిలకమ్మ,సమరెడ్డి నాగబ్బాయి,యెట్టుల అప్పారావు, జ్యోతి కిరణ్ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన,బిజెపి పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేవళ్లలో ఉచిత మెగా వైద్య శిబిరం

**- 320 మంది రోగులకు ఉచిత పరీక్షలు, మందులు అందజేత**

**కొయ్యూరు జూలై 30 ప్రభాతవార్త**




రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి, సిబ్బంది సహకారంతో మండలంలోని రేవళ్లలో బుధవారం విశాఖపట్నం ముప్వ చిన్న బాపిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. రేవళ్ల, నిమ్మలపాలెం, శాంతి నగరం, ఆర్ కంతారం, బూరుగుపాలెం తదితర చుట్టుపక్కల గ్రామాలలో ఇటీవల వైరల్ జ్వరాలు, మలేరియా, టైఫాయిడ్, కీళ్ల నొప్పులు తదితర వ్యాధులు అధికమైనట్టు ట్రస్ట్ దృష్టికి రావడంతో, వారు రాజేంద్రపాలెం వైద్యాధికారి డా. హేమంత్ కుమార్, సి హెచ్ ఓ ప్రశాంత్ కుమార్ తదితర సిబ్బంది సహకారంతో సర్పంచ్ జనుమూరి వెంకటలక్ష్మి, ఇతర గ్రామపెద్దల సమక్షంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి సుమారు 320 మంది రోగులు వచ్చి వైద్య సేవలు పొందారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నంట్రస్ట్ ప్రతినిధి శశి, స్థానిక ప్రతినిధి నౌండ్రు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వల్లాయి గ్రామంలో వైసిపి గ్రామకమిటీ ఏర్పాటు

**పాడేరు, జూలై 30, ప్రభాతవార్త**



పాడేరు మండలం బడిమెల పంచాయతీ వల్లాయి గ్రామంలో వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు పాడేరు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ మరియు గ్రామ కమిటీల ఏర్పాటు కార్యక్రమాలు బుదవారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు వారు చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాడేరు మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు, సర్పంచుల పోరం మండల ఉపాధ్యక్షులు సర్పంచ్ వనుగు బసవన్నదొర , స్తానిక సర్పంచ్ సోమెల లక్ష్మణరావు,కించూరు సర్పంచ్ వంతాల రాంబాబు,బాలరాజు,రాజేష్ అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బంది ఏర్పాట్లు

**: జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్**

**పాడేరు, జూలై 30, ప్రభాతవార్త**



ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లను చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమావేశంలో మాట్లాడారు.గత ఏడాది నిర్వహించిన మాదిరిగా స్థానిక తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల మైదానంలో నిర్వహించాలని చెప్పారు. స్వాతంత్ర సమర యోధుల కుటుంబాలను వేడుకలకు ఆహ్వానించి సత్కరించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవంతంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను నిర్వహించాలని చెప్పారు. అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా చేయాలని ట్రాన్స్కో అధికారులకు సూచించారు. వేడుకలకు హాజరయ్యే అధికారులకు, అతిథులకు, విద్యార్థులకు తాగు నీటి సౌకర్యం కల్పించాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై స్టాల్సు ఏర్పాటు చేయాలని చెప్పారు. శకటాల ప్రదర్శన చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న మూడు ఐటిడి ఏ నుండి మూడు స్టాల్సు ఏర్పాటు చేయాలన్నారు. పోలీసు, ఐసిడి ఏస్, సెరికల్చర్, అటవీశాఖ, జిల్లా సర్వజన ఆసుపత్రి, దివ్యాంగుల సంక్షేమ శాఖలు సంయుక్తంగా స్టాల్సు ఏర్పాటు చేయాలని స్పష్టం చేసారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, జిల్లా పంచాయతీ అధికారి, అటవీ శాఖ, పర్యాటక శాఖ, జిసిసి మరియు పౌర సరఫరాలశాఖ,డ్వామా ఎన్ఎంఐ,గృహ నిర్మాణశాఖ ఎపి ఇపిడిసిఎల్, ఆర్‌టిఓ, అన్ని ఇంజనీరింగ్ విభాగాలు,వ్యవసాయానుబంధశాఖలు సంయుక్తంగా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై శకటాల ప్రదర్శన చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటిడి ఏ ఇంచార్జి పిఓ,జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, డిఆర్ఓ కె. పద్మలత, పోలీస్ అధికారి ఎస్.ఎల్. నారాయణ రెడ్డి, డిఇఓపి. బ్రహ్మాజీరావు, డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్.కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. టి.విశ్వేశ్వరరావునాయుడు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్. నంద్,సూపరిండెంట్ డా. విశ్వమిత్ర, ద్వమా పిడి డా. విద్యాసాగర్,డిఆర్‌డిఏ పిడి వి.మురళి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం

**- టిడిపి అరకు నియోజకవర్గం ఇన్చార్జి, ఏపిఎస్ఆర్టిసి విజయనగరం జోన్ ఛైర్మన్ సియ్యారి దొన్నుదొర**

**అరకులోయ, జూలై 30, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తుందని, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ ఛైర్మన్ సియ్యారిదొన్నుదొర పేర్కొన్నారు. అరకులోయ మండలం చొంపి పంచాయతీ చొంపి గ్రామం పంచాయితీ..సుపరిపాలలో తొలి అడుగు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సియ్యారి దొన్ను దొర ముఖ్య అతిథిగా హాజరై ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏడాదిన్నర కాలం లో ప్రజలకు చేసిన మంచి ని వివరించారు. తల్లికి వందనం, సామాజిక పింఛన్ ఏయే కుటుంబానికి అందుతున్నాయన్న విషయం పై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో అందించిన కరపత్రాలను ప్రజలకు అందించి, ఆ కుటుంబానికి మేలు జరిగిందని విషయం పై వివరించారు. ఈ సందర్భంగా దొన్ను దొర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తుందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నడుస్తుందని చెప్పారు. ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా పాలన సాగిస్తుందని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి గా కూటమి ప్రభుత్వం నిలుస్తుందన్నారు. రైతుల పక్షాన నిలబడాలనే ఉద్దేశంతో ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు రెండో తేదీన అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు విడుదల చేయబోతున్నట్లు తెలిపారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళకు ఉచిత బస్సు సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యా వ్యవస్థ లో నారా లోకేష్ విప్లమాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. ప్రభుత్వంపై బురద జల్లడం తప్ప ప్రజా సమస్యల పరిష్కారం కోసం గానీ ప్రజలు తరపున పోరాటం చేయడం గాని ప్రతిపక్షాలకు చేతకాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు జీర్ణాయన గుండు, ప్రధాన కార్యదర్శి పొట్టంగి అప్పారావు, సాగర్ జానీ రాము, పెట్టెలి భీమన్న, సాగర జానీ సుంకర, టిడిపి సీనియర్ నాయకుడు కొర్ర పరశురాం. కోఆర్డినేటర్ పెట్టెలి బాలు, వంతల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదికర్మయోగి గ్రామ విజన్ మ్యాప్ సిద్ధం చేయండి

**- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్**

**పాడేరు, జూలై 30, ప్రభాతవార్త**



గిరిజనాభివృద్ధికి కేంద్ర గిరిజన వ్యవహారల మంత్రిత్వ శాఖ ఆది కర్మయోగి రెస్పాన్సివ్ గవర్నెన్స్ నేషనల్ మిషన్ దేశవ్యాప్తంగా అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదికర్మ యోగా కార్యక్రమం అమలుపై జిల్లా అధికారులకు వివరించారు. ఆదికర్మయోగి గ్రామ విజన్ మ్యాప్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు 20 లక్షల మంది గిరిజనయువతకు ఆదికర్మయోగి సేవాదాతలుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. భారత్ 2047 దృష్టితో ఈ మిషన్ గిరిజన గ్రామాల అభివృద్ధి కోసం గ్రామ స్థాయిలో నాయకత్వం, పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలను బలోపేతం చేయడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రభుత్వ సేవలు చివరి మైలుకి చేరే విధంగా సదుపాయాలను బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 4వ తేదీ నుండి ఆదికర్మయోగి కార్యక్రమం అమలుపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. మండల స్థాయి, గ్రామ స్థాయిలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రణాళికలు తయారు చేయాలని పేర్కొన్నారు. విద్య, ఆరోగ్యం, తాగునీరు, జీవనోపాధి, అటవీ ఉత్పత్తుల వ్యాపారం వంటి అంశాలపై అభివృద్ధి చేయడమే లక్ష్యమని చెప్పారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదికర్మయోగి కార్యక్రమం అమలుకు మాస్టర్ ట్రైనర్లకు శిక్షణఅందించారన్నారు. మాస్టర్ ట్రైనర్లు జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తారని చెప్పారు. అనంతరం జిల్లా సమగ్ర అభివృద్ధి ఆదికర్మయోగి అమలుకు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో ఐటిడి ఏ ఇంచార్జి పి ఓ, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, డి ఆర్ ఓ కె. పద్మలత, జిల్లా మాస్టర్ ట్రైనర్లు వి.నాగ శిరీషా, డి. శారదా దేవి, జె. అచ్యుత్ కిరణ్, ఆర్. రామమ్, పి. చంద్ర కిరణ్, డి. ధృవకుమార్, బి. బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పెద్దొడ్డుగల్లు భూములను పరిశీలించిన ఆర్డీవో "వివి రమణ"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని పెద్దదొడ్డుగల్లు కు చెందిన సర్వే నెంబరు ఒకటి భూమిని నర్సీపట్నం ఆర్డిఓ వివి రమణ ఫారెస్ట్ అధికారులతో కలిసి మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ఆ భూములకు సంబంధించిన మ్యాప్ లను సర్వేర్ సత్తిబాబు ఆర్డీవో తోపాటు ఫారెస్ట్ అధికారులకు పూర్తిస్థాయి హద్దులతో కలిపి చూపించారు. పెద్దొడ్డి గళ్ళు సర్వే నెంబర్ 1 సుమారు 300 ఎకరాల పైబడి ఉన్న భూమి విషయమై వివాదంలో ఉన్న విషయం తెలిసినదే .!ఈ మేరకు రెవెన్యూ పారెస్ అధికారులు కలిసి పరిశీలించడంతో చర్చనీయాంశం అయింది.! వారితోపాటు తాసిల్దార్ ఆర్ నరసింహమూర్తి, జిల్లాకు చెందిన ఫారెస్ట్ అధికారులు ఉన్నారు.

## పలు గ్రామాల్లో శానిటేషన్ పనులను పర్యవేక్షించిన ఎండిఓ దెందుకూరి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని పెద్ద తీన్మార్లతో పాటు జానకయ్య పేట, గ్రామాల సచివాలయం పరిధిలో పలు వార్డుల్లో బుధవారం ఉదయం జరుగుతున్న శానిటేషన్ పనులను ఎండిఓ దెందుకూరు సీతారామరాజు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తడి చెత్త పొడి చెత్త సేకరించే విషయంలో పలు సూచనలు చేశారు. చెత్త సంపద కేంద్రాల నిర్వహణపై కార్యదర్శులతో మాట్లాడారు. పలుబావుల్లోని ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయించారు. గ్రామాల్లో ఎక్కడ కూడా చెత్త ఉండకుండా చూసుకోవాలని కార్యదర్శితో పాటు సచివాలయం సిబ్బందికి తెలియచేశారు. ముందుగా గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఆయన పరిశీలించారు.కూలీలకు సంబంధించిన జాబ్ కార్డు వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ మైలపల్లి శ్రీనివాసరావు సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## జిల్లా వ్యాప్తంగా బీజేపీ బలోపేతం చెయడానికి కృషిచేయాలి

**- బీజేపీ అల్లూరి జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతకుమారి పిలుపు**

**పాడేరు,జూలై 30, ప్రభాతవార్త**




అల్లూరి జిల్లాలో నూతన జిల్లా కమిటి జిల్లా వ్యాప్తంగా బీజేపీ బలోపేతం చేయడానికి కృషి చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి బీజేపీ అల్లూరి జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతకుమారి పిలుపునిచ్చారు. బుధవారం పాడేరులో బీజేపీ జిల్లా నూతన పదాతికారుల సమావేశం పాడేరు శ్రీ మోదకొండమ్మ గుడి వెనుక మీటింగ్ హాల్‌లో బీజేపీ పదాతి కారుల సమావేశం బుదవారం నిర్వహించారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఇంచార్జి పుట్టా గంగయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బీజేపీ సిద్ధాంతం బీజేపీ నూతన కమిటీ తెలుసుకోవాలి అని అన్నారు,బీజేపీ పంచ సూత్రాలు లో విలువలు తో కూడిన రాజాకీయాలు తో దేశ రక్షణ, దేశభక్తిని చాటాలని అయన కోరారు, దేశంలోనే కాకుండా ప్రపంచంలో నంబర్ వన్‌గా లీడర్‌గా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రజాదరణ కలిగిన ఒక బలమైన నాయకుడుగా నరేంద్రమోదీ ఉన్నారని దేశం మొత్తం నేడు బీజేపీ వైపు చూస్తున్నారు అని ఆయన అన్నారు. పార్టీలో ప్రతీ ఒక్కరూ కు బాధ్యతలు రాబోయే రోజుల్లో పార్టీ గుర్తింపు ఉంటుంది అని చెప్పారు, రాష్ట్రంలో నూతన బీజేపీ అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ సారథ్యం కార్యక్రమంలో వేలాదిమంది పాల్గొంటున్నారని అల్లూరి జిల్లాలో ఆయన పర్యటన కు ఇప్పటి నుండే బూత్ స్థాయిలో కార్యకర్తలు ను బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్లు కురుసా ఉమామహేశ్వరరావు, పాంగి రాజారావు, ట్రైకార్ డైరెక్టర్ కూడా కృష్ణా రావు,బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక, బీజేపీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్సు లు స్వప్న కుమారి, నందోలి ఉమా మహేష్, బి దొంబునాయుడు, పాడేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ బచ్చల మంగతల్లి, జిల్లా పదాతి కారులు తంగుల సత్యవతి, గాసన్న, కుడుముల వెంకట రమణ, సాగిన సింహాచలం, పాండా ఈశ్వరావు, రీమలి రాజేస్వరి, బీజేపీ యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మినుముల గోపాల పాత్రుడు, బీజేపీ యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్యకొండబాబు, బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పాపిడీ రాజు, ఆరకు మాజీ అసెంబ్లీ కన్వీనర్ వంతాల రామచందర్, జిల్లా ఎస్టీ ఎస్సి విజిలెన్స్ మొనటరింగ్ కమిటీ సభ్యులు వంతాల దేవదాసు, ఎంపీటీసీ తమ్మన్న, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు సెరబ వేమనబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**- ఏ.ఐ.టి.యు.సి. డిమాండ్**

**పాడేరు, జూలై 30, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా లో జీ.సీ.సీ. మరియు ఐ.టి.డి.ఎ. పెట్రోల్ బంక్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏ. ఐ.టీ.యు.సి. అను బంధం) ఆధ్వర్యంలో పాడేరు లో బుదవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యదర్శి సోమేష్ మాట్లాడుతూ జిల్లాలో జి.సి.సి. మరియు ఐ.టి.డి.ఏల ఆధ్వర్యంలో నడుస్తున్న పెట్రోల్ బంకుల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, కార్మిక చట్టాలు అమలు చేయటం లేదని, కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కనీస వేతన జీ.ఓ. ప్రకారం ఏ బంకులోనూ, ఏ కేటగిరీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించడం లేదని అన్నారు.అలాగే నిర్ణీత పని గంటలు అమలు కావడం లేదని,కార్మిక చట్టాలను అనుసరించి ఈ.ఎస్.ఐ. వైద్యం, పీ.ఎఫ్. రికవరీ కూడా అమలు జరగడం లేదని ఆయన అన్నారు. అల్లూరి జిల్లా జీ సీ సీ మరియు ఐటిడిఎ ఆధ్వర్యంలోనీ పెట్రోల్ బంకుల్లో కార్మిక చట్టాలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా స్థాయి అధికారులను కోరటం జరిగిందని అన్నారు.థర్డ్ పార్టీ మ్యాన్ పవర్ ఏజెన్సీ ను రద్దు చేసి జి.సి.సి. పెట్రోల్ బంక్ లలో ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న వారిని జి.సి.సి. ఉద్యోగులుగా పరిగణం లోకి తీసుకోవాలని అన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే బంక్ ఉద్యోగుల డిమాండ్స్ అమలుకై ఏఐటీయూసీ ఆధ్వర్యం లో ఉద్యమాలు చేయటానికి సంసిద్ధం అవుతామన్నారు. ఈ సమావేశంలో యూనియన్ ఉపాధ్యక్షులు మత్స్య రాజు, శ్రీకాంత్, సహాయక కార్యదర్శి మోహన్,కోశాధికారి శ్రీకాంత్,యూనియన్ నాయకులు రమేష్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు గ్రామానికి బీటీ రోడ్డు కల సాకారమయింది

**- రహదారి నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు**

**- అంజలి శనివారం పంచాయతీ సర్పంచ్ రాజబాబు వైస్ ఎంపీపీ వెంగళరావు**

**చింతపల్లి జూలై 30 ప్రభాతవార్త**



ఏడు దశాబ్దాల కల ఎట్టకేలకు నెరవేరిందని అంజలి శనివారం పంచాయతీ సర్పంచ్ పేట్ల రాజబాబు, మండల వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు, సిపిఐ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు, ఉపసర్పంచ్ ఉత్తర కుమారి సహా కూటమి పార్టీలకు చెందిన ఆ పంచాయతీ నాయకులు అన్నారు. మండలంలోని మారుమూల పంచాయతీ అయినా అంజలి శనివారం పంచాయతీకి రహదారి సౌకర్యం కల్పించాలని ఆ పంచాయతీ ప్రజలు చేస్తున్న ప్రయత్నం ఎట్టకేలకు ఏడు దశాబ్దాలకు పూర్తయింది. ఏడు దశాబ్దాలుగా ఈ పంచాయతీ ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి, రవాణా సమస్యలకు ఎట్టకేలకు పరిష్కారం లభించినట్లయింది. ఎన్నో ప్రభుత్వాలు, ఎంతోమంది అధికారులను కలిసి తమ పంచాయతీకి రహదారి సౌకర్యం కల్పించాలని ఈ పంచాయతీ లోని గ్రామాల ప్రజలు చేసుకున్న విన్నపాలు నేటికీ కార్యరూపం దాల్చాయి. అటవీ శాఖ అధికారులు ఎన్నో ఇబ్బందులు పెట్టినప్పటికీ కూటమి ప్రభుత్వంలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో అంజలి శనివారం పంచాయితీ కేంద్రం వరకు సుమారు ఐదు కిలోమీటర్ల బిటి (తారు) రహదారి నిర్మాణం పూర్తి అయింది. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ పేట్ల రాజబాబు, వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు, సిపిఐ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు, ఉప సర్పంచ్ ఉత్తర కుమారి, కూటమి పార్టీలకు చెందిన ఆ పంచాయతీ నాయకులు మాట్లాడుతూ జాజుల పాలెం వరకు ఉన్న బీటీ రహదారిని అంజలి శనివారం పంచాయతీ కేంద్రం వరకు పొడిగించాలని ఎన్నో ప్రభుత్వాలను, ఎంతోమంది అధికారులను కలసి విన్నవించడం జరిగిందన్నారు. ప్రతిసారి రహదారి నిర్మాణాన్ని ప్రారంభించి నిర్మాణ పనులను మధ్యలో ఆపేయడం వలన ప్రతిసారి వర్షాల సమయంలో రహదారి కోతకు గురైఇబ్బంది కరంగా ఉండేది అన్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో పాడేరు ఎమ్మెల్యే మత్యరాస విశ్వేశ్వర రాజు, కలెక్టర్ దినేష్ కుమార్, అదేవిధంగా పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అభిషేక్‌గౌడ్, ఉన్నతాధికారులు, పంచాయితీలోని అన్ని గ్రామాల ప్రజలు, అన్ని రాజకీయ పార్టీల నాయకుల సహకారంతో ఎట్టకేలకు అంజలి శనివారానికి రహదారి కల సాకారం అయిందని, ఈ సందర్భంగా రహదారి నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా వారు కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యవసాయ సహకార పరపతి సంఘాన్ని అభివృద్ధి చేస్తాను..



దత్తిరాజేరు జులై 30 ప్రభాతవార్త

మండలంలోని పోరలి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాన్ని అభివృద్ధి చేస్తానని పిఏసిఎస్ అధ్యక్షులుగా పంగిసంద అలివేటి అన్నారు. పోర సొసైటీలో టిడిపి సీనియర్ నాయకులు కొండపల్లి కొండలరావు మండల పార్టీ అధ్యక్షులు జమ్ము చంద్రశేఖర్ ఇద్దరు డైరెక్టర్లతో కలిసి ప్రమాణస్వీకారం బుధవారం చేశారు. ఈ సందర్భంగా ఆమె సభలో మాట్లాడుతూ 35 గ్రామ పంచాయతీలకు సంబంధించి రైతులకు సబ్సిడీ ద్వారా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి లోన్లు మంజూరు చేస్తామన్నారు రైతులకు సొసైటీ ద్వారా సకాలంలో ఎరువులు విత్తనాలు అందజేస్తామన్నారు. రైతులకు లాభాలు వచ్చే విధంగా నా వంతు సహకారం ఉంటుందన్నారు ఏఎంసీ చైర్మన్ గోపాలరాజు మాజీ ఎంపీపీలు బెజవాడ రాజేశ్వరి శ్రీదేవి మండల ప్రధాన కార్యదర్శి పిత్తిరెడ్డి ఈశ్వరరావు సీతావ్ బలరాం టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేస్తే సేవకు గుర్తింపు ఉంటుంది

గుర్ల,జులై30, ప్రభాతవార్త



సచివాలయ సిబ్బంది అంకితభావంతో పనిచేస్తే ఎక్కడ చేసిన వారికి గుర్తింపు ఉంటుందని మాజీ వైసిపి మండల పార్టీ అధ్యక్షులు జమ్ము స్వామి నాయుడు నాయుడు అన్నారు. తెట్టంగి గ్రామ సచివాలయం నుంచి బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్తున్న సచివాలయ ఉద్యోగులను మంగళవారం స్వామి నాయుడు, సర్పంచ్ పార్వతి ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఉద్యోగులు నిబద్ధతతో పనిచేశారన్నారు.ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు అందించాలనే సంకల్పంతో గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయాలను ఏర్పాటు చేశారన్నారు.సర్పంచ్ జమ్ము పార్వతి, ఎంపిటిసి ప్రతినిధి జై లచ్చన్న వైస్ ప్రెసిడెంట్ జై గురమ్మ కార్యదర్శి గోవిందు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కొత్తవలస సబ్ సెంటర్‌ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి భాస్కరరావు..

పాచిపెంట, జులై 30, ప్రభాతవార్త



మండలంలో కోటికి పెంట పంచాయతీ పరిధిలో గల కొత్తవలస పాచిపెంట ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పార్వతీపురం మన్యం జిల్లా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, ఎస్ భాస్కరరావు ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ మలేరియా మలేరియా జ్వర పీడితుల గురించి గర్భిణీ స్త్రీల ప్రసవాల అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రికార్డులను పరిశీలించారు. ఈయన వెంట ఉప జిల్లా వైద్యాధికారిని పద్మావతి పాల్గొన్నారు.

## గరివిడి ఫేకర్ కర్మాగారం కూల్చివేత దారుణం

### టీడీపీ నాయకులకు వినతిపత్రం అందించిన కార్మికులు

గరివిడి జులై 30 ప్రభాతవార్త



ఎంతో చరిత్ర కలిగిన గరివిడి ఫేకర్ పరిశ్రమ కూల్చివేత పై కార్మికులు కన్నెర్ర చేస్తున్నారు. కర్మాగారం కళ్లెదుటే కూల్చివేత జరగడాన్ని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎటువంటి అనుమతుల లేకుండా కర్మాగారం కూల్చివేయడాన్ని నిలుపుదలచేయాలని కోరుతూ జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కి వినతిపత్రం పంపించారు. వినతిపత్రం ప్రతిని గరివిడి మండల టీడీపీ నాయకులకు ఫేకర్ కార్మికులు అందించి తమ గోడుని వెళ్లగక్కారు. మాజీ ఎంపీపీ పై బలరాం,మండల టీడీపీ అధ్యక్షుడు సారిపాక సురేష్,మండల టీడీపీ నాయకుడు పాలవలసి వర్మ రాజులకు కార్మికులు వినతిపత్రాన్ని గరివిడిలో అందించి కర్మాగారం కూల్చివేత నిలుపుదల చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## గరివిడి ఉన్నత పాఠశాలలో 283 విద్యార్థులకు నేత్ర పరీక్షలు

గరివిడి జులై 30 ప్రభాతవార్త



గరివిడి ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న 283 మంది విద్యార్థులకు స్కూల్ ఐ స్క్రీనింగ్ కార్యక్రమంలో భాగంగా నేత్ర పరీక్షలను నిర్వహించారు. విశాఖ ఐ అసుపత్రి బృంద సభ్యుల వంశీ కృష్ణ (ఎన్జీఓ) ఆధ్వర్యంలో డాక్టర్ సాయి కృష్ణ ఇతర వైద్య బృందం విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన నేత్ర సమస్యలు గల విద్యార్థులకు కళ్లద్దాలు అందివ్వనున్నామని వైద్య బృంద సభ్యులు తెలిపారు. వైద్య బృందానికి పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం.సిద్ధా,ఉపాధ్యాయులు ఏ సత్య శ్రీనివాస్, రమేష్,ఉదయ్ కుమార్,వి.బంగార్రాజు తదితరులు సహకారం అందించారు.

## మున్సిపల్ ఆఫీస్‌లో అంతా నాటకం.. అంటున్న మేనేజర్

సాలూరు, జులై 30 ప్రభాతవార్త



సాలూరు పట్టణ మున్సిపల్ కార్యాలయంలో అధికారులు సిబ్బంది అలాగే పాలకవర్గం నిర్వాకంతో రాష్ట్రంలో నెంబర్ వన్‌గా ఉండవలసిన పురపాలక సంఘం చుక్కాని లేని నావలాగ ఎటు వెళుతుందో తెలియని పరిస్థితి నెలకొందని పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దానికి నిదర్శనంగా బుధవారం మున్సిపల్ చైర్పర్సన్ ఈశ్వరమ్మ ఎదుటే మేనేజర్ శివప్రసాద్ ఇంకా సీనియర్ అసిస్టెంట్ ప్రకాష్ నువ్వంటే నువ్వని గొడవ పడడంతో అక్కడ పరిస్థితి ఎలా ఉందో నిజానిజాలు వెలుగు చూసాయి. అసలు వివరాల్లోకి వెళితే మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న శివప్రసాద్ ఆఫీస్ లో కమీషనర్ తరవాత అందరిని శాసించే అధికారి. అలాంటి మేనేజర్ కమీషన ఎదిరించడం నిలువరించేసే ప్రకాష్‌ పై వ్యక్తిగతపదజాలం దౌర్జన్యం. దీంతో సీనియర్ అసిస్టెంట్ ప్రకాష్ మేనేజర్ శివప్రసాద్ ని పక్కలోకి ఆవేశంతో నిలదీశారు. కనీసం మేము వచ్చి టైంకి ఏ అటెండర్ కనబడదు లేదని ఇంకా మా టేబుల్ మా లెన్ ని మేం క్లీన్ చేసుకుంటున్నామని అతని ఆరోపణ. దీనిని మున్సిపల్ చైర్పర్సన్ దృష్టికి తీసుకు వెళ్లే మేనేజర్ శివ ప్రసాద్ తటపటాయించడం హైలెట్. ఇదిలా ఉండగా మేనేజర్ కమీసన ఇన్చార్జ్ కమీషనర్ పర్మిషన్ లేకుండా ఎలా కుర్చుంటారు అప్పుడు విధులకు దుమ్ముకొడుతూ ఎవరికి చెప్పాల్సిన కుండా అతని సొంతకారు అప్ అండ్ డౌన్ చేస్తున్న బొబ్బిలి వెళ్ళిపోవడం ఇంకా హైలెట్. దీనిబట్టి చూస్తే మున్సిపల్ కార్యాలయంలో అంతా నా ఇష్టం అన్నట్లుగా మేనేజర్ వ్యవహరిస్తున్నాడని ఆఫీసులో పెద్ద టాక్ నడుస్తుంది.

## స్నేహభావంతో సేవలు అందజేయాలి.. జిల్లా రిజిస్టర్ టి.ఉపేంద్ర..

చీపురుపల్లి జులై 30 ప్రభాతవార్త



రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్క కక్షిదారునితో స్నేహ భావంతో మెలిగి సేవలను అందజేయాలని జిల్లా రిజిస్టర్ టి.ఉపేంద్ర సిబ్బందికి సూచించారు. బుధవారం నాడు చీపురుపల్లి సబ్ రిజిస్ట్రర్ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. కార్యాలయంలో రికార్డులను పరిశీలించి అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరితో సిబ్బంది స్నేహభావంతో మెలగాలని సూచించారు. రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చిన పలువురు రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. తనిఖీ అనంతరం చీపురుపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయ సేవలు ప్రజలకు అవసరమైన సేవల అందజేస్తున్నారని ఆయన వివరించారు. చీపురుపల్లి సబ్ రిజిస్టర్ టివిచిన్న కె.లక్ష్మణరావు, జిల్లా సీనియర్ అసిస్టెంట్ బంగారు రాజు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లు రద్దు చేసి సర్దుబాటు ఛార్జీలు దోపిడీ ఆపాలి : బలస శ్రీను

రామభద్రపురం, జులై 30, ప్రభాతవార్త



విద్యుత్ స్మార్ట్ మీటర్లు రద్దు చేసి సర్దుబాటు చార్జీల దోపిడీని ఆపాలని రాంభద్రపురం సిపిఎం పార్టీ మండల నాయకులు బలస శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శి సిపిఐ అలమండ ఆనందరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు లంక ఎర్రం నాయుడు డిమాండ్ చేశారు. రాంభద్రపురం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద స్మార్ట్ మీటర్లను రద్దుచేసి సర్దుబాటు చార్జీల దోపిడీని అరికట్టాలని కోరుతూ ప్రచారం జరిగింది. వారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై రూ.32వేల కోట్లు భారం వేసిందన్నారు. ఆధాని స్మార్ట్ మీటర్లు పేరుతో ప్రజలను దోపిడీ చేసేందుకు ప్రభుత్వాలు పూనుకున్నాయన్నారు. స్మార్ట్ మీటర్లకు, సర్దుబాటు చార్జీలకు వ్యతిరేకంగా ఆగస్టు 4న ఉదయం 9:30 గంటలకు ఎలక్ట్రికల్ ఏఓ కార్యాలయం వద్ద నిరసన చేపడతామని చెప్పారు. చిన్నం నాయుడు, అచ్చం నాయుడు, రాంబర్కి పాల్గొన్నారు.

## బొండపల్లి పిఏసిఎస్‌లో యూరియా నిల్వలు తనిఖీ

గరివిడి జులై,30 ప్రభాతవార్త



బొండపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ అధికారి వి.టి రామారావు బుధవారం ఆకస్మికంగా యూరియా నిల్వలను తనిఖీ చేపట్టారు. రికార్డుల ను పరిశీలించారు. అలాగే పంపిణీ వివరాలు పరిశీలించారు. తనిఖీల్లో జిల్లా వ్యవసాయ అధికారి వెంట చీపురుపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు కోటేశ్వరరావు, గరివిడి మండల వ్యవసాయ అధికారి పక్కి ప్రసాదరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## నవోదయలో రీజియన్ హ్యాండ్‌బాల్ మీట్

శృంగవరపుకోట,జులై30,ప్రభాతవార్త



మండలంలోని కిల్తంపాలెం పంచాయతీ జవహర్ నవోదయ విద్యాలయంలో హైదరాబాద్ రీజియన్ హ్యాండ్ బాల్ మీట్ 2025-26ను దిగ్విజయంగా కొనసాగుతుందని విద్యాలయం ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. ఈక్రీడా మహోత్సవంలో దక్షిణ భారత దేశంలోని ఎనిమిది క్లస్టర్లకు చెందిన అథ్లెట్లు పాల్గొన్నారని ఇందులో యానాం, ఆదిలాబాద్, కన్నూర్, కరైకల్, ఎర్నాకులం, హావేరి,హసన్,కలబుర్గి క్లస్టర్లు ఉన్నాయని ఆయన తెలిపారు. పోటీల నిర్వహణకు ఆంధ్రప్రదేశ్ హ్యాండ్‌బాల్ అసోసియేషన్‌కు చెందిన ఎస్.రాజారావు నేతృత్వం వహిస్తున్నారన్నారు.అలాగే రిఫరీలుగా కటా శ్రీను, ఎన్.వి.వి.కుమార్ తదితరులు బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు. పోటీల్లో విజేతలుగా ఎంపికయ్యే అథ్లెట్లు రాబోయే రోజుల్లో బీహార్ రాష్ట్రం నలందాలో జరిగే జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో హైదరాబాద్ రీజియన్ తరఫున పాల్గొననున్నారని తెలిపారు. విద్యాలయ సిబ్బంది,ఇతర క్లస్టర్ల నుండి వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు,ఎస్కార్ట్ టీచర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యా రంగానికి కుటమి ప్రభుత్వం పెద్దపీట : పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

బలిజిపేట, జులై 30, ప్రభాతవార్త



విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని, విద్యార్థులకు కావలసిన అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కోట్లాది నిధులు విడుదల చేస్తున్నదని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు బలిజిపేటలో రూ.కోటి ఎనిమిది లక్షలతో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్మించిన టైపు- 4 కస్తూరిబా బాలికల వసతి గృహాన్ని ఆయన బుధవారం మధ్యాహ్నం ప్రారంభించారు. ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందే తప్ప అభివృద్ధి చేసేందుకు బాటలు వేయాలేదన్నారు. ఈ ప్రాంతంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థిను లు ఇక్కడి వసతి గృహంలో విద్యను అభ్యసించేందుకుదీన్ని ప్రారంభించామని, అందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ముందుగా బలిజిపేట ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఎన్‌టిఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు వెంకటనాయుడు, స్కూల్ సిబ్బంది, సర్వ శిక్ష అభియాన్ అధికారి, టిడిపి, జనసేన నాయకులు, పాల్గొన్నారు.

## డయేరియా నియంత్రణపై అవగాహన

రామభద్రపురం, జులై 30, ప్రభాతవార్త



డయేరియా (అతిసార వ్యాధి) నియంత్రణ అవగాహనతోనే సాధ్యమని నాయుడువలస పాఠశాల ఆంగ్ల భాషాపాధ్యాయులు జెసి రాజు అన్నారు. స్టాప్ డయేరియా క్యాంపెన్‌లో భాగంగా 5,6, 7,8 తరగతులు చదివే విద్యార్థులకు బుధవారం వివిధ పోటీలు నిర్వహించారు. వ్యాసరచన, వకృత్వం, చిత్రలేఖనంపై పోటీలు నిర్వహించి ప్రథమ ద్వితీయ,తృతీయ స్థానాల్లో ప్రతిభ కనుపరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. జెసి రాజు మాట్లాడుతూ కలుషిత ఆహారం, కలుషిత నీరు తినటం వల్ల అతిసార వ్యాధి ప్రభలు తుందని అన్నారు. పరిసరాల పరిశుభ్రతకలిగి ఉండాలని సూచించారు. ఉపాధ్యాయులు జగదీశ్వరి, రాజమ్మ, కృష్ణం నాయుడు,ఎన్ వి రమణ విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలన అందించే సత్తా కూటమి ప్రభుత్వానిదే

### టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్

నెల్లిమర్ల,జులై 30, ప్రభాతవార్త



రాష్ట్రంలో సంక్షేమ పాలన అందించే సత్తా కూటమి ప్రభుత్వానికే ఉందని టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మండలంలోని వల్లూరు,మల్యాడ తమ్మాపురం గ్రామాల్లో బుధవారం చేపట్టారు.ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు కోసం ప్రజల అభిప్రాయం అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల కరపత్రాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ సీనియర్ నాయకులు సువ్వాడ రవిశేఖర్‌తో పాటు జిల్లా అధికార ప్రతినిధి గేదల రాజారావు, పార్టీ నాయకులు పంచాది సూరినాయుడు, పోతల రాజప్పన్న, పంచాది జగన్ గురాన రామారావు, లేంక సన్యాసిరావు ,మొంగం శ్రీను, లంక పైడి నాయుడు,పైడి మల్లేష్, పున్నాన రమణ, పాపినాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గున్నారు.

## పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

కొమరాడ జులై 30, ప్రభాతవార్త



పేద ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం నిలిస్తుందని కురుపాం నియోజవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జగదీశ్వరి అన్నారు. బుధవారం కొమరాడ మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఉదయ శేఖర్ పాత్రుడు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం కోటిపాం గ్రామంలో కొండపై ఉన్న సత్యనారాయణ స్వామి ఆలయానికి సుమారు రూ 40 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రహదారిని ప్రారంభించారు. గుమడ, సీతమాంబపురం గ్రామాలలో నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టీడీపీ, కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అందించిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు అమలవుతుందన్నారు. తెలుగుదేశం,జనసేన, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రహదారిపై బాంబు డిస్పోజల్ టీం నాకాబంది



కొమరాడ, జులై 30 ప్రభాతవార్త

మావోయిస్టు వారోత్సవాల్లో భాగంగా కొమరాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అంతరాష్ట్ర రహదారిపై ఉన్న కల్వర్టులు అలాగే ముఖ్యమైన స్థలాలని బాంబు డిస్పోజల్ టీంతో చెక్ చేయడం జరిగింది. నాకాబందిని కోనేరు చెక్ పోస్ట్ వద్ద పారా మిలటరీ బలగాలతో ఒరిస్సా రాయగడ వైపు నుండి వచ్చే ప్రతి వాహనాన్ని తనిఖీలు నిర్వహించడం జరిగింది. దీనిలో కొమరాడ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కె నీలకంఠం, సిబ్బంది, కేంద్ర పారా మిలటరీ బలగాలు సహాయంతో నిర్వహించడం జరిగింది.

## వ్యవసాయ డ్రోన్‌ను పరిశీలించడానికి పంట పొలాల్లోకి ద్విచక్ర వాహనం మీద వెళ్తున్న ఐటీడీఏ పీవో

పాచిపెంట, జులై 30 ప్రభాతవార్త



పాచిపెంట మండలంలో కొత్తవలస గ్రామ పంట పొలాల్లో డ్రోన్ ద్వారా పత్తి పంటకు పిచికారి చేస్తున్న దృశ్యాన్ని తిలకించేందుకు ద్విచక్ర వాహనం మీద వెళ్తున్న ఐటిడిఏ పిఓ శ్రీవత్సవ అశుతోష్, పంట పొలాల్లో దూరంగా ఉండటం వలన వాహనం వెళ్లక పోవడంతో ద్విచక్ర వాహనం మీద వెళ్తున్నారు.

## వ్యవసాయ అభివృద్ధికి దేశం హయంలో అధిక ప్రాధాన్యత



పాచిపెంట, జులై 30 ప్రభాతవార్త

సీఎం చంద్రబాబు నాయుడు వ్యవసాయ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ రైతు సంక్షేమమే కోరుతూ రైతన్నలకు రైతులపై అనేక పరికరాలను అందించడంలో ముందు ముందంజలో ఉన్నారని ఎఎంసి చైర్మన్ ముఖి సూర్యనారాయణ అన్నారు. మండలంలో కోటికి పెంట పంచాయితీ కొత్తవలస రైతు భరోసా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం వ్యవసాయ అధికారి తిరుపతిరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏఎంసీ చైర్మన్ పాల్గొన్నారు. అదేవిధంగా సాలూరు వ్యవసాయ శాఖ ఏడిఏ సత్యవతి మాట్లాడుతూ రైతు రైతుబంధు చంద్రబాబు నాయుడు అని రైతులకు, వారి అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేసి పర అభివృద్ధికి తోడ్పడుతున్నారని ఏమన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు యుగంధర్ మండల దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మతల బలరాము దేశం పార్టీ ఉపాధ్యక్షులు కే పోల్నాయుడు యువత అధ్యక్షుడు సిహెచ్ కనక బాబు ఏఎంసీ డైరెక్టర్ పూసర్ల నర్సింగరావు పాచిపెంట ఎంపీటీసీ ఉమా, పిఎసిఎస్ అధ్యక్షులు పి సింహాచలం ఎం మజ్జా రావు రైతులు పాల్గొన్నారు.

## చిన్న బూరడపేటలో సిసి రోడ్డుకు శంకుస్థాపన

నెల్లిమర్ల, జులై 30, ప్రభాతవార్త



మండలంలోని చిన్నబూరడపేట గ్రామంలో 1.5 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో మంజూరైన సిమెంట్ రోడ్డుకు బుధవారం గ్రామ పెద్దలు సమక్షంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సిమెంట్ రోడ్డుకు గ్రామ సర్పంచ్ బెల్లాన అప్పయ్యమ్మ లాంఛనంగా శంకుస్థాపన చేశారు. కొండవెలగాడ పిఎసిఎస్ మాజీ చైర్మన్ కోట్ల పైడి నాయుడు, గ్రామ పెద్దలు బెల్లాన రామారావు, లోగిస సత్యనారాయణ, కోట్ల సత్య రావు, కోట్ల కృష్ణ,కే.శ్రీను, మొయిద సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు కుటుంబాన్ని దత్తత తీసుకున్న ఉపాధ్యాయుడు బంగారయ్య



నెల్లిమర్ల, జులై 30, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన పి 4 సర్వే కార్యక్రమంలో భాగంగా నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేట ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయులు శివుకు బంగారయ్య మార్గదర్శిగా వుండి ఓ"బంగారు కుటుంబం"ను దత్తత తీసుకొని అందరికీ ఆదర్శంగా నిలిచారు. విజయనగరంలోని ఎల్‌బి నగర్‌కు చెందిన నిరుపేద సిభారిక సంతోషి కుటుంబాన్ని బంగారి మాస్టారు దత్తత తీసుకున్నట్లు ఆయన బుధవారం ఇక్కడి విలేకరులకు తెలిపారు. ఈ బంగారు కుటుంబ యజమాని సిబారిక కుమార్, సంతోషి, కూలి పనులు చేసుకుంటూ పిల్లలు నిఖిల్ -8వ తరగతి, నవ్య శ్రీ-6వ తరగతి చదువుతున్నారని బంగారయ్య తెలిపారు.ప్రతి కుటుంబం అభివృద్ధికి, శ్రేయస్సుకు, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం ఎంతో అవసరమని "సిబారిక సంతోషి" కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరవేసే బాధ్యతను తాను స్వయంగా స్వీకరిస్తున్నానని స్పష్టం చేశారు. అవసరమైన సేవలను అందిస్తానని, వారికి ఆర్థిక, ఆరోగ్య, విద్య పరమైన మద్దతు కల్పించడం వంటి కార్యక్రమాలను ఆయన చేపడతానని బంగారయ్య మాస్టారు తెలిపారు.

## టైపు-4 కస్తూరిబా బాలికల వసతి గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

పార్వతీపురం, జులై30, ప్రభాతవార్త



మండలంలోని సీతానగరం గాదెలవలసలో టైపు-4 కస్తూరిబా బాలికల వసతి గృహాన్ని బుధవారం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి 92 లక్షలతో కేజీబీవీ బాలికల వసతి గృహాన్ని కూటమి ప్రభుత్వం నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చిందని అన్నారు. గత ప్రభుత్వం ఈ వసతి గృహాన్ని నిర్లక్ష్యం చేయడంతో విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. రాష్ట్రంలో విద్యావసరుల మెరుగుదల కోసం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తున్నారని విద్యావ్యవస్థలో దేశంలోనే ఏపీని నెంబర్ వన్ గా నిలపాలన్నది మంత్రి లక్ష్యం అని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించి విద్యార్థులు అటు కుటుంబానికి ఇటు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, వాటిని పరిరక్షించాలని సిబ్బందికి సూచించారు. ఉపాధ్యాయులను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సర్వశిక్ష అభియాన్‌అధికారి, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త

# అంతా తూచ్ !!!

విజయనగరం, జులై 30, ప్రభాతవార్త ప్రతినిధి

టీడీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడి ఎంపికపై ప్రస్తుతం జరుగుతున్న ప్రచారమంతా తూచ్చేనని విశ్వసనీయ సమాచారం... ఇప్పటికిప్పుడు నాగార్జునని మార్చబోరని, ప్రస్తుతానికి ఆయన్నే కొనసాగిస్తారని పార్టీ ఉన్నత స్థాయి నేతలు చెబుతున్నారు.. ఎందుకూ అంటే నాగార్జున సక్సెసర్ విషయంలో పార్టీ హై కమాండ్ ఇంకా ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదు కాబట్టి... ఇంకా ఇతరత్రా కారణాలు ముడిపడి ఉన్నాయి కాబట్టి... నిజానికి పార్టీ అధ్యక్ష పదవి రేస్‌లో గజపతినగరం నియోజకవర్గానికి చెందిన కరణాలు, మునసబుల పేర్లతో పాటు మరికొంత మంది పాత కాపుల పేర్లు ప్రచారంలో ఉన్నప్పటికీ అంత సీన్ లేదని ఆ ఛాన్స్ అంతకంటే లేదని పలువురు సీనియర్స్ తేల్చిపారేస్తున్నారు. వాస్తవానికి నాగార్జున ప్లేస్‌లో బరువున్న (ఇక్కడ బరువు అంటే వెయిట్ కాదు.. అంగ బలం, అర్థ బలమూ అని) వ్యక్తి కోసం హై కమాండ్ అన్వేషిస్తోందట.. ఈ క్రమంలోనే బేబీ నాయన అయితే ఎలా ఉంటుందీ అని నిశితంగా పరిశీలిస్తూ మల్లగుల్లాలు పడుతోందట. అదీ కాకుండా బొత్సకి, చిన్న శ్రీనుకి ఆ స్థాయిలో కౌంటర్ ఇవ్వాలీ అంటే మిగతా వాళ్ళు ఇవ్వరు, ఇవ్వలేరు అని కాదు గానీ బేబీ నాయన అయితే బెటర్ ఆప్షన్ అని హై కమాండ్ ప్రగాఢంగా విశ్వసిస్తోందట.... కానీ బేబీ నాయన మాత్రం అధ్యక్ష పదవి చేపట్టేందుకు సుముఖంగా లేరని సమాచారం. ఎందుకూ అంటే, అశోక్ గజపతి గవర్నర్ నియామకంతో ఖాళీ అయిన పొలిట్ బ్యూరో పదవిని నాయన సోదరుడు సుజయ్ ఆశిస్తున్నారట.. ఒకవేళ అది కార్యరూపం దాలిస్తే ఒకే నియోజకవర్గంతో పాటు ఒకే కుటుంబలో రెండు పదవులు ఇవ్వరు కాబట్టి నాయన పార్టీ అధ్యక్ష పదవికి దూరంగా ఉండడంతో పాటు ఒకవేళ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ అంటూ జరిగితే ఆ మార్పునకు దగ్గరయ్యే ప్రయత్నంలో సమాచారం. ఈ నేపథ్యంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కూడా సీన్‌లోకి ఎంటర్ అయ్యారని, తన నియోజకవర్గానికి చెందిన వారి పేర్లు వినవస్తుండడంతో ఆయన అసహనంగా ఉన్నారని, గత ఎన్నికల్లో తనకి పని చెయ్యని సదరు కరణాలు, మునసబులను ఎందుకు...ఎలా కన్సిదర్ చేస్తారని ఆయనంటున్నారని అభిజ్ఞ వర్గాల భోగాట్టా. వెరసి, ఇన్ని కారణాలు.. ఇంత కథ జరుగుతున్న నేపథ్యంలోనే హై కమాండ్ ప్రస్తుతం మార్పు అంశాన్ని పక్కనబెట్టి నాగార్జునని కొనసాగించాలనే ఆలోచనలో ఉన్నట్టు పార్టీ నేతలు చెబుతున్నారు!!!.

## సొసైటీకి సమర్థులైన నాయకుడిని నియామకం చేయాలి..

శృంగవరపుకోట,జులై30,ప్రభాతవార్త



మండలంలోని కిల్తపాలెం పంచాయతీ కృష్ణ మహంతిపురం సొసైటీకి సంభందించి సమర్థమైన నాయకులను నియమించాలని సిపిఐ రాష్ట్ర నాయకులు పి.కామేశ్వరరావు తెలిపారు.ఈసందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ సుమారు 7.5 కోట్ల రూపాయల నిధులు ఉన్న సొసైటీ అభివృద్ధి కీలకమని ప్రజలకు రైతులకు న్యాయం చేసే సమర్థవంతమైన నాయకత్వం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.గతంలో ఈప్రాంతంలో సొసైటీకి సంబంధించిన ఒక ఆస్తిగా పెట్రోల్ బంక్ ఏర్పాటు చేశారని కానీ అది ప్రస్తుతం పనిచేయడం లేదని కామేశ్వరరావు గుర్తుచేశారు.సొసైటీ అభివృద్ధికి సమర్థత కలిగిన వ్యక్తులను నియమిం చాలని వర్గ విభేదాలకు తావు ఇవ్వకూడదని ఆయన డిమాండ్ చేశారు.

## పి.ఎం.ఫసల్ బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి..

గజపతినగరం, జులై 30, ప్రభాతవార్త



ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవ సాయ అధికారి కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని పిడిసీల, కాలం రాజుపేట గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతికూల వాతావరణ పరిస్థితులు వల్ల రైతులకు కలిగే నష్టాన్ని అధిగమించేందుకు ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.వరి పంటకు భీమా గడువు వచ్చే నెల ఆగస్టు 15 తేదీ వరకు ఉందన్నారు. రైతు ఎకరానికి 200 రూపాయలు ప్రీమియంగా చెల్లించవలసి ఉంటుందన్నారు. లోన్ తీసుకోలేని రైతులు, కౌలు రైతులు రైతు సేవ కేంద్రాల్ని సంప్రదించి, సాగు చేసే పంటను నమోదు చేసుకొని, సాగు ధృవీకరణ పత్రాన్ని పొంది, ఆ పత్రముతో పాటు ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్‌తో మీసేవ కేంద్రాన్ని సంప్రదించి పసల్ భీమా కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన సమయంలోగా సామాజిక తనిఖీలు పూర్తి చేయాలి: ఎంపీడీవో

గరుగుబిల్లి, జులై 30, ప్రభాతవార్త

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు సంబంధించి గ్రామ పంచా యతీల్లో గత ఏడాది ఏప్రిల్ నుంచి ఈఏడాది మార్చి 31వ తేదీ వరకు జరిగిన దాదాపు 20 కోట్ల 7 లక్షల 465 472 రూపాయల పనులకు సామాజిక తనిఖీలను నిర్వహిం చడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడించారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గ్రామపంచాయతీల్లో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులపై చేపట్టనున్న సామా జిక తనిఖీలకు సంబంధించిన డిఆర్‌పిలు, గ్రామస్థాయి సామాజిక తనిఖీ కార్యకర్తలకు బుధవారం శిక్షణ కార్యక్రమమును నిర్వహించారు. ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ సామాజిక తనిఖీలు నిర్వహించేందుకు అవస రమైన రికార్డులను సాంకేతిక మరి యు క్షేత్ర సహాయకులు సిద్ధంచేసి సామాజిక తనిఖీ బృందం సభ్యులకు అందజేయాలని పేర్కొన్నారు.సామాజిక తనిఖీలకు అవస రమైన రికార్డులను సాంకేతిక సహా యకులు, క్షేత్ర సహాయకులు, అంద జేసిన మేరకు సామాజిక తనిఖీ బృందం సభ్యులు పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం గ్రామ స్థాయిలో సామాజిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈసమావేశంలో మండల ఉపాధి హామీ పథకం ఏపీఓ మండల గౌరీ నాథ్, పాల్గొన్నారు.

## ముందు జాగ్రత్తగా ప్రధాన రహదారుల్లో పోలీసుల తనిఖీలు

పాచిపెంట, జులై 30 ప్రభాతవార్త

మావోలు వారోత్సవాలు సందర్భంగా ఇవ్వదమైన ఆ సంఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తమై ప్రధాన కోడలు రహదారుల్లో వాహనాలను తనిఖీ చేస్తున్నారు. వారోత్సవాలు భాగంగా పాచిపెంట పోలీస్ స్టేషన్ ఎస్ఐ కె.వెంకట్ సురేష్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. తనిఖీలు జులై 28 నుండి ఆగస్టు 3 వరకు జరుగుతున్నందున భద్రత దృష్ట్యా ఉన్నతాధికారుల సూచనల మేరకు బాచిపెంట పోలీస్ స్టేషన్ పరిధిలో నాకాబంది, వాహనాలు తనిఖీలు, నిర్వహిస్తున్నట్లు అదేవిధంగా ప్రజా ప్రతినిధులు తగు జాగ్రత్తలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## తాటిపూడిలో మహనీయుడు విగ్రహం ధ్వంసం

గుర్ల, జులై 30 ప్రభాతవార్త

మండలంలో తాటిపూడి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారు. గుర్తు తెలియని దుండగులు మంగళవారం రాత్రి పాక్షికంగా విగ్రహంలోని ముక్కు భాగాన్ని తొలగించారు. దీంతో ముక్కు భాగంతో పాటు విగ్రహం కూడా కదలడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అదే సమయంలో ఆ ప్రాంతంలో ఉన్న కొంతమంది వ్యక్తులు కదలిక జరగడంతో పారిపోయినట్లు అనుమానం వ్యక్తపరిస్తున్నారు స్థానికులు. ముఖ్యంగా మంగళవారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే కళా వెంకటరావు అదే విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అంతలోనే ఇలాంటి దుశ్చర్య జరగడంతో ఒక్కసారిగా కార్యకర్తలు నాయకులు అవ్వకయ్యారు ఇంతకి ఇలాంటి దుశ్చర్య ఎవరు చేసారు అన్నదానిపై ఎస్ఐ నారాయణరావు సంఘటన స్థలం చేరుకొని విచారణ చేపట్టారు. అదేవిధంగా క్లూస్ టీము డాగ్ స్క్వాడు తదితర పోలీస్ యంత్రాంగం సంఘటన స్థలం చేరుకొని విచారణ నిర్వహించారు. ఇలాంటి చర్యలు చేసిన వ్యక్తులను పట్టుకుంటామని ఎస్సై నారాయణరావు తెలిపారు గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ తమ గ్రామంలో ఎటువంటి విభేదాలు లేవని అందరూ కలిసికట్టుగా ఉన్నామని ఇది ఎవరో తెలియని వ్యక్తులు చేసి ఉంటారని ఆయన తెలిపారు. ఏది ఏమైనా ఆ ప్రాంతానికి మహిళలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చేరుకొని విచారణ వ్యక్తం చేశారు ఇలాంటి చర్యలు చేపట్టిన దుండగులను వెంటనే పట్టుకొని శిక్షించాలన్నారు. దుండగులను వెంటనే పట్టుకుని చర్యలు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ నాయకులు పోలీసు అధికారులును కోరారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గజపతినగరం, జులై 30, ప్రభాతవార్త

గజపతినగరం సబ్ స్టేషన్ పరిధిలో గల గజపతినగరం టౌన్ ఫీడర్ పై మరమ్మతులు చేపట్టే నిమిత్తం ఆగస్టు ఒకటో తేదీన శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు గజపతినగరం టౌన్ పురిటిపెంట గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు బొబ్బిలి డివిజన్ కార్య నిర్వాహక ఇంజనీర్ బి.రఘు బుధవారం తెలిపారు. ఈ అంతరాయానికి ఈ గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

### వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో..

# సెమీస్‌కు ఇండియా

### 88 పరుగుల తేడాతో వెస్టిండీస్ చిత్తు

**న్యూఢిల్లీ:** ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ (డబ్ల్యూసిఎల్)-2025లో ఇండియా ఛాంపియన్స్ సెమీస్‌కు చేరింది. లీసెస్టర్ వేదికగా తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో వెస్టిండీస్ ఛాంపియన్స్‌ను చిత్తు చేసి సెమీ ఫైనల్స్‌కు బెర్తును ఖరారు చేసుకుంది. వరుస ఓటములతో సెమీస్ అవకాశాలను సంక్లిష్టం చేసుకున్న యువరాజ్ సింగ్ సేన నేటి వెస్టిండీస్‌తో జరిగిన



మ్యాచ్‌లో మాత్రం అదరగొట్టి అద్భుత ప్రదర్శనతో అనూహ్యంగా సెమీస్‌కు చేరుకుంది. గ్రేస్ రోడ్ మైదానంలో బుధవారం టాస్ గెలిచి తొలుత బౌలింగ్ చేసిన ఇండియా వెస్టిండీస్‌ను 144 పరుగులకు కట్టడి చేసింది. ఇండియా బౌలర్ల ధాటికి విండీస్ టాపార్డర్ కుప్పకూలింది. ఓపెనర్లు లెండిల్ సిమ్మన్స్ (2), కెప్టెన్ క్రిస్ గేల్ (9)తో పాటు, వన్‌డౌన్ బ్యాటర్ చాడ్విక్ వాల్టన్ (0) ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. మిగిలిన వారిలో డ్వేన్ స్మిత్ (20) కాస్త ఫర్వాలేదనిపించినా, కీరన్ పోలార్డ్ వింటేజ్ ఆటను గుర్తు చేశాడు. కేవలం 43 బంతుల్లోనే 3 ఫోర్లు, 8 సిక్సర్లు బాది 74 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఫలితంగా వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు నష్టానికి 144 పరుగులకే పరిమితమైంది. భారత్ బౌలర్లలో పియూష్ చావ్లా 3 వికెట్లు, వరుణ్ అరోన్, స్టువర్ట్ బిఇన్నీ రెండేసి వికెట్లు, పవన్ నేగి ఒక వికెట్‌ను దక్కించుకున్నారు.స్టువర్ట్ బిన్నీ మెరుపు అర్థ సెంచరీతో చెలరేగి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. కేవలం 21 బంతుల్లోనే 3 ఫోర్లు, 4 సిక్స్‌ల సాయంతో 50 పరుగులతో అజేయంగా నిలిచిజట్టును విజయతీరాలకు చేర్చాడు. కెప్టెన్ యువరాజ్ సింగ్ (11 బంతుల్లో 21)తో పాటు, యూసఫ్ పఠాన్ (7 బంతుల్లో 21 నాటౌట్) ధనాధన్‌గా దంచికొట్టారు. మిగిలిన వారిలో ఓపెనర్ శిఖర్ దావన్ (18 బంతుల్లో 25) రాణించగా, రాబిన్ ఊతప్ప (8), గురుకిరత్(7), సురైశ్ రైనా (7) విఫమయ్యారు. మొత్తంగా 13.2 ఓవర్లలో 5 వికెట్లు నష్టానికి 148 పరుగులు చేసిన ఇండియా ఇంగ్లండ్‌ను వెనక్కి నెట్టి సెమీస్‌లో అడుగుపెట్టింది.



## టెస్ట్ ర్యాంకింగ్స్‌లో.. నంబర్ 1 బ్యాట్స్‌మన్ అభిషేక్



ఆల్‌రౌండర్ల టాప్‌లో జడేజా

**న్యూఢిల్లీ:** ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో బ్యాట్స్‌మెన్‌గా భారత్ క్రికెటర్ అభిషేక్ శర్మ నెంబర్ 1 గా నిలిచాడు. మాంచెస్టర్‌లో జరిగిన నాల్గవ టెస్ట్‌లో రెండో ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు పడగొట్టి, 107 నాటౌట్‌గా నిలిచి జడేజా ఆల్ రౌండర్ల ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో తన ఆధిక్యాన్ని పెంచుకున్నాడు. 422 రేటింగ్ పాయింట్లతో, జడేజా రెండవ స్థానంలో ఉన్న బంగ్లాదేశ్‌కు చెందిన మెహిదీ హసన్ కంటే 117 పాయింట్లు ముందంజలో ఉన్నాడు. ఇంగ్లాండ్ కెప్టెన్ స్టోక్స్ మూడు స్థానాలు ఎగబాకి ఆల్ రౌండర్లలో మూడవ స్థానంలో నిలిచాడు. బౌలర్లలో 45వ స్థానం నుండి 42వ స్థానానికి ఎగబాకింది. ఇక భారత ఆఫ్‌స్పిన్ బౌలింగ్ ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ రెండో ఇన్నింగ్స్‌లో అజేయంగా 101 పరుగులు చేయడం, జడేజాతో కలిసి ఐదో వికెట్‌కు 203 పరుగుల భాగస్వామ్యాన్ని పంచుకోవడం ద్వారా ఎనిమిది స్థానాలు ఎగబాకి 65వ స్థానానికి చేరుకున్నాడు. ఈ మ్యాచ్‌లో 2వికెట్లు పడగొట్టడంతో సుందర్ ఎనిమిది స్థానాలు ఎగబాకి ఆల్ రౌండర్లలో సంయుక్తంగా 13వ స్థానంలో నిలిచాడు. టీ20 ర్యాంకింగ్స్‌లో భారత ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మ తొలిసారిగా అగ్రస్థానంలో నిలిచాడు, ఆస్ట్రేలియా 50తో గెలిచిన వెస్టిండీస్‌లో సిరీస్‌ను కోల్పోయిన తర్వాత ట్రావిస్ హెడ్ ఏడాది పొడవునా తన అగ్రస్థానాన్ని కోల్పోయాడు. కరేబియన్‌లో సిరీస్ విజయంలో జోష్ ఇంగ్లిస్ చేసిన 172 పరుగులు, రెండు అర్ధ సెంచరీలతో సహా, అతను ఆరు స్థానాలు ఎగబాకి తొమ్మిదవ స్థానానికి చేరుకోవడానికి సహాయపడింది, టిమ్ డేవిడ్ (12 స్థానాలు ఎగబాకి 18వ స్థానానికి), కామెరాన్ గ్రీన్ (64 స్థానాలు ఎగబాకి 24వ స్థానానికి) కెరీర్‌లో అత్యుత్తమ ర్యాంకింగ్‌లను సాధించారు.

## రెజ్లింగ్ వరల్డ్ ఛాంపియన్‌గా హార్‌దీప్

**న్యూఢిల్లీ:** రెజ్లింగ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో భారత్ రెజ్లర్ హార్‌దీప్ సంచలనం సృష్టించాడు. అయితే భారత్‌కే చెందిన ఆదిత్య గుప్తా, అనుజ్ తమ కాంస్య పతక పోటీలలో ఓడిపోయారు. గ్రీస్‌లోని ఏథెన్స్‌లో జరిగిన 2025 అండర్ 17 ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో పురుషుల 110 కిలోల గ్రీకోరోమన్ విభాగంలో భారత్‌కు చెందిన హార్దీప్ ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచాడు. నిర్ణీత సమయం ముగిసే సమయా నికి స్కోర్లు 3-3తో సమంగా ఉండటంతో, 16 ఏళ్ల అతను ఇరాన్‌కు చెందిన యాజ్దాన్ డెల్రాజ్‌ను ప్రమాణాల ప్రకారం ఓడించాడు. ఈ విజయం గ్రీస్‌లో జరిగిన అండర్ 17 ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కి తొలి బంగారు పతకాన్ని అందించింది. అలాగే భారత్‌కు చెందిన ఆదిత్య గుప్తా (55 కిలోల గ్రీకో రోమన్), అనుజ్ తమ కాంస్య పతక పోటీలలో ఓడిపోయారు. అనుజ్ తన ప్రచారాన్ని



ముగించడానికి కజకిస్తాన్‌కు చెందిన డోస్బోల్ షామిల్‌పై ఆధిపత్యంలో 0-9 తేడాతో ఓడిపోయాడు. ఇక భారత్‌కు చెందిన నితిన్ (92 కిలోల గ్రీకో రోమన్), వినిత్ (71 కిలోల గ్రీకో రోమన్), రితేష్ (60 కిలోల గ్రీకో రోమన్), యువరాజ్ సిద్ధు కమన్న (51 కిలోల గ్రీకో రోమన్), యష్ కాశీనాథ్ కమన్న (45 కిలోల గ్రీకో రోమన్) అందరూ తమ తమ వెయిట్ క్లాసులలో ఓడిపోయి పోటీ నుండి నిష్క్రమించారు.

## మహిళల ఆసియా కప్ భారత్ ఫుట్‌బాల్ జట్టు అర్హత

**న్యూఢిల్లీ:** భారత ఫుట్‌బాల్ జట్టు మహిళల ఆసియా కప్‌కు అర్హతను సాధించింది. 2026 ఎఎఫ్‌సి మహిళల ఆసియా కప్ కోసం భారత మహిళల ఫుట్‌బాల్ జట్టు గ్రూప్ సి లో హెవీవెయిట్స్ జపాన్‌తో పాటు ఎంపికైంది. ఆస్ట్రేలియాలోని సిడ్నీ టౌన్‌హాల్‌లో జరిగిన మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. భారత గ్రూప్‌లోని ఇతర జట్లలో వియత్నాం మరియు చైనీస్ తైపీ ఉన్నాయి. సి3 స్థానంలో ఉన్న భారత మహిళా జట్టు వచ్చే ఏడాది మార్చి 4న పెర్త్ రెక్టాంగులర్ స్టేడియంలో వియత్నాంతో తమ ప్రచారాన్ని ప్రారంభించనుంది. ఆ తర్వాత మార్చి 7న అదే



వేదికలో జపాన్‌తో తలపడుతుంది. తదుపరి మార్చి 10న వెస్ట్రన్ సిడ్నీ స్టేడియంలో చైనీస్ తైపీతో ఢీ కొట్టనుంది. గ్రూప్ సిలో భారత్ అత్యల్ప ర్యాంక్ కలిగిన జట్టు, జపాన్ ప్రస్తుతం ప్రపంచ ర్యాంక్‌లో 7వ స్థానంలో ఉంది. వియత్నాం, చైనీస్‌తైపీ వరుసగా 37, 42వ స్థానాల్లో ఉన్నాయి. భారతదేశం మహిళల ఆసియా కప్‌కు అర్హత సాధించడంలో సహాయపడిన బ్రేస్ గోల్స్ చేసిన మిడ్‌ఫీల్డర్ సంగీతా బాస్ఫోర్, సిడ్నీలో జరిగిన ముగ్గురు డ్రా అసిస్టెంట్లలో ఒకరు.



# నేడే చివరి టెస్ట్ ప్రారంభం



**న్యూఢిల్లీ:** భారత్, ఇంగ్లాండ్ మధ్య 5వ టెస్ట్ మ్యాచ్ ఈ నెల 31 నుంచి ప్రారంభమై ఆగస్టు 4 వరకు జరగనుంది. ప్రస్తుతానికి సిరీస్‌లో ఇంగ్లాండ్ 2-1తో ఆధిక్యంలో ఉంది. సిరీస్‌ను దక్కించుకే అవకాశాన్ని కోల్పోయినా, కనీసం ఈ చివరి టెస్ట్‌లో గెలిచి పరువు నిలబెట్టుకోవాలనే పట్టుదలతో టీమిండియా ఇంగ్లండ్‌తో పోరుకు సిద్ధమైంది. ఇంగ్లాండ్‌తో జరిగే ఐదవ టెస్ట్ కోసం టీం ఇండియా తన ప్లేయింగ్ 11లో మార్పులు చేయడం ఖాయమైంది. మరోపక్క భారత్ గెలిచినా, ఓడినా టైటిల్ తమకే దక్కనున్నా, చివరి టెస్టును కూడా కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఇంగ్లండ్ బరిలోకి దిగుతోంది. దీనికి గాను జట్టులో కీలక మార్పు చేసింది. ఇక లండన్‌లోని కెన్నింగ్టన్ ఓవల్‌లో జరిగే ఈ మ్యాచ్‌కు గాయపడిన టీమిండియా వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ దూరమయ్యాడు. గత రెండు మ్యాచ్‌లలో వికెట్ కీపర్‌గా ఉన్న ధ్రువ్ జురెల్ రిషబ్ స్థానంలో ప్లేయింగ్ 11లో వికెట్ కీపర్‌గా కనిపించనున్నాడు. అలాగే గాయం కారణంగా ఆకాష్ దీప్ గత మ్యాచ్‌లో ఆడలేదు. ఇప్పుడు అతను పూర్తిగా ఫిట్‌గా ఉండటంతో ఐదవ మ్యాచ్‌లో ఆడటం ఖాయమై ప్లేయింగ్ ఎలెవెన్‌లో కనిపిస్తాడు. ఆకాశ్ దీప్ ఎంట్రీ కారణంగా గత మ్యాచ్‌లో ఆడిన అన్షుల్ కాంబోజ్‌ను ప్లేయింగ్ ఎలెవన్ నుంచి తొలగించనున్నారు. ఇక గత నాలుగు మ్యాచ్‌లలో బెంచ్ మీద ఉన్న అనుభవజ్ఞుడైన

> పరువు నిలుపుకొనేందుకు టీమిండియా
>
> మార్పులతో బరిలోకి దిగుతున్న జట్టు
>
> తుది మ్యాచ్‌నూ దక్కించుకునేందుకు ఇంగ్లండ్

స్పిన్నర్‌కు అవకాశం ఇవ్వనున్న నేపథ్యంలో కుల్దీప్ యాదవ్ చివరి టెస్ట్ మ్యాచ్‌లో కూడా టీమ్ ఇండియా తరపున ఆడతాడని తెలుస్తోంది. అయితే కుల్దీప్ స్థానంలో జట్టులో శార్దూల్ ఠాకూర్‌ను తొలగించే అవకాశం ఎక్కువగా ఉంది. గత మ్యాచ్‌లో శార్దూల్ 11 ఓవర్లలో 55 పరుగులు ఇచ్చాడు. అంతేకాకుండా అతను వికెట్ తీసుకోలేదు. కాబట్టి, అతని స్థానంలో కుల్దీప్ యాదవ్ కు అవకాశం ఇవ్వవచ్చు. ఇంకా ఈ టెస్టులో జస్‌ప్రీత్ బుమ్రా పాల్గొనడంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. బుమ్రాను పక్కనపెడితే, ఎడమచేతి వాటం పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌ను జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. అంటే, బుమ్రా చివరి టెస్ట్ మ్యాచ్ నుంచి తప్పుకుంటే, భారత జట్టు ఆడే 11లో 4 మార్పులు ఉండే అవకాశం ఉంది. లేకపోతే, టీం ఇండియా 3 మార్పులతో ఫైనల్ మ్యాచ్‌లోకి ప్రవేశించడం దాదాపు ఖాయం. కాగా ఐదో టెస్టు గెలిచేందుకు ఇంగ్లాండ్ మాస్టర్ ప్లాన్ వేసింది. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరుపున ఆడుతున్న స్టార్ ఆల్‌రౌండర్ జామీ ఓవర్టన్‌ను తీసుకుంది. అతడు తన కెరీర్‌లో ఒకే ఒక టెస్టు మ్యాచ్ ఆడాడు. ఈ మ్యాచ్‌లో 97 పరుగులు చేసిన అతడు రెండు వికెట్లు తీశాడు. అతడి ఫస్ట్ క్లాస్ రికార్డు బాగుంది. 98 మ్యాచ్‌ల్లో 237 వికెట్లు తీశాడు. 2401 పరుగులు సాధించాడు. ఇందులో ఓ సెంచరీ 13 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# వాణిజ్యం

# మారుతి ఫ్రాంక్స్ విక్రయాలు రయ్..రయ్

**న్యూఢిల్లీ, జూలై 30:** భారతదేశంలో దాదాపు 2 సంవత్సరాల క్రితం ప్రారంభించిన మారుతి ఫ్రాంక్స్ అంతర్జాతీయ మార్కెట్లో అద్భుతాలు చేసింది. మారుతి ఫ్రాంక్స్ 25 నెలల్లో 1 లక్ష యూనిట్లకు పైగా ఎగుమతి సంఖ్యను దాటింది. ఈ సంఖ్య భారతదేశ ఆటోమొబైల్ ఎగుమతి పరిశ్రమకు ఒక ముఖ్యమైన విజయం. మారుతి సుజుకి తన ఫ్రాంక్స్ భారతదేశంలో అత్యంత వేగంగా ఎగుమతి చేయబడిన క్రాస్‌ఓవర్ ఎస్‌యువిగా మారిందని, ఇది 1 లక్ష ఎగుమతి యూనిట్ల సంఖ్యను దాటిందని కంపెనీ తెలిపింది. మారుతి సుజుకి ఫ్రాంక్స్ కారు గుజరాత్ ప్లాంట్ లో మాత్రమే తయారు అవుతుంది. ఇది భారతదేశంలో ఏప్రిల్ 2023లో ప్రారంభించారు. దాని ఎగుమతి కూడా అదే సంవత్సరం నుండి ప్రారంభ మైంది. నేడు ఈ కారు లాటిన్ అమెరికా, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా వంటి పెద్ద మార్కెట్లతో సహా 80కి పైగా దేశాలకు సరఫరా అవు తోంది. దీనికి జపాన్ లో అత్యధిక డిమాండ్ ఉంది.దాని కారణంగా దాని




ఎగుమతి కూడా భారీగా ఉంది. మారుతి సుజుకి ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్స రంలోనే 69,000 కంటే ఎక్కువ ఫోర్డ్ కార్లు విదేశాలకు రవాణా అయ్యాయి. దీనితో ఆ సంవత్సరం భారతదేశం నుండి అత్యధికంగా ఎగుమతి చేయ బడిన ప్యాసింజర్ కారుగా ఇది నిలి చింది. కంపెనీ ఎగుమతులు నిరంతరం పెరుగుతున్నాయని, అంతర్జాతీయ మార్కెట్లలో తన పట్టును బలపరుస్తు న్నాయని ఇది చూపిస్తుంది. మారుతి సుజుకి వరుసగా నాలుగు సంవ త్సరాలుగా భారతదేశంలో అతిపెద్ద ప్యాసింజర్ కార్ల ఎగుమతిదారుగా కొనసాగుతోంది. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలోనే కంపెనీ 96,000 కంటే ఎక్కువ కార్లను విదేశా లకు ఎగుమతి చేసింది. భారతదేశంమొత్తం ప్యాసింజర్ వాహనాల ఎగుమ తుల్లో 47శాతం రికార్డు వాటాను సాధించింది. ప్రస్తుతం కంపెనీ 17 వేర్వేరు మోడళ్లను దాదాపు 100 దేశాలకు ఎగుమతి చేస్తుంది. దీని ప్రధాన మార్కెట్లలో దక్షి ణాఫ్రికా, జపాన్, సౌదీ అరేబియా ఉన్నాయి.

## 'ఏఐ'తోనే ఐటి రంగంలో ఉద్యోగాల కోత

**న్యూఢిల్లీ, జూలై 30:** ఐటీ రంగంలో కోతలు మొదలయ్యా యి. తాజాగా దిగ్గజ టెక్ కంపెనీ టీసీఎస్ తన కంపెనీ నుంచి దాదాపు 12 వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. మొత్తం ఉద్యోగుల్లో 2 శాతం మందిని ఇంటికి పంపుతున్నట్లు వెల్లడించింది. అయితే.. ఐటీ రంగంలో ప్రస్తుత ఉద్యోగాల కోతకు పలు కారణాలు ఉన్నాయి. వాటిలో ప్రధాన కారణం అందరికీ తెలిసిందే.. అదే ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్. దీంతోపాటు అధిక సప్లయ్ కూడా మరో కారణంగా నిలుస్తోంది.

నేడు ఐటీ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు కేవలం ఏఐ గురించి మాత్రమే కాదు, ప్రపంచ మందగమనం, అమెరికాలో సుంకాల సంబంధిత సమస్యలు, మొత్తం అనిశ్చితి కూడా. రాబోయే కృత్రిమ మేధస్సు యుగానికి, అనూహ్య డిమాండ్‌కు అనుగుణంగా పరిశ్రమ తనను తాను తిరిగి అమర్చుకోవడానికి ప్రయత్నిస్తోంది. ఐటీ సేవలలో గణనీయమైన మార్పులు వస్తున్నాయి. కొంతవరకు కంపెనీలు ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపరచడంలో, తమను తాము తిరిగి ఆవిష్కరించుకోవడంలో పెట్టుబడి పెట్టలేదు. కోవిడ్ సమయంలో అనేక ఐటీ కంపెనీలు తమ సామర్థ్యాలను విస్తరించాయి. అనేక ఐటీయేతర కంపెనీలు ఇప్పుడు



తమ సొంత అంతర్గత ఐటీ బృందాలను ఏర్పాటు చేసుకుంటున్నాయి. వీటిని గతంలో అవుట్‌సోర్స్ చేసేవారు. అయితే ఐటీ సేవలలో ఉద్యోగాలు కోల్పోతున్న వారందరినీ బిదిదిలు గ్రహించలేవు. కానీ ప్రత్యేక నైపుణ్యాలకు బలమైన డిమాండ్ ఉంది. నైపుణ్యాన్ని పెంచుకునే వారు అవకాశాలను అందిపుచ్చుకోవచ్చు. ప్రస్తుతం మన చుట్టూ చాలా అనిశ్చితి ఉంది. కన్సల్టింగ్ కంపెనీలు కూడా ఐటీ సేవల సంస్థలకు పోటీదారులుగా మారాయి.

## వినియోగం ఎక్కువ..చెల్లింపులు తక్కువ..

**ముంబై, జూలై 30:** క్రెడిట్ కార్డు.. ఇది మధ్య తరగతి ప్రజలకు పెను భారంగా మారింది. ప్రధానంగా యువత క్రెడిట్ కార్డులతో అప్పుల పాలు అవుతున్నారు. కార్డు ఉండడంతో ఎడాపెడా వాడేయడం.. తీరా బిల్ వచ్చాక కట్టడానికి డబ్బుల్లే తీవ్ర అవస్థలు పడడం కామన్‌గా మారింది. దేశంలో మధ్యతరగతి ప్రజల క్రెడిట్ కార్డు బకాయిలు రూ.33 వేల కోట్లుగా ఉంది. అవును ప్రజలు తమ ఖర్చులు, అభిరుచులను నెరవేర్చుకోవడానికి క్రెడిట్ కార్డులను ఇష్టారాజ్యంగా ఉపయోగిస్తున్నారు. కానీ దాని బకాయిలను చెల్లించలేకపోతున్నారు. 3 నెలల నుండి 12 నెలల మధ్య కార్డు నుండి తీసుకున్న రుణం రూ. 33,886.5 కోట్లకు చేరుకుంది. ఇది గత సంవత్సరం మార్చి 2024లో రూ. 23,475.6 కోట్ల కంటే చాలా ఎక్కువ. డేటా ప్రకారం, 91-360 రోజుల మధ్య గడువు ముగిసిన క్రెడిట్ కార్డ్ చెల్లింపులు కేవలం ఒక సంవత్సరంలోనే 44శాతం పెరిగాయి. అంటే మార్చి 2025 నాటికి దాదాపు రూ. 34,000 కోట్ల క్రెడిట్ కార్డ్ బకాయిలు మూడు నెలలకు పైగా చెల్లించలేదు. 91360 రోజుల ఓవర్‌డ్యూ కేటగిరీలో బకాయి మొత్తం 44శాతం కంటే ఎక్కువ పెరిగింది. అదే సమయంలో 91180 రోజుల కేటగిరీలో బకాయి మొత్తం రూ. 29,983.6 కోట్లకు చేరుకుంది. ఇది గత సంవత్సరం రూ. 20,872.6 కోట్లకు పైగా ఉంది. దీనితో పాటు 181360 రోజులకు బకాయి మొత్తం 1.1 శాతానికి పెరిగింది. ఇది 2024 సంవత్సరంలో 0.8 శాతంగా ఉంది. క్రెడిట్ కార్డుల వినియోగం వేగంగా పెరుగుతోంది. మార్చి 2025 నాటికి, క్రెడిట్ కార్డుల ద్వారా జరిగే లావాదేవీల విలువ రూ. 21.09 లక్షల కోట్లకు చేరుకుంది. ఇది గత సంవత్సరం రూ.18.31 లక్షల కోట్ల కంటే 15శాతం ఎక్కువ. అదే సమయంలో మే 2025లోనే, క్రెడిట్ కార్డు ద్వారా రూ.1.89 లక్షల కోట్ల విలువైన చెల్లింపులు జరిగాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డేటా ప్రకారం.. మే 2025 నాటికి క్రెడిట్ కార్డుల సంఖ్య 11.11కోట్లకు పెరిగింది. ఇది జనవరి 2021లో కేవలం 6.10కోట్లు మాత్రమే. ఈరోజుల్లో బ్యాంకులు, ఫిన్‌టెక్ కంపెనీలు క్యాష్‌బ్యాక్, ఈఎంఐపై చాలా ఆకర్షణీయమైన ఆఫర్లను ఇస్తూ కస్టమర్లను ఆకర్షిస్తున్నాయి. ఇది క్రెడిట్ కార్డు యూజర్ల సంఖ్యను విపరీతంగా పెంచింది. కానీ, చెల్లింపు సకాలంలో చేయకపోతే 4246శాతం వార్షిక వడ్డీ చెల్లించాల్సి రావచ్చు. ఇది ప్రజలను అప్పుల ఊబిలో చిక్కుకునేలా చేస్తుంది.



## పసిడి స్వచ్ఛతకు క్యారెట్ల గుర్తింపే కీలకం!

**ముంబై, జూలై 30:** బంగారం స్వచ్ఛతను గుర్తించేందుకు ఐఎస్ఐ (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) ద్వారా హాల్ మార్కులు ఇస్తారు. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999, 23 క్యారెట్‌లపై 958, 22 క్యారెట్‌పై 916, 21 క్యారెట్‌పై 875, 18 క్యారెట్‌పై 750 అని రాసి ఉంటుంది. ఎక్కువగా బంగారాన్ని 22 క్యారెట్లలో విక్రయిస్తుండగా, కొందరు 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తున్నారు. 24 క్యారెట్ బంగారం 99.9 శాతం స్వచ్ఛతను సూచిస్తుంది. అలాగే దీనిని స్వచ్ఛమైన బంగారం అని కూడా పిలుస్తారు. 24 క్యారెట్ల కంటే ఎక్కువ బంగారం రూపం లేదని మీరు తెలుసుకోవాలి. కానీ ఇది బంగారం స్వచ్ఛమైన రూపం కాబట్టి, ఇది సహజంగా 22 క్యారెట్ లేదా 18 క్యారెట్ కంటే ఖరీదైనది. అయితే,ఇదిపెట్టుబడి ప్రయోజనాల కోసం సరిపోతుంది. ఇందులో రాగి, జింక్ వంటి ఇతర లోహాల 2 భాగాలతో కలిపి 22 భాగాల బంగారం ఉం టుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.